# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 1, సంచిక 10 | సెప్టెంబర్, 2021 | పుటలు 24

## ఈ సంచికలో...


సమాజ వార్తవాహిని................2
కీర్తి కిరీటాలు ..........................3
సంపాదకీయం ......................4
ముఖాముఖీ...........................4
బహిరంగ వేదిక .................5, 6
ఆలంబన క్షేత్రం.................7, 8
*సౌభ్రాతృత్వ పేజీలు*
- తెలంగాణ .....................9
- ఆంధ్ర ప్రదేశ్ ..........10-12
- రాజాం ....................... 13
- ఛత్తీస్ గఢ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా ........ 14
- ఎ.ఐ.పి.ఎస్.కె.ఎ ......... 15
- శిష్టకరణం యువత .... 16
- కలం స్నేహితులు ........ 17
వివాహ వేదిక...................... 18
ప్రతిభాస్థలి........................... 19
భువన కరణం ............... 20, 21
మన సంపదలు...................22
ఐక్యవేదిక విశేషాలు .......23, 24


## సంఘాలుగా మనమెన్నో... శిష్టకరణంగా మనమొకటే



యావత్ శిష్టకరణ సభ్యులకు మరియు శిష్టకరణసంఘనాయకులకు సమాలోచన కోసం..నా వ్యక్తిగత అభిప్రాయాలు దిగువతెలిపాను. ఇది పూర్తిగా నా వ్యక్తిగత అభిప్రాయం. సంఘాలకుగానీ, సంస్థలకుగానీ సంబంధంలేదు. విజ్ఞులు ఆలోచనలతో శిష్టకరణసమాజం అన్నిరంగాలలో వృద్ధిచెందేట్టుచూడాలి.

ఐకమత్యమే మహాబలం
కలిసిఉంటే కలదు సుఖం
పెరుగుట విరుగుట కొరకే
విరుగుట పెరుగుట కొరకే
అన్నదమ్ముల్లా విడిపోదాం
ఆత్మీయుల్లా కలిసుందాం

నాలుగెద్దులు-సింహం కథ
విడి పుల్లలు-చీపురుకట్టకథ
ఇవి ఐకమత్యంబలం కథలు

కలిసిఉంటే కలదు సుఖమనుకుంటే ఆంధ్రప్రదేశ్ ఎందుకు విడిపోయింది?

చక్కని ఉమ్మడి కుటుంబాలు ఎందుకు విడిపోయాయి?

ఈ కాలంలో విడివిడిగా ఉండడమే మంచిదనే భావన నేటి తరంలో వచ్చింది.

కాబట్టి అందరమూ కలిసిపోదాం అని అనకండి

దానివలన నష్టమే గాని లాభంలేదు.

విడివిడిగా సంఘాలుంటే మన శిష్టకరణాలకే మంచిది.

ప్రతీ సామాజిక వర్గంలోనూ రెండేసి మూడేసి సంఘాలున్నాయి

అంతెందుకు ప్రభుత్వ సంస్థలైన ఆర్ టి సి, సింగరేణి, యన్ జి ఓ సంఘాలు, బ్యాంకులు అన్నింటిలో కూడా కనీసం రెండు కార్మిక సంఘాలున్నాయి. విజయవంతంగా వారి కోరికలు సాధించు కుంటున్నారు. అంతెందుకు బ్యాంకులలో సంఘాలు ఆరేడు ఉద్యోగ సంఘాలున్నాయి. అయితే పోరాటం చేసేటపుడు అన్ని సంఘాలూ కలిసి ఒకే తాటిపైకి యూ యఫ్ బి యూ (యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్స్) అని వచ్చి సాధించుకుంటున్నాయి.

అలాంటిది మన శిష్టకరణాలలో కూడా రెండేసి మూడేసి సంఘాలుండవచ్చు. అవన్నీ కలిసిపోయి ఒకటే సంఘం కావలసిన పనిలేదు. అభివృద్ధికి మంచిదికాదు. విడివిడిగా పోటాపోటీగా శిష్టకరణాల సభ్యుల అభివృద్ధికి పాటుపడడం మంచిది.. ఒకటే సంఘమైపోతే అలాంటి పోటీ ఉండదు. అభివృద్ధి సాయం లేటవుతుంది. కాబట్టి విజ్ఞులు ఆలోచించి సంఘాలని కలపడానికి ప్రయత్నించకండి

..మన కోరికలసాధనలో పోరాటాల్లో మాత్రం అన్ని శిష్టకరణ సంఘాలూ ఒకేబ్యానర్ పై వచ్చి కలిసి పని చేయండి. ఒకరిపై ఒకరు కుట్ర చేయకుండా.. ఒకరి పనిలో మరొకరు అడ్డుపడకుండా ఉండండి.. సాయం చేయకపోతే పోయారుగానీ హానిమాత్రం చెయ్యకండి. అంతే. ఇదే అభిలషణీయం. అయితే అన్ని శిష్టకరణసంఘాల మద్దతు కూడగట్టుకొని పనులు సాధించుకోవాలి.. కావాలంటే దేశంలోని శిష్టకరణ సంఘాలన్నీ కలిసి ఒక ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ శిష్టకరణం అసోసియేషన్స్ ఏర్పాటు చేసుకోవచ్చును.

1) దీనివలన బలవంతులైన తెలివైన నాయకులు ఎక్కువమంది తయారవడానికి అవకాశం ఉంటుంది.

2) ఏ ఒకరో ఇద్దరు పైననే పూర్తిగా ఆధారపడడం తగ్గిపోతుంది.

3) సంఘాలలో ప్రతిసారీ ప్రతినిధులను వేరేవారిని ఎన్నుకుంటూ ఎక్కువమంది నాయకులు తయారయేటట్టు చూడవచ్చు.

4) సంఘాల మధ్య అనవసరపు తగువులాటలూ, వైరం తగ్గిపోతాయి.

5) సభ్యులు చక్కగా పనిచేసే సంఘాలవేపు చేరే స్వతంత్రం మరియు అవకాశం ఉంటుంది.

6) ఇపుడు శిష్టకరణ సంఘాలు ఒకరిపై ఒకరు నిందలు వేసుకోవడం వలన చాలామంది శిష్టకరణాలు సంఘాలకు దూరంగా ఉంటున్నారు. ఒరిగే లాభంకన్నా జరిగే నష్టమే ఎక్కువని తలచి. అది జరగదు. ఎక్కువమంది సభ్యులు సంఘాలలో చేరడానికి మొగ్గుచూపుతారు.

సర్వే శిష్టకరణాః సుఖినోభవంతు!

*సదాశివుని లక్ష్మణరావు*
*విశాఖపట్నం.*

## కొన్ని అస్వీకారాలు

ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురుంచి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటె అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింప బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే. ఏ విషయం మీదైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు పేజీ 14లో).

# సమాజ వార్తవాహిని

## ప్రవాస శిష్ట కరణాల సమూహం ఏర్పాటు

అంతర్జాతీయంగా ఉన్న మన శిష్టకరణ బంధువులను ఒక్కటి చేసేందుకు అంతర్జాతీయ అంతర్జాల సమూహం ఒకటి సరికొత్తగా ఏర్పడింది. – "NRI Sistakaranams" అన్ని దేశాల్లో ఉన్న మన శిష్టకరణం వారు సంభాషించుటకు ఈ సమూహం ఏర్పడింది. ఇది ఖచ్చితంగా ప్రవాస శిష్టకరణాలకు మాత్రమే అని నిబంధన కూడా ఏర్పరిచారు. ప్రవాస శిష్ట కరణాలు వారి పూర్తి పేరు,ఏ దేశం మరియు వారి అడ్రస్ తెలిపి ఈ సమూహములో భాగం కావచ్చు.

ఉత్సాహవంతమైన ప్రవాస శిష్టకరణాలు ఈ క్రింది లింక్ ద్వారా భాగం కావచ్చు

https://chat.whatsapp.com/DRqWer528RR4ngQX7UkceF

## ఉపముఖ్యమంత్రి ద్వారా దంత వైద్యశాల ప్రారంభం

ఉప ముఖ్యమంత్రి శ్రీ డి. కృష్ణ దాస్ గారు 23-08-2021 న B.S లేవుట్ వైజాగ్ లో 4D'S డెంటల్ క్లినిక్‌ను ప్రారంభించారు. 4 వ పట్టణ పోలీస్ స్టేషన్ పక్కన ..ముఖ్య అతిధిలు శ్రీమతి. కంటిమహంతి అనూష శశిధర్ పట్నాయక్-ఛైర్ పర్సన్ A.P. రాష్ట్ర శిష్టకరణ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్, శ్రీ కె.కె. రాజు గారు- ఛైర్మన్ NREDCAP, శ్రీ వి. సురేష్ బాబు గారు-డిసిపి నేరాలు, శ్రీమతి. చొక్కాకుల లక్ష్మి వెంకట రావు గారు-ఛైర్‌పర్సన్ విశాఖపట్నం కాకినాడ పెట్రోకెమికల్, శ్రీమతి. ఉషశ్రీ గారు-కార్పొరేటర్ 43 వ వార్డు, జివిఎంసి, శ్రీ. కె అనిల్ కుమార్ రాజు 14 వ వార్డు కార్పొరేటర్, జివిఎంసి మరియు ఏపీ రాష్ట్ర శిష్టాకారం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎస్ఎన్‌కె మహంతి గారు, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. చంద్ర మౌలి గారు, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ జయతి ఉమామహేశ్వరావు గారు మరియు దుగ్గివలస శ్రీనివాసరావు మరియు




అంతటా సిస్తకరణం కుటుంబాలు మరియు స్నేహితులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసారు. క్లుప్త కార్యక్రమంలో, శ్రీకృష్ణ దాస్ గారు మరియు ఛైర్‌పర్సన్ మరియు ఛైర్మన్, కార్పొరేటర్ మరియు ఇతర ప్రముఖులు కృతజ్ఞతలు తెలుపుతూ మరియు క్లినిక్ నిర్వహణకు అంకితమైన వైద్యులు మరియు నిర్వహణ విజయానికి శుభాకాంక్షలు తెలిపారు

## కనబడుటలేదు' సహ నిర్మాతగా పట్నాయక్

రాజాంకి చెందిన బలివాడ దేవీప్రసాద్ పట్నాయక్ సినీ నిర్మాతగా వ్యవహరిస్తుండడంతో రాజాం ప్రాంతానికి చెందిన పట్నాయక్‌లతోపాటు పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 'కనబడుటలేదు' చిత్రం విడుదల నేపథ్యంలో నిర్మాతల్లో ఒకరైన బలివాడ దేవీప్రసాద్ పట్నాయక్‌ను పలువురు అభినందిస్తున్నారు. ఈయనను అందరూ శివ అని పిలుస్తారు. హైదరాబాద్ నగరం లింగంపల్లిలో పనిచేస్తున్న ఈయన తండ్రి పేరు బలివాడ యోగేశ్వరరావు. రాజాం ఇంజనీరింగ్ కళాశాలలో విద్యనభ్యశించిన శివ ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంటున్నారు. ఈయన హుందాయి కంపెనీలో పనిచేస్తూ ప్రాంతంలో ఇరువురు మిత్రులతో కలిసి షేడ్స్ స్టూడియో ప్రారంభించారు. సినిమా రంగంపై మక్కువ ఉన్నందున ధైర్యంచేసి ఈ సినిమాలో ఒక నిర్మాతగా భాగం పంచుకున్నారు. సినీ నిర్మాతగా బాధ్యతలు చేపట్టిన దేవీప్రసాద్‌ను రాజాం శిష్టకరణ సంఘం అభినందించింది.




## చట్టంగా మారిన OBC సవరణ బిల్లు

OBC సవరణ బిల్లుకు రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ బిల్లు ఇప్పుడు చట్టంగా మారింది. OBC సవరణ బిల్లు మొదట లోక్ సభలో ఆ తరువాత రాజ్యసభ వర్షాకాల సమావేశాల్లో ఆమోదించబడింది. ఈ బిల్లుకు అన్ని పార్టీలు, ప్రతిపక్ష నాయకులు మద్దతు ఇచ్చారు. ఈ చట్టం అమల్లోకి వచ్చిన తరువాత ఇప్పుడు రాష్ట్రాలు స్వయంగా OBC జాబితాను సిద్ధం చేస్తున్నాయి. ఈ చట్టంతో, రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలు ఇతర వెనుకబడిన తరగతుల (OBC) జాబితాను సిద్ధం చేసే హక్కును పొందుతాయి. రిజర్వేషన్‌పై రివ్యూ పిటిషన్‌ను విచారించాలన్న డిమాండ్‌ని ఈ ఏడాది మే 5 న సుప్రీం కోర్టు తిరస్కరించింది. 102 వ రాజ్యాంగ సవరణ తర్వాత ఓబిసి జాబితాను జారీ చేసే హక్కు కేంద్రానికి మాత్రమే ఉందని సుప్రీంకోర్టు చెప్పింది. లోక్ సభలో 385 మంది సభ్యులు ఈ బిల్లుకు మద్దతుగా ఓటు వేశారు. సభలో సభ్యులెవరూ ఈ బిల్లును వ్యతిరేకించలేదు.

ఇప్పుడు రాష్ట్రాలు తమ స్వంత OBC జాబితాను తయారు చేయగలవు

ఇప్పటి వరకు నియమం ప్రకారం రాష్ట్రాలు OBC ల జాబితాను తీసుకొని OBC కమిషన్‌కు వెళ్లాలి... అక్కడ జాబితాలోని కులాలు నిర్ణయించబడతాయి. కమిషన్ దానిని రాష్ట్రపతి ఆమోదం కోసం పంపుతుంది. ఇప్పుడు కొత్త బిల్లు ప్రకారం, రాష్ట్రాలు తమ స్వంత జాబితాను తయారు చేసుకోవచ్చు. దీనిపై నిర్ణయం తీసుకోవచ్చు.

ఇది కాకుండా, కేంద్రం జాబితా ప్రత్యేకంగా తయారు చేయబడుతుంది. రాష్ట్రాలతో పాటు ఓబిసి జాబితాను సిద్ధం చేసే హక్కు కేంద్రానికి ఉన్నందున ఇది సమాఖ్య నిర్మాణాన్ని నిర్వహించడానికి సహాయపడుతుంది. ఇప్పుడు రాష్ట్రాల బాధ్యత మరింత పెరుగుతుంది ఎందుకంటే రిజర్వేషన్ ప్రయోజనాన్ని ఇవ్వాల్సిన సామాజికంగా, ఆర్థికంగా ఏ కులం వారు నిర్ణయించుకోవాలి. ఒకవేళ క్రీమీలేయర్ ఉంటే, దానిని తొలగించే బాధ్యత కూడా రాష్ట్రాలపై ఉంటుంది.

OBC ల కోసం...

ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించడానికి రాష్ట్రాలకు నిబంధన ఉందని విపక్షాలు విశ్వసించాయి. అదే ప్రాతిపదికన, OBC ల కోసం ఒక చట్టం ఉండాలి, దీని హక్కులు రాష్ట్రాలతో ఉంటాయి. 2018 రాజ్యాంగ సవరణలో, రాష్ట్రపతికి OBC జాబితా గురించి రాష్ట్రపతికి మాత్రమే హక్కు ఇవ్వబడుతుంది. ఓబిసి జాబితాను రూపొందించే హక్కు రాష్ట్రాలకు ఇవ్వబడితే, ఈ అధికారం పూర్తిగా గవర్నర్‌లకే ఉండాలి. దీనిని దృష్టిలో ఉంచుకుని, రాజ్యాంగం 127 వ సవరణ బిల్లు 2021 తీసుకురాబడింది, దీనిలో రాష్ట్రాలు తమ స్థాయిలో OBC ల జాబితాను తయారు చేయగలవు.



MINISTRY OF LAW AND JUSTICE

(Legislative Department)

*New Delhi, the 19th August, 2021/ Sravana 28, 1943 (Saka)*

The following Act of Parliament received the assent of the President on the 18th August, 2021, and is hereby published for general information:—

THE CONSTITUTION (ONE HUNDRED AND FIFTH AMENDMENT) ACT, 2021

[*18th August*, 2021.]

An Act further to amend the Constitution of India.

Be it enacted by Parliament in the Seventy-second Year of the Republic of India as follows:—

**1.** (*1*) This Act may be called the Constitution (One Hundred and Fifth Amendment) Act, 2021.

(*2*) It shall come into force on such date as the Central Government may, by notification in the Official Gazette, appoint.

# కీర్తి కిరీటాలు

## JCI అధ్యక్షురాలిగా హిమబిందు



విశాఖపట్నం ఐ క్యూబ్ సొల్యూషన్స్ వ్యవస్థాపకురాలు శ్రీమతి పట్నాయకుని హిమబిందు, విశాఖపట్నం జెసిఐ, వాల్టెయిర్ క్వీన్స్ చాప్టర్ ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. 1-8-2021 విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమంలో శ్రీమతి రాఖీ జైన్ నుండి ప్రమాణ స్వీకారం చేశారు.

## శ్రీ శ్రీనివాస రావుకు ప్రశంసా పత్రం

నౌపాడ పంచాయతీ కార్యదర్శి శ్రీ A. V. శ్రీనివాస రావు గారు, 75 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ, పాడి పారిశ్రామికాభివృద్ధి శాఖ మాత్యులు శ్రీ డాక్టర్ సీదిరి అప్పలరాజుగారు మరియు శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ శ్రీ శ్రీకేష్ లాఠకర్ గార్ల చేతుల మీదుగా కరోనా సమయంలో అంకితభావంతో విధి నిర్వహణ మరియు విశిష్ట సేవలకు గాను ప్రశంసా పత్రం పొందారు. వారి సేవలను గుర్తించినంద్కుగాను జిల్లా పంచాయతీ అధికారి శ్రీకాకుళం వారికి మరియు వారి సేవలకు సహకారం అందించిన కస్పా నౌపడ సర్పంచ్ మరియు వార్డు మెంబర్లకు, సచివాలయం 1&2 సచివాలయఉద్యోగులకు, గ్రామవాలంటీర్లకు మరియు శ్రేయోభిలాషులకు శ్రీనివాసరావు గారు ధన్యవాదములు తెలిపారు



## శ్రీమతి శైలజకు ఉత్తమ ఉద్యోగిని పురస్కారం

బోండాపల్లి, ఎంపీడీవో ఆఫీస్ నందు టైపిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న మన శిష్టకరణం కులస్తురాలు శ్రీమతి అల్లువాడ శైలజ గారు ఉత్తమ ఉద్యోగినిగా వారి సంస్థ నుంచి పురస్కారం అందుకున్నందుకు శిష్టకరణ లేఖ శుభాకాంక్షలు తెలియజేస్తోంది.



## నేపథ్య గాయనిగా షణ్ముఖ ప్రియకు అవకాశం

తన అద్భుత ప్రదర్శనతో ఫైనల్ కు చేరి, టాప్ 6 లో నిలిచిన షణ్ముఖకు ఫినాలేలో మన విజయ్ దేవరకొండ మంచి సర్ప్రైజ్ ఇచ్చాడు.

షణ్ముఖకు అల్ ది బెస్ట్ చెప్తూ విజయ్ వీడియో చేసాడు. 'హే షణ్ముఖ ప్రియ ఎట్లున్నావ్. ఇండియన్ ఐడల్ ఫినాలెకు నా బెస్ట్ విషెస్" అంటూ విజయ్ షణ్ముఖకు షాక్ ఇచ్చాడు. అలాగే షణ్ముఖ తల్లిగారికి "ఆంటీ నమస్తే.. షణ్ముఖ పాడేటప్పుడు మీరు పక్కన లిప్ సింక్ ఇస్తారు అది నాకు బాగా నచ్చుతుంది" అన్నాడు. "షణ్ముఖ, నెవెర్ లూస్ కాంఫిడెన్స్" అంటూ ధైర్యం చెప్పిన విజయ్,



"ఫినాలే తర్వాత నువ్వు హైదరాబాద్ వస్తున్నావ్, నా మూవీలో పాడుతున్నావ్.. ఇట్స్ ఏ డీల్ !" అంటూ విజయ్ దేవరకొండ పెద్ద ఆఫర్ ఇచ్చేసాడు.

## శ్రీ A. P. శ్రీను కు సన్మానం

స్కౌట్స్ & గైడ్స్ ఆధ్వర్యంలో రాజాం శిష్ట కరణ సభ్యులు శ్రీ అనంతపట్నాయుకుని శ్రీను గారికి, అతని సేవలకు మెచ్చి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా ఆల్ ఇండియా స్కౌట్స్ అండ్ గైడ్స్ అధికారులు, ఘనంగా సన్మానించారు.



## శ్రీ సత్య రావు గారికి సహాయ కార్యదర్శి బాధ్యత



అమరావతి నగర్ (అమరావతి పార్క్) రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్,గాజువాక దగ్గర,విశాఖపట్నం,

వారు 15-8-2021 తేదీ ఎన్నికలు నిర్వహించగా మన శిష్టకరణం నాయకులు మరియు కలం స్నేహితుల కళావేదిక రూపకర్త శ్రీ బలివాడ సత్యారావు గారు సహాయ కార్యదర్శి గా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా మన శిష్టకరణం లేఖ వారికి శుభాకాంక్షలు తెలుపుతోంది.

## సింగపూర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో వివేక లక్ష్మి

2021 ఆగస్టు 15 న సింగపూర్ జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని 3.8 మీటర్లు 3.9 మీటర్లు కలిగిన బాటిల్ క్యాప్‌లతో తయారు చేసిన అతిపెద్ద రంగోలి తో సింగపూర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో సింగపూర్‌కు చెందిన శ్రీమతి చౌదరి వివేకా లక్ష్మి గారు ప్రవేశించారు. వివేక లక్ష్మీగారికి 'లేఖ' నుండి అభినందనలు.




## కార్టూన్ కు జాతీయ అవార్డు

హోప్ 21 సంస్థ వారు నిర్వహించిన జాతీయ స్థాయి కార్టూన్ పోటీలో ఆన్‌లైన్ జిందగీ అనే అంశంపై శ్రీ సదాశివుని లక్ష్మణ్ రావు గారి కార్టూన్ మూడవ బహుమతిని గెలుచుకుంది. కావున వారికి మన శిష్టకరణం 'లేఖ' నుండి అభినందనలు.



# సంపాదకీయం

## పరస్పర సహాయం యొక్క ప్రాముఖ్యత

శిష్టకరణ ఆత్మ బంధువులందరికి లేఖ తరుపున సహస్ర హృదయపూర్వక ప్రణామములు

మనలో మనం మన శిష్టకరణ జాతి వారికి ఎలా సహాయం చేసుకోవాలి, మనలో మనం ఎలా ఆధారపడి ఉన్నాము, అనేది మనము ఈ రోజు మాట్లాడుకుందాము.

ముందుగా సహాయం పొందాలంటే ముందుగా మనము సాయము చేయాలి..అలా మన శిష్టకరణ కులం కూడా సమాజము లో తమ ప్రత్యేక ఉనికిని చాటుకుని పైపైకి అధిరోహించవచ్చు.

ముందుగా మన ఇల్లు చక్కపెట్టుకుంటే కదా సమాజములో వేరే వారికి కూడా సహాయం చేయవచ్చు.

నేను అనే భావం మనిషికి చాలా ఆనందం కలిగిస్తుంది. పుట్టుకలో లేని నేను ఎదుగుతున్న కొద్దీ ఎరుకలోకి వచ్చి మొక్క మాదిరైనట్లుగా మహావృక్షంగా పెరుగుతుంది.



నేనేను అనేది శిఖరంలా, నాది అనేది ఆధార పీఠంలా మనిషి బతుకుతుంటాడు. ఒక్కోసారి ఒక్కడే అంతా తానే అయి చేస్తున్న భావనకు లోనవుతుంటాడు. అది అతడి మనసు చేసే మాయాజాలం.

ఎక్కడా ఏ సహాయం తీసుకోకుండా గాలికి పుట్టి చెట్టు లా పెరిగినట్లు, తనకు ఎవరి అవసరం లేనట్లు ఊహల్లో ఒక్కోసారి మనిషికి అనిపిస్తుంది. అది అందమైన భ్రమ.

నిజానికి మనిషి ఎందరిమీదో ఆధారపడి బతుకుతాడు. ఏ సహాయమూ లేకుండా జీవితం సాగదు.

తల్లిగర్భంలోనే శిశువుకు రూపం ఏర్పడుతుంది. తల్లి బతుకుతో బిడ్డ బతుకు ముడిపడి ఉంటుంది. ఇంతకు మించిన సహాయం లోకంలో లేనే లేదు. అందుకే తల్లి రుణం తీర్చడం ఏ బిడ్డకూ సాధ్యం కాదు అంటారు.

పుట్టి భూమ్మీద పడిన శిశువు గాలితో, నీటితో, పాలతో, తల్లి ప్రేమతో బతుకుతాడు. పెరుగుతున్నకొద్దీ ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎన్నో సహాయాల మూలాన మనిషి శరీరాన్ని నిలబెట్టుకుని ఒక వ్యక్తిత్వం సంపాదించుకుంటాడు.

అన్ని వనరులున్నా, అందరూ ఉన్నా- మనిషి మీద మనిషి ఆధారపడి బతకాలి. ఒకరికొకరు సహాయం చేసుకోకుండా మానవ జీవనం ముందుకు సాగదు. గొప్ప మనుషులు, మహానుభావులు- లోకం తమకు చేసిన సహాయం వల్లనే ఇంతటి స్థాయికి వచ్చామని చెబుతూ ఉంటారు.

శ్రీకృష్ణుడి సహాయం లేకుండా పాండవులు అరణ్యవాసం, అజ్ఞాతవాసం చెయ్యగలిగేవారా?

శ్రీరాముణ్ని కలిసిన హనుమ చేసిన సహాయం సీతమ్మను చూపించడానికే కదా.

యోగికి యోగంలో, జ్ఞానికి జ్ఞానంలో, భక్తుడికి నిరంతరం భగవంతుడి సహాయం తప్పనిసరి.

సహాయం ఒక దివ్యమైన, శక్తిమంతమైన ఆపన్న హస్తం. ఆ చెయ్యి వెనక ఉండి నడిపించకపోతే మహాకార్యాలెన్నో ఆగిపోతాయి.

అవసరమైనపుడు సహాయాన్ని కోరాలి. సహాయం కోసం పోరాడాలి. సహాయం కోసం ప్రార్థించాలి. సహాయం కోసం శరణాగతి చెందాలి.

మనుషులు మనుషులకే కాదు, పశుపక్ష్యాదులకూ ప్రేమతో సహాయం చెయ్యాలి.

మనకు మనం అవసరాలకు, ఆపదలకు ఆదుకుంటున్న తీరు చూసి నపుడు ఈశ్వరుడి మనసు కరుగుతుంది. తనవంతుగా కొండంత బలాన్ని, ధైర్యాన్ని, ఆశీర్వచనాన్ని అందించి దయ గల దేవుడు అని నిరూపించుకుంటాడు.

మన కోసం మనం బతుకుతూ ఇతరుల కోసం బతకాలి. సహాయం చెయ్యడానికి ముందుండే మనిషే మనిషి. సహాయం చెయ్యడానికి అవకాశం కోసం ఎదురు చూసే మనిషిదే గొప్ప హృదయం.

ఎప్పుడో ఎవరికో చేసిన సహాయమే ఇప్పుడు మనల్ని సుఖంగా ఉంచుతోంది

అలాగే మన శిష్టకరణ బంధువులు అందరూ పరస్పర సహాయ సహకారాలు తో సుఖం గా, సంతోషము గా ఉండాలని తమ రంగాలలో వృద్ధి లో కి రావాలని లేఖ ఆశిస్తోంది.

-జె. వి.చంద్రబాబు

# ముఖాముఖీ

## విజయం మరియు సేవ మేళవించిన బాధ్యతలతో

*లేఖ శిష్టకరణ కమ్యూనిటీ రత్నాలను కనుగొనే ప్రయాణంలో, విజయవంతమైన విద్యావేత్త, నిశ్చయమైన తల్లిదండ్రుల సంరక్షణ, అంకితభావంతో ఉన్న గృహిణి మరియు ఆరాధ్య సమాజ సేవకురాలును కలవడం జరిగింది. ఆమె మరెవరో కాదు శ్రీమతి. రాజకుమారి పాత్రో రాయపూర్ నుండి. ఇంటర్వ్యూ నుండి సారాంశాలు:*



**శ్రీమతి. రాజ్ కుమారి పాత్రో**

ప్రముఖ విద్యావేత్త. రాయ్ పూర్ లోని తిలక్ భారతి స్కూల్ ను స్థాపించారు, స్వంత భవనాలతో 2 బ్రాంచీలను కలిగి ఉన్నఈ స్కూల్ 2000+ విద్యార్థులు మరియు ~80 మంది ఉద్యోగుల సంచిత బలం కలిగి ఉంది.

తల్లిదండ్రులు: దివంగత బలివాడ రాజ్ కిషోర్ పాత్రో మరియు దివంగత మనోరమా దేవి.

భర్త: ఎల్లుమహంతి సురేంద్రనాథ్ పాత్రో, బిలాస్పూర్.

**మొదటిగా మేము మీ కుటుంబం మరియు మీ ప్రయాణం గురించి తెలుసుకోవాలనుకుంటున్నాము**

నేను ఒక మధ్యతరగతి కుటుంబంలో జన్మించాను. నేను ఉన్నత చదువుల నుండి నిష్క్రమించి, నా ముగ్గురు తమ్ముడు మరియు ముగ్గురు చెల్లెళ్లను చూసుకోవడానికి ఖుర్దా రోడ్‌లోని మిషనరీ స్కూల్లో టీచర్‌గా చేరాను. నా వివాహం తర్వాత, నేను బిలాస్పూర్‌కు మారాను మరియు బోధన పట్ల నా అభిరుచిని కొనసాగించాను. కొన్ని సంవత్సరాల తరువాత 1979 లో, ఒక ఆఫర్ మా తలుపు తట్టింది, అందుకే మేము రాయ్‌పూర్‌కు మారి లిటిల్ ఫ్లవర్ స్కూల్ ప్రిన్సిపాల్ బాధ్యతలు స్వీకరించాము. నా కెరీర్ మొత్తంలో, నేను నా స్వంత విద్యా సంస్థను కలిగి ఉండాలనే నా ఆశయాన్ని పెంచుకుంటూ, 1982 లో మెగా క్షణం వచ్చిన తరుణంలో తిలక్ భారతి పాఠశాలను ప్రారంభించడం జరిగింది. ఒక అద్దె ప్రాంగణంలో 26 మంది విద్యార్థుల నుండి మొదలైన ప్రయాణం, నేటి వరకు 2000 మంది ప్లస్ విద్యార్థులు రెండు బ్రాంచ్‌లలో సొంత ప్రాంగణంలో 80 మంది ఉద్యోగులతో ఎదిగిన కృషికి, నా జీవిత భాగస్వామి మరియు శ్రేయోభిలాషుల మద్దతు ఉంది.

**మీరు రాయపూర్ శిష్టకరణం అసోసియేషన్ యొక్క మొదటి మహిళా అధ్యక్షురాలు. సమాజానికి అందించిన మీ సేవలను పంచుకోండి.**

1995 లో, నేను ఏకగ్రీవంగా 1 వ మహిళా అధ్యక్షురాలిని అయ్యాను మరియు ఈ పని మన సంఘం పట్ల నా సామాజిక బాధ్యతలను పెంచింది. మేము ప్రతి సంవత్సరం కార్తీక వన భోజనాలు, సంక్రాంతి మిలన్ వంటి వార్షిక కార్యక్రమాలను నిర్వహిస్తాము. మేము ప్రతిభావంతులైన విద్యార్థులను అభినందిస్తున్నాము. మొదటిసారిగా, 1996 లో, మేము ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ప్రారంభించి, 2 రోజుల 'టీచర్స్ ఓరియంటేషన్ సెషన్స్' తరువాత శిష్టకరణం ఉపాధ్యాయులను సన్మానించాము. ఈరోజు కూడా ఈవెంట్‌లు నిర్వహించబడుతున్నాయి.

సంక్రాంతి ఉత్సవంలో భాగంగా మా సామాజిక సంస్కరణల చొరవ "మాతృ దేవో భవ" మరియు "పసుపు కుంకుమ ఉత్సవం" సీనియర్ మహిళలను ముఖ్యంగా వితంతు తల్లులను గుర్తిస్తుంది మరియు తల్లి, తండ్రి పాత్ర పోషించినందుకు వారిని గౌరవిస్తుంది. యువకులు పూల గుత్తి మరియు పండ్లను అందించి వారి ఆశీర్వాదం కోరుకుంటారు మరియు ఇది వారికి ఎంతో ఆనందాన్ని ఇస్తుంది మరియు హృదయపూర్వకంగా ఆశీర్వదిస్తారు.

ఛత్తీస్‌గఢ్ శిష్టకరణం అసోసియేషన్ (CG-SKA) 2000 లో ఒక ప్రత్యేక మహిళా విభాగంతో ఏర్పడింది మరియు నేను వింగ్‌కు నాయకత్వం వహించే బాధ్యతను అప్పగించాను. వార్షిక కార్యక్రమాలు కూడా ఈ బ్యానర్‌లో కొనసాగాయి. మేము 2012 లో రాయ్‌పూర్‌లో మొదటి జాతీయ మహిళా సదస్సు మరియు యువజనోత్సవాన్ని నిర్వహించాము. ఈవెంట్ సాంస్కృతిక మరియు విద్యా కార్యకలాపాలను విజయవంతంగా పొందుపరిచింది. ఈ కార్యక్రమానికి అప్పటి AISKA ప్రెసిడెంట్, దివంగత శ్రీ S.V. రమణ మూర్తి మరియు దేశంలోని వివిధ ప్రాంతాల (ఢిల్లీ, మహారాష్ట్ర, బెంగాల్, ఒడిశా మరియు ఆంధ్రప్రదేశ్) మహిళా సభ్యులు హాజరయ్యారు మరియు అన్ని సానుకూల శక్తిని నింపారు. తదనంతరం, ఒడిషా యూనిట్ 2 వ అఖిల భారత మహిళా సమావేశాన్ని బెర్హంపూర్‌లో రాయపూర్ బృందంతో సన్నిహితంగా నిర్వహించింది. దివంగత శ్రీ ఎస్వీ రమణ మూర్తి, AISKA, శ్రీకాకుళం శ్రీ పి ఉమా మహేశ్వర్ రావు, విజయనగరంలోని శ్రీ భగవాన్ మరియు స్వర్గీయ శ్రీ కృష్ణ మూర్తి పట్నాయక్ వంటి ప్రముఖుల సమక్షంలో AISKA ప్రధాన కార్యదర్శి, దివంగత శ్రీ ఎవి జగనాథరావు నన్ను ఆల్ ఇండియా శిష్టకరణం అసోసియేషన్ అధ్యక్షురాలుగా ప్రకటించినందున ఈ సమావేశం జీవితంలో చిరస్మరణీయమైనది.

**మీ సన్మానాలు మరియు అవార్డుల గురించి మేము తెలుసుకోవాలనుకుంటున్నాము.**

2013 లో రాయగడలో జరిగిన అఖిల భారత మహిళా సదస్సులో నాకు ముఖ్య అతిథి గౌరవం లభించింది. విద్యావేత్తగా, నాకు కవితలు మరియు వ్యాసాలు వ్రాయడానికి నైపుణ్యం ఉంది. మన అసోసియేషన్ రచయితలకు ఇచ్చే "ఆణిముత్యం" అనే సాహిత్య పురస్కారం నాకు లభించింది.

**మీ విజయానికి మీరు ఎవరికి క్రెడిట్ ఇస్తారు?**

నిస్సందేహంగా నా భర్త మొదటి స్థానంలో నిలుస్తారు, అతను లేకుండా నేను ఈ శిఖరాలకు చేరుకోవడం మీరు చూడగలిగే వారుకాదు. నా గౌరవాలు మరియు నా విజయాలు మన కమ్యూనిటీ సర్కిళ్లలో నా శ్రేయోభిలాషులు శ్రీ DRC పట్నాయక్, శ్రీ కొండవలస శ్రీనివాసరావు, శ్రీ బెహర రమేష్, శ్రీ వై.ఎస్.ఎన్. పాత్రో, శ్రీ బి రాజగోపాల్ రావు, శ్రీ నాగుమంత్రి కామేశ్వర్ రావు, శ్రీ సిహెచ్ తిరుపతి రావు శ్రీ యు. రవి పట్నాయక్, శ్రీ ఎం. సతీష్, శ్రీ సుభాష్ పాత్రో, శ్రీ దుర్గా ప్రసాద్ మొదలగువారు వలన వెలుగొందింది.

*పంపినవారు-జె.వి.చంద్రబాబు*

*సంకలనం -మంత్రి నరసింహారావు*

# బహిరంగ వేదిక

## 2021 ఆగస్ట్ నెల లో ఆమోదించబడిన ఓ బి సి బిల్లు - ఒక వివరణ

ప్రత్యేక వ్యాసం

చట్ట వివరణ/ ఆచరణ అనేది - వివిధ వ్యక్తులు, వారికి తెలిసిన విధంగా ఒక చట్టాన్ని రకరకాలుగా వారి ఆలోచనా పరిధికి లోబడి అన్వయించుకొని, వివరించడం / ఆచరించడం.

చట్టాల ఆచరణ వేరొకరి ఆలోచన కు భిన్నంగా వున్నప్పుడు, కోర్టు లకు వెళ్ళడం, ఒక్కోసారి చట్టాలు చేసిన వారే, రివ్యూ పిటిషన్ లు వేయడం జరుగుతుంది. న్యాయమూర్తులు ఆ చట్టం పూర్వాపరాలు పరిశీలించి, ఆ చట్టం ఏ పరిస్థితుల్లో చేయవలసి వచ్చింది, దాని వలన ఫలాలు చట్టరీత్యా, సంక్రమించవలసిన వారికి సంక్రమిస్తున్నాయా, లేక ఆ చట్టాన్ని వెరేవిధంగా అర్థం చేసుకొని, దుర్వినియోగం చేయడం లేక అనర్హులకు అర్హత కల్పిస్తున్నారా అనేది పరిశీలించి, తీర్పు ఇస్తారు.

ఇక మన ఓ బి సి బిల్లు పూర్వాపరాలు:

2018 ఆగస్ట్ లో రాజ్యాంగానికి 102 వ సవరణ ద్వారా, జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ కు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పిస్తూ,

ఆర్టికల్ 342A ప్రవేశపెట్టింది, దీని ప్రకారం

(1) రాష్ట్రపతి ఏదైనా రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించి, మరియు అది ఒక రాష్ట్రం అయినప్పుడు, దాని గవర్నర్‌తో సంప్రదించిన తర్వాత, పబ్లిక్ నోటిఫికేషన్ ద్వారా, ఈ రాజ్యాంగం యొక్క ప్రయోజనాల కోసం సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన తరగతులను పేర్కొనవచ్చు. మరియు ఆ రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించి విద్యాపరంగా వెనుకబడిన తరగతులు, సందర్భం ప్రకారం. (2) పార్లమెంట్ చట్టం ద్వారా సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన తరగతుల సెంట్రల్ లిస్ట్‌లో చేర్చవచ్చు లేదా మినహాయించవచ్చు.

దీని ప్రకారం వెనుకబడిన తరగతుల గుర్తింపు లేదా తొలగింపు అనేది పూర్తిగా రాష్ట్రపతి ( సెంట్రల్ గవర్నమెంట్) వారి ఆధీనంలోని కి వెళ్ళిపోయింది. అప్పుడు పార్లమెంట్ లో దీనిపై వాగ్వీదం కూడా జరిగింది.

రాష్ట్రాలు 50 శాతం దాటి రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు, ఆ రిజర్వేషన్లు ను వ్యతిరేకించిన వారు, కోర్టులకు వెళ్ళడం, కోర్టులు ఆ రిజర్వేషన్లు చెల్లనివిగా ప్రకటించడం లేదా, స్టే ఇవ్వడం జరిగింది.

అంతే తప్ప రాష్ట్రాలు కూడా 50 శాతం లోపు రిజర్వేషన్ లతో, కొత్త కులాలను రాష్ట్ర జాబితాలో చేర్చలేదు.

అయితే, మహారాష్ట్ర ప్రభుత్వం - మరాఠీ లకు రిజర్వేషన్ లను నిబంధనలకు వ్యతిరేకంగా ( రిజర్వేషన్ పరిధి 50 శాతం మించి) ఇవ్వడం, సుప్రీం కోర్టు మే 2021 లో కొట్టివేస్తూ, తీర్పులో 2వ భాగం లో, ఈ రిజర్వేషన్ లు ను కల్పించడం ఆర్టికల్ 342 A ప్రకారం రాష్ట్ర పతి కి తప్ప వేరేవారికి లేదు అని తేల్చి చెప్పింది.

కేంద్ర ప్రభుత్వం కూడా ఈ విషయమై కోర్టులో రివ్యూ పిటిషన్ ద్వారా తన వాదనలు వినిపిస్తూ, ముఖ్యంగా, 102 వ రాజ్యాంగ సవరణ - రాష్ట్రాల అధికారాన్ని ప్రభావితం చేయదని, 102 వ సవరణకు ఇచ్చిన న్యాయ వ్యాఖ్యానాన్ని సమీక్షించాలని కోరడం జరిగింది. అయితే కేంద్ర ప్రభుత్వం దాఖలు చేసిన రివ్యూ పిటిషన్ కూడా కోర్టు లో కొట్టివేయబడింది.

ఈ తీర్పుతో, రాష్ట్ర రిజర్వేషన్ లిస్ట్ లు, పూర్తిగా రద్దు చేయబడతాయి.

ప్రస్తుతం రాబోయే ఎన్నికలు మరియు పై సుప్రీం కోర్టు తీర్పును దృష్టిలో ఉంచుకొని కేంద్రప్రభుత్వం ఆర్టికల్ 342 A ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు కోల్పోయిన రిజర్వేషన్ ల మంజూరు హక్కును తిరిగి వారికి కేటాయించడానికి ఉభయ సభలలో సవరణ బిల్లు ప్రవేశపెట్టింది.

ఈ సవరణ బిల్లు ప్రకారం

ప్రతి రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతం, చట్టం ద్వారా, దాని స్వంత ప్రయోజనాల కోసం, సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన తరగతుల జాబితాను సిద్ధం చేసి, నిర్వహించవచ్చు, ఈ జాబితా కేంద్ర జాబితా కు భిన్నంగా ఉండవచ్చు.

ఈ బిల్లు పార్లమెంటు లో పెట్టగానే, ఈ వార్తను పత్రికలు, టీ వీ ఛానెల్ లు ఓ బి సి లను రాష్ట్రాలు ప్రకటించు కోవచ్చుని, రాష్ట్రాలు కోల్పోయిన హక్కును తిరిగి రాష్ట్రాలకు ఇచ్చిందని తెలియ చేశాయి.

రాష్ట్రాలు కు వెనుక బడిన తరగుతుల జాబితా, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, విద్యా సంస్థల లో ప్రవేశానికి రాష్ట్ర ప్రభుత్వం తయారు చేస్తుంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు, విద్యా సంస్థలలో ప్రవేశానికి

కేంద్ర ప్రభుత్వం తయారు చేస్తుంది. దానిని ఓ బి సి జాబితా అంటారు.

అటువంటప్పుడు,

ఓ బి సి లు ను రాష్ట్రాలు ప్రకటించుకోవచ్చు అని పత్రికలు ఎందుకు వ్రాసాయి?

ముందుగా మనం తెలుసుకోవాల్సిన అంశం -

ఓ బి సి లు అంటే ఎవరు?

కేంద్ర ప్రభుత్వ విధి విధానాలు ప్రకారం, వెనుకబడిన తరగతులు అనగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు. వీటికి 23 శాతం రిజర్వేషన్ వుంటుంది.

ఇవికాక కేంద్ర ప్రభుత్వం జాతీయ వెనుక బడిన తరగతుల కమిషన్ ద్వారా ఇతర వెనుక బడిన తరగుతులను (Other Backward Castes - OBC ) లను గుర్తించి, వారికి రిజర్వేన్లు 27శాతం కల్పిస్తుంది .

అయితే రాష్ట్రాలలో వెనుక బడిన తరగతులను,

కొన్ని రాష్ట్రాల్లో బీసీ లుగాను, కొన్ని రాష్ట్రాల్లో కేంద్రం సంబోధించి న విధంగా OBC గాను గుర్తిస్తారు.

బీసీ లను కేంద్ర ప్రభుత్వం మరియు చాలా రాష్ట్రాలు ఓ బి సి లు గా అంటారు కాబట్టి ప్రచారర మాధ్యమాలు ఆ విధంగా ప్రచారం చేశాయి.

మనవాళ్ళు కొంత మంది దీనిని రాష్ట్రాలే ఓ బి సి జాబితా ప్రకటిస్తాయి అనే విధంగా అర్థం చేసుకున్నారు.

దేశ ఉభయ సభలు, రాష్ట్రపతి ఆమోదించిన గెజిట్ ను ఈ వ్యాసం తో పాటు ప్రచురించడం జరిగింది. కావున అందరూ గమనించగలరు. obc రాష్ట్రం ఇస్తుంది అని ఎక్కడ లేదు.

ఈ విషయమై ఆగస్ట్ 7 వ తేదీన హైదరాబాద్ లో శిష్ట కరణ జాతీయ ఓ బి సి సాధన సమితి కన్వీనర్ శ్రీ D V కృష్ణా రావు గారి ఆధ్వర్యంలో నిపుణుల తో సమావేశం జరిపి చర్చించడం జరిగింది. దీనిలో సర్వశ్రీ బర్లి విజయకుమార్, డొంకాడ అనంత ప్రసాద్, మోటూరి నారాయణ రావు, T ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు. ఈ విషయం అప్పుడే మన బంధువులకు వివరించడం జరిగింది.

*మీ బంధువు*
*అనంత ప్రసాద్.*



रजिस्ट्री सं॰ डी॰ एल॰—(एन)04/0007/2003—21 REGISTERED NO. DL—(N)04/0007/2003—21

भारत का राजपत्र
The Gazette of India

सी.जी.-डी.एल.-अ.-19082021-229155
CG-DL-E-19082021-229155

असाधारण
EXTRAORDINARY
भाग II — खण्ड 1
PART II — Section 1
प्राधिकार से प्रकाशित
PUBLISHED BY AUTHORITY

सं॰ 52] नई दिल्ली, बृहस्पतिवार, अगस्त 19, 2021/ श्रावण 28, 1943 (शक)
No. 52] NEW DELHI, THURSDAY, AUGUST 19, 2021/SRAVANA 28, 1943 (SAKA)

इस भाग में भिन्न पृष्ठ संख्या दी जाती है जिससे कि यह अलग संकलन के रूप में रखा जा सके।
Separate paging is given to this Part in order that it may be filed as a separate compilation.

MINISTRY OF LAW AND JUSTICE
(Legislative Department)

*New Delhi, the 19th August, 2021/ Sravana 28, 1943 (Saka)*

The following Act of Parliament received the assent of the President on the 18th August, 2021, and is hereby published for general information:—

THE CONSTITUTION (ONE HUNDRED AND FIFTH AMENDMENT) ACT, 2021

[18*th August*, 2021.]

An Act further to amend the Constitution of India.

Be it enacted by Parliament in the Seventy-second Year of the Republic of India as follows:—

Short title and commencement.

**1.** (*1*) This Act may be called the Constitution (One Hundred and Fifth Amendment) Act, 2021.

(*2*) It shall come into force on such date as the Central Government may, by notification in the Official Gazette, appoint.



2 THE GAZETTE OF INDIA EXTRAORDINARY [Part II— Sec. 1]

Amendment of article 338B.

**2.** In article 338B of the Constitution, in clause (9), the following proviso shall be inserted, namely:—

"Provided that nothing in this clause shall apply for the purposes of clause (3) of article 342A.".

Amendment of article 342A.

**3.** In article 342A of the Constitution,—

(*a*) in clause (1), for the words "the socially and educationally backward classes which shall for the purposes of this Constitution", the words "the socially and educationally backward classes in the Central List which shall for the purposes of the Central Government" shall be substituted;

(*b*) after clause (2), the following shall be inserted, namely:—

'*Explanation.*— For the purposes of clauses (1) and (2), the expression "Central List" means the list of socially and educationally backward classes prepared and maintained by and for the Central Government.

(3) Notwithstanding anything contained in clauses (1) and (2), every State or Union territory may, by law, prepare and maintain, for its own purposes, a list of socially and educationally backward classes, entries in which may be different from the Central List.'.

Amendment of article 366.

**4.** In article 366 of the Constitution, for clause (26C), the following clause shall be substituted, namely:—

'(26C) "socially and educationally backward classes" means such backward classes as are so deemed under article 342A for the purposes of the Central Government or the State or Union territory, as the case may be.'.

ANOOP KUMAR MENDIRATTA,
*Secretary to the Govt. of India.*

UPLOADED BY THE MANAGER, GOVERNMENT OF INDIA PRESS, MINTO ROAD, NEW DELHI–110002 AND PUBLISHED BY THE CONTROLLER OF PUBLICATIONS, DELHI–110054.

MGIPMRND—738GI(S3)—19-08-2021.

# బహిరంగ వేదిక

## విపత్తు నిర్వహణ

ప్రత్యేక వ్యాసం

ప్రకృతి సున్నితమైన మరియు దూకుడుగా వివిధ వ్యక్తీకరణలను కలిగి ఉంది. కొన్నిసార్లు ఇది ఎంత ప్రశాంతంగా ఉంటుందో మనం చూస్తాము, మరికొన్ని సార్లు అది భీకరంగా మారుతుంది. ప్రశాంతమైన వాతావరణం వైపు ప్రతి ఒక్కరూ ఇష్టపడతారు, అయితే, భయంకరమైన వాతావరణం వైపు చూపించినపుడు, విధ్వంసం జరుగుతుంది. మానవులు అన్నింటినీ నియంత్రించలేనందున, ప్రకృతిలోని కొన్ని విషయాలు మన నియంత్రణలో లేవు.

అదేవిధంగా, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, మానవులు వాటిని నియంత్రించలేరు. అయితే, మేము వాటిని నిరోధించవచ్చు. మరో మాటలో చెప్పాలంటే, జీవితానికి మరియు పర్యావరణ వ్యవస్థకు భంగం కలిగించే విపత్కర పరిస్థితి తలెత్తినప్పుడు, ప్రాణాలను కాపాడటానికి మరియు సంరక్షించడానికి మాకు అత్యవసర చర్యలు అవసరం. ప్రకృతి విపత్తు ఊహించలేనందున, అవి ఎప్పుడైనా ఎక్కడైనా జరగవచ్చు. విపత్తు నిర్వహణను క్షుణ్ణంగా అర్థం చేసుకోవడానికి, మనం ముందుగా విపత్తుల రకాలను గుర్తించాలి.

**విపత్తుల రకాలు.**

ఇంతకు ముందు జరిగిన విపత్తులను చూస్తే, అవి జరగడానికి ప్రకృతి మాత్రమే బాధ్యత వహించదని మనం సులభంగా చెప్పగలం. అవి ఇతర కారణాల వల్ల కూడా జరుగుతాయి. అందుకే మేము వాటిని వివిధ వర్గాలలో వర్గీకరించాము. ముందుగా సహజ ప్రక్రియల వల్ల సంభవించే ప్రకృతి వైపరీత్యాలు వస్తాయి. భూమిపై ప్రాణనష్టం మరియు నష్టాన్ని కలిగించే అత్యంత ప్రమాదకరమైన విపత్తు అవి. కొన్ని ప్రాణాంతకమైన ప్రకృతి వైపరీత్యాలు భూకంపాలు, వరదలు, అగ్నిపర్వత విస్ఫోటనాలు, తుఫానులు మరియు మరిన్ని.

ఇంకా, మనకు మానవ నిర్మిత విపత్తులు ఉన్నాయి. అవి సాంకేతిక ప్రమాదాలు లేదా మనిషి యొక్క అజాగ్రత్త ఫలితాలు. మానవ నిర్మిత విపత్తులలో కొన్ని మంటలు, అణు పేలుళ్లు లేదా రేడియేషన్‌లు, చమురు చిందులు, రవాణా ప్రమాదాలు, తీవ్రవాద దాడులు మరియు మరిన్ని ఉన్నాయి. ఈ రకమైన విపత్తులలో ప్రకృతి పాత్ర చాలా తక్కువ లేదా ఉండదు.

ఏ దేశం కూడా ఎలాంటి విపత్తుల నుండి రక్షించబడనందున, భారతదేశం కూడా అదే కోవలోకి వస్తుంది. వాస్తవానికి, భారతదేశం యొక్క భౌగోళిక స్థానం చాలా విపత్తులకు గురయ్యే దేశంగా మారుతుంది. ప్రతి సంవత్సరం, భారతదేశం వరదలు, భూకంపాలు, సునామీ, కొండచరియలు, తుఫానులు, కరువు మరియు అనేక విపత్తులను ఎదుర్కొంటుంది. మనం మానవ నిర్మిత విపత్తులను చూసినప్పుడు, భారతదేశం భోపాల్ గ్యాస్ విషాదాన్ని అలాగే గుజరాత్‌లో ప్లేగును ఎదుర్కొంది. ఈ సంఘటనలు మళ్లీ జరగకుండా ఆపడానికి, మన విపత్తు నిర్వహణను బలోపేతం చేయాలి.

**విపత్తు నిర్వహణ**

విపత్తు నిర్వహణ అనేది విపత్తు ప్రభావాన్ని తగ్గించడంలో సహాయపడే వనరులు మరియు బాధ్యతల సమర్థ నిర్వహణను సూచిస్తుంది. ఇది బాగా ప్రణాళికాబద్ధమైన కార్యాచరణ ప్రణాళికను కలిగి ఉంటుంది, కనుక విపత్తు వలన కలిగే ప్రమాదాలను కనిష్టానికి తగ్గించడానికి మనం సమర్థవంతమైన ప్రయత్నాలు చేయవచ్చు.




మరీ ముఖ్యంగా, విపత్తు నిర్వహణ తప్పనిసరిగా ముప్పును పూర్తిగా తొలగించదు కానీ విపత్తు ప్రభావాన్ని తగ్గిస్తుందని అర్థం చేసుకోవాలి. ఇది నిర్దిష్ట ప్రణాళికలను రూపొందించడంపై దృష్టి పెడుతుంది. భారతదేశంలోని జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ (NDMA) దేశ విపత్తులను పర్యవేక్షించే బాధ్యత వహిస్తుంది. ఈ సంస్థ నష్టాలను తగ్గించడానికి మరియు ప్రతిస్పందనను పెంచడానికి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

అత్యవసర పరిస్థితులను ఎదుర్కొన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పౌరులకు అవగాహన కల్పించినపుడు సరైన విపత్తు నిర్వహణ చేయవచ్చు. ఉదాహరణకు, భూకంపం సంభవించినపుడల్లా మనం మంచం లేదా టేబుల్ కింద దాచాలని ప్రతిఒక్కరూ తెలుసుకోవాలి. అందువల్ల, విపత్తులు కలిగించే నష్టాన్ని తగ్గించడానికి NDMA మరింత వ్యవస్థీకృత ప్రయత్నాలను తీసుకోవలసిన అవసరం ఉంది. పౌరులందరూ తమను తాము రక్షించుకోవడానికి ప్రాథమిక మార్గాలను నేర్చుకుంటే మరియు ప్రభుత్వం మరింత ప్రతిస్పందించే చర్యలు తీసుకుంటే, మేము ఖచ్చితంగా చాలా ప్రాణాలను మరియు వృక్షసంపదను కాపాడవచ్చు.

*- సంకలనం: చంద్రమౌళి డబ్బీరు*

## ధనవంతుడు అంటే?

కథానిక

అది ఒక హిల్ స్టేషన్. ఆ ప్రాంతంలో టీ ఎస్టేట్లు చాలా ప్రసిద్ధి. వాటిలో కొన్ని వేల ఎకరాలున్న ఒక టీ ఎస్టేట్ చాలా పెద్దది. ఆ ఎస్టేట్ ఒక లోకల్ జమిందారైన విమల్ రాయ్ ది. అది ఒక రోజు చీకటిపడుతున్న వేళ. యజమాని తన కార్ ని ఆపి, సరదాగా తన ఎస్టేట్ లో ఆలా నడుచుకొంటూ వెళుతున్నాడు. అప్పుడు, అకస్మాత్తుగా వర్షం ప్రారంభమైంది. ఊహించని వర్షానికి, అతను ఎదురుగా పాడుబడ్డ షెడ్డుకు పరిగెత్తాడు.

ఆ షెడ్డులో ఒకమూల కూర్చొని చలికి మంట కాచుకుంటున్న ఒక ముసలివాడిని చూస్తాడు. యజమానిని చూసిన వెంటనే ఆ ముసలివాడు నిల్చుని అయ్యా అని నమస్కరించాడు. దానికి బదులుగా యజమాని "మీరు ఎవరు మరియు ఈ సమయంలో ఈ రోజు ఎందుకు ఇక్కడ ఉన్నారు?" అయ్యా నా పేరు ప్రేమ్ దాస్. నేను మీ ఎస్టేట్‌లో పని చేస్తున్నాను. నేను నా పని ముగించుకుని ఇంటికి వెళ్తున్నాను. వర్షాన్ని ఊహించి, నేను ఇక్కడ ఆగిపోయాను. నేను మంట వెలిగించాను ఎందుకంటే బయట చాలా చల్లగా ఉంది. నువ్వు నా తోటలో పనిచేస్తున్నావా? మరి నీకు ఆనందంగా వుందా ఇక్కడ పనిచేయడం? ముసలాయన సమాధానమిస్తూ, “అయ్యా నేను మాత్రమే కాదు, నా భార్య, నా కూతురు, మా అల్లుడు అందరూ మా ఎస్టేట్‌లో పని చేస్తారు. మేము ఇక్కడ సంతోషంగా ఉన్నాము మరియు మాకు జీవితంలో కావలసిన ప్రతీదీ ఉంది. మేము కలిగి ఉన్న వాటిని ఇతరులతో పంచుకుంటాము కూడా. పునర్జన్మ ఉంటే, ఇక్కడ మళ్లీ జన్మించాలని దేవుడిని కోరుకుంటున్నాను”.

ఇంతట్లో వర్షం తగ్గింది. వెళ్ళిపోబోతున్న యజమానిని ప్రేమ్ దాస్ పిలుస్తాడు. వెనక్కి తిరిగి ఏమని అడిగాడు? ప్రేమ్ దాస్ బదులిస్తూ, “అయ్యా నాకొచ్చే కలలు నిజమౌతుంటాయి. నేను నిన్న రాత్రి కల గురించి చెప్పడానికి సంకోచిస్తున్నాను” అని అన్నాడు. "పర్వాలేదు చెప్పు" అన్నాడు రాయ్. ప్రేమ్ దాస్ తన గత రాత్రి కల గురించి ఇలా చెప్పాడు: “ఈ ప్రాంతంలోని అత్యంత సంపన్నుడు ఈ రాత్రి చనిపోబోతున్నాడు. ఈ ప్రాంతంలో మీరే అత్యంత సంపన్నులు. అందువలన ఈరాత్రికి మీరు చాలా జాగ్రత్తగా ఉండాలండి. నేను మీకు చెప్పినట్లుగా, నా కలలు సాధారణంగా నిజమవుతాయి. సరే సరే అని యజమాని అక్కడనుండి వెళ్లిపోయాడు.

ప్రేమ్ దాస్ మరియు అతని కలల గురించి తెలుసుకోవడానికి రాయ్ ఇంటికి వెళ్లి సేవకులను పిలుస్తాడు. అతను కార్మికుల కాలనీలో నివసిస్తున్నాడని మరియు అతని కుటుంబం మొత్తం మన టీ ఎస్టేట్‌లో పనిచేస్తుందని సేవకులు చెప్పుతారు. అయన కలలు నిజమౌతాయని విన్నామంటారు. రాయ్ తీవ్రంగా ఆలోచించడం ప్రారంభించాడు. వెంటనే అతను తన కుటుంబ వైద్యుడు, కార్యాలయ న్యాయవాదిని పిలిచి ఏదైనా అత్యవసర పరిస్థితికి అంబులెన్స్ సిద్ధంగా ఉంచుతాడు. ఈ రాత్రి తనను జాగ్రత్తగా చూసుకోమని అతను వారికి చెప్పాడు. ఎంత డబ్బు ఖర్చైనా పర్వాలేదని చెప్పుతాడు. ఎలాగోలా రాత్రి గడిచిపోయింది. రాయ్ కి ఏమీ జరగలేదు.

ఆవేశంతో డ్రైవర్ కి కారు తీయమని తిన్నగా వర్కర్ల కాలనీ కి పదమంటాడు రాయ్. అతను ఆ వృద్ధుడికి ఒక పాఠం బోధించాలని నిర్ణయించుకున్నాడు. చివరకు, అతను ప్రేమ్ దాస్ గుడిసెకు చేరుకున్నాడు. రాయ్ చాలా మంది గుమిగూడడం చూస్తాడు. విచారణలో, ప్రేమ్ దాస్ రాత్రి మరణించాడని అతనికి అర్థమైంది. ప్రేమ్ దాస్ సంతృప్తి చెందిన వ్యక్తి మరియు అవసరమైన ఇతరులకు సహాయం చేస్తాడని ప్రజలు ఒకరితో ఒకరు మాట్లాడుకోవడం కూడా అతను విన్నాడు.



నీతి: ఈ కథలో, సంపద అంటే ఏమిటో అర్థం చేసుకోవడంలో ఇద్దరూ విఫలమయ్యారు. మన పరంగా సంపద అంటే "డబ్బు" అయితే, దేవుని పరంగా "సంతృప్తి" అని అర్థం

*- మంత్రి నరసింహారావు*

# ఆలంబన క్షేత్రం

## రెండు నెలల బాబుకు సహాయపడండి

శిష్టి కరణాల వైద్య సహాయం గ్రూపు అడ్మిన్స్ లో ఒకరు బెహరా విజయ గారు రిఫరెన్స్ :- మెడికల్ కేస్ నంబర్ 1.

ఆ గ్రూపు లో మెంబర్ అయినటువంటి శేఖర్ మహంతి మాలతి ఫోన్ నంబర్ 8978600610. ఈమెకు రెండు నెలల బాబు. పేరు శేఖర్ మహంతి లషిత్ శివ సాయి (S/o శేఖర్ మహంతి రవి). వారి బాబుకి బ్లడ్ కేన్సర్. ట్రీట్ మెంట్ కి బోన్ ట్రాన్స్ ప్లాంట్ చెయ్యడానికి 25 లక్షలు నుండి 30 లక్షలు ఖర్చు అవుతుందని తెలియడంతో ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుత్తం పినాకిల్ ఆసుపత్రి, విశాఖ పట్నంలో బాబు కు చికిత్స జరుగుతుంది.

గ్రూప్ తరఫునుండి ఎంతోకొంత సహాయం చెయ్యాలని ఉద్దేశ్యంతో అందరి ముందు ఉంచడం జరిగిందని అడ్మిన్ బెహరా శ్రీలత తెలిపారు. మొత్తం ఎంత అమౌంట్ కలెక్ట్ అవుతుందో అంత అమౌంట్ ని గ్రూపు బంధువుల సమక్షంలో వారికి ఇవ్వడం జరుగుతుంది . సహాయం అందజేసే తేది ని త్వరలో అనౌన్స్ చేరు... ఎవరికయినా ఎటువంటి సమాచారం కావాలన్నా పైన తెలిపిన శేఖర మహంతి మాలతి గారి ఫోన్ నంబర్ కు సంప్రదించగలరు. బాబు కు సంబంధించి ట్రీట్మెంట్ వీడియోస్ ను షేర్ చేసారు అడ్మిన్ బెహరా శ్రీలతగారు.

*సంకలనం -జె వి చంద్రబాబు*



## దాసు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ విద్యా దానం

విజయనగరం జిల్లా గరివిడి మండలం గరివిడి పట్టణంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో సుమారు 70 మంది (1వ తరగతి నుండి 5 వ తరగతి ) చదువుతున్న విద్యార్థులకు మరియు ఇతర విద్యార్థులకు 'దాసు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్' ఆధ్వర్యంలో నోట్ పుస్తకములు, పెన్నులు, పెన్సిల్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిలుగా మండల విద్యాశాఖ అధికారి శ్రీ పి. రామారావు, గ్రామ ఉప సర్పంచ్ శ్రీ బమ్మిడి కార్తిక్ పాలోగన్నరు. మండల విద్యాశాఖ అధికారి శ్రీ పి. రామారావు మాట్లాడుతు అన్ని దానము లలో ముఖ్యమైనది అన్నదానం అయిన మరింత గొప్పది విద్యా దానం ఇటువంటి కార్యక్రమం నిర్వహిస్తున్న దాసు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు ధన్యవాదములు తెలియ చేశారు. దాసు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు పట్నాయికుని శంకరరావు మాట్లాడుతు ట్రస్ట్ ద్వార చేసిన సేవలను తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీమతి G. సుజాత, సంతోషి లక్ష్మీ, మూడవ వార్డు నెంబర్ బోడసింగి సత్యనారాయణ, దాస్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు శ్రీ వాండ్రంగి వెంకటేష్, సభ్యులు సహిని సతీష్, కొట్టిశ సూర్య ప్రకాశ రావు, శ్రీమతి జి ఆర్ ఎల్ లావణ్య,జి నాగరాజు, కె. గణపతిరావు, ఆర్. గోవిందరావు పాల్గొన్నారు.




## 100 రోజులు ఉచితముగా, కొరియర్ ద్వారా మందులు

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg(Iron).

- పైన పేర్కొన్నవి WHO-GMP సర్టిఫైడ్ మందులు.
- మీ డాక్టర్ ని సంప్రదించి, వారి ఆమోదాన్ని తీసుకోండి.
- ఈ ఆఫర్ శిష్టకరణ కుటుంబాలకు.
- మీ వివరాలు గోప్యం గా ఉంచ బడతాయి.

SOLEN PHARMACEUTICALS Enriching lives......

సంప్రదించండి : 8074800939




### శిష్టకరణం విద్యార్థుల కోసం

## ఉపకార వేతనాలు



శ్రీ కరకవలస సీతారామ మూర్తి పట్నాయక్ & శ్రీమతి కరకవలస నవనీతం స్కాలర్‌షిప్

శ్రీ వురిటి వెంకట రమణ & శ్రీమతి వురిటి గిరిజ స్కాలర్‌షిప్

- బోర్డు పరీక్షలు మరియు ఇతర పోటీ పరీక్షలలో విద్యార్థులు ప్రదర్శనల ఆధారంగా ఇవ్వబడతాయి.
- ప్రతి విద్యా సంవత్సరం చివరిలో నేరుగా విద్యార్థులకు ఒక సారి అందజేయబడతాయి.
- ఇది శిష్టకరణం విద్యార్థులకే (ఇంటర్ మరియు పదవ తరగతి)
- విద్యా సంవత్సరం చివరిలో ఎంపిక ప్రక్రియ జరుగుతుంది.

దయచేసి దీని గురుంచి అందరికి చెప్పి, యోగ్యమైన శిష్టకరణం విద్యార్థులను గుర్తించుదాం.

సంప్రదించండి : Ge.kravi@gmail.com లేదా 9652233372.

## ఉచితంగా స్కూలు బ్యాగులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట మండలం పారసెల్లి గ్రామ సర్పంచ్ శ్రీ డబ్బీరు కిరణ్ చంద్ పట్నాయక్, స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా స్కూలు బ్యాగులు, బహుమతులు, మిఠాయిలు పంపిణీ చేసారు. లేఖ తరపున అభినందనలు.



# ఆలంబన క్షేత్రం

## చి॥ ఖ్యాతికి శిష్టకరణం హెల్పింగ్ హ్యాండ్స్ సహాయం

విశాఖ జిల్లా నక్కపల్లి వాస్తవ్యులు నాగమంత్రి రామన్ మరియు నాగ మంత్రి జ్యోష్ణ దంపతుల కుమార్తె నాగమంత్రి ఖ్యాతి, తొమ్మిది నెలలు ఈ పాప స్పైనల్ మస్క్యూలర్ అట్రోఫీ SMA Type 1 అనే వ్యాధితో బాధ పడుతున్నసంగతి తెలుసుకొని శిష్టకరణ హెల్పింగ్ హేండ్స్ నుండి సేవా మూర్తుల చేసిన ఆర్థిక సహాయం Rs.11501/- ను విశాఖపట్టణం లో ఆర్టీసీ కాంప్లెక్స్ సెంట్రల్ పార్క్ దగ్గర 08 08 .2021 అనగా ఆదివారం బేబీ ఖ్యాతి ఆపరేషన్ ఖర్చు నిమిత్తం శిష్టకరణ హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూపు బందువులు త్యాడ ప్రసాద్ పట్నాయక్,భరత్ పట్నాయక్ సమక్షంలో చిన్నారి ఖ్యాతి బంధువులు నాగ మంత్రి సత్యన్నారాయణ మూర్తి మరియు నాగమంత్రి కామేశ్వరి కి అందజేశారు.

ఈ సందర్భంగా గ్రూప్ నిర్వాహకులు పక్కి ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ శిష్టకరణం హెల్పింగ్ హేండ్స్ తరపున మేము చేసే 4 వ సహాయ కార్యక్రమమని ఈ కార్యక్రమానికి శిష్టకరణ సేవా మూర్తులు ముందుకు వచ్చి సహాయం చేసినందుకు ప్రతి ఒక్కరికి మరియు వారి కుటుంబాలకు ఆ భగవంతుడు మంచి ఆరోగ్యాన్ని, సిరిసంపదులును కలుగజెయ్యాలని అలాగే చిన్నారి ఖ్యాతి ఆపరేషన్ కు అయ్యేఖర్చు సుమారు 16 కోట్లు అవ్వడంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మరియు స్వచ్ఛంధ సంస్థలు ముందుకు వస్తే చిన్నారి ఖ్యాతి ప్రాణాలు కాపాడొచ్చు అని అన్నారు.

త్యాడ ప్రసాద్ మాట్లాడుతూ ఈ గ్రూప్ ద్వారా మంచి మంచి కార్యక్రమాలను చేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందని భవిష్యత్తులో ఇంకా గొప్ప గొప్ప సేవలు చేద్దామని అందరూ ముందుకు వస్తే ఇంకా గొప్ప గొప్ప సేవలు చెయ్యొచ్చని చిన్నారి ఖ్యాతి ఆపరేషన్ విజయవంతం అవ్వాలని ప్రార్థించారు. భరత్ పట్నాయక్ మాట్లాడుతూ శిష్టకరణం లో పెద్దలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి చిన్నారి ఖ్యాతి ప్రాణాలు కాపాడాల్సిందిగా కోరారు. ఖ్యాతి బంధువులు నాగమంత్రి సత్యన్నారాయణ మూర్తి మరియు నాగమంత్రి కామేశ్వరి మాట్లాడుతూ పాప ఆపరేషన్ కు అధిక మొత్తం అవసరం అయినందున మీడియా వాళ్ళు,శిష్టకరణ పెద్దలు పూనుకొని ఈ విషయాన్నిషేర్ చేసి బేబీ ఖ్యాతి ని సేవ్ చెయ్యమని అలాగే శిష్టకరణ హెల్పింగ్ హేండ్స్ తరపునుండి ఆర్థిక సహాయం చేసినందుకు దాతలకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఇంకా ఎవ్వరయినా దాతలు సహాయం చెయ్యగలిగితే చిన్నారి ఖ్యాతి తండ్రి నాగమంత్రి రామన్ (Ph 9686451363) కు ఫోన్ పే గాని



గూగుల్ పే గాని చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమానికి గ్రూప్ నిర్వాహకులు పక్కి ఉమా మహేశ్వర రావు, త్యాడ ప్రసాద్ పట్నాయక్, భరత్ పట్నాయక్, చిన్నారి ఖ్యాతి బంధువులు నాగ మంత్రి సత్యన్నారాయణ మూర్తి మరియు నాగమంత్రి కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పూర్తి కార్యక్రమం యూట్యూబ్ లో చూడగలరు...

https://youtu.be/9fNw3xcL0Zs

## దాసు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ విద్యా దానం

శ్రీకాకుళం జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ శ్రీ పోలుమహంతి జగన్మోహన రావు గారు అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చిత్తశుద్ధితో నిర్వహించినందుకు అభినందిద్దాం. వాటిలో కొన్ని క్రింద వివరించబడ్డాయి.

1) 20-7-2021 న రెడ్ క్రాస్ శాంత కళ్యాణ్ అనురాగ్ నిలయం, శ్రీకాకుళం మరియు రక్తదాన శిబిరంలో ఒక రోజు ప్రాథమిక ప్రథమ చికిత్స శిక్షణ కమ్ కోవిడ్ 19 అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లా కలెక్టర్ శ్రీ శ్రీకేశ్ బి లత్కర్ ఐఎఎస్ హాజరయ్యారు.

2) 21-7-2021 న గారా మండలం లోని వోప్పంగి, అరసవిల్లి, రామచంద్రపురం, సియాంపాలెం, నిజామాబాదు, చల్లపేట మొదలైన ప్రాంతాలలో గ్రామస్తులకు 19 అవగాహన శిబిరాలు నిర్వహించబడ్డాయి మరియు కోవిడ్-19 పై గోడ పోస్టర్లను అతికించారు. శ్రీ పి.జగన్మోహన రావు మార్గదర్శకత్వంలో శ్రీకాకుళం పట్టణంలో పేద ప్రజలకు 100 ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు.

3) శ్రీకాకుళం పట్టణంలోని గాంధీనగర్ కాలనీలోని పెదపాడు, రాంనగర్ లో 22-7-2021 కోవిడ్19 అవగాహన శిబిరాలు నిర్వహించబడ్డాయి. పేద ప్రజలకు 100 ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. ప్రథమ చికిత్స మరియు కోవిడ్ 19 అవగాహనపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.

4) 23-7-2021 నాడు సింగపూర్ రెడ్ క్రాస్, నాటా, ఆర్ట్స్ మొదలైన వాటి నుంచి రెడ్ క్రాస్ ద్వారా అందుకున్న ఆక్సిజన్ కాన్సంట్రేటర్ లు. హిరమండలం నుంచి 65 ఏళ్ల రోగికి 5 లీటర్ల ఆక్సిజన్ కాన్సంట్రేటర్ ను ఎస్ ప్రసాద రావుకు అప్పగించారు. కింతలి, దల్లావాలాసా మొదలైన గ్రామాలలో కోవిడ్ అవగాహన శిబిరాలు నిర్వహించబడ్డాయి. పేద ప్రజలకు 100 ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు.

5) 24.07.2021 ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీకాకుళం జిల్లా శాఖ రెడ్ క్రాస్ కుటుంబం యొక్క ఫ్రేమ్ లో 2 సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా, ఎ.పి. స్టేట్ మరియు ప్రెసిడెంట్, ఎ.పి. స్టేట్, గౌరవనీయ గవర్నర్ డాక్టర్ శ్రీ బిస్వాభూషణ్ హరిచందన్ గారికి హృదయపూర్వక అభినందనలు.

ఈ మహోన్నతమైన సందర్భంగా శ్రీ పి.జగన్మోహన రావు, ఐఆర్ సిఎస్ ఎ.పి స్టేట్ బ్రాంచ్ వైస్ ఛైర్మన్ మరియు శ్రీకాకుళం జిల్లా బ్రాంచీ ఛైర్మన్ గారి నాయకత్వంలో భారతీయ రెడ్ క్రాస్ సొసైటీ, శ్రీకాకుళం జిల్లా శాఖ, ఆరోగ్యవంతమైన సొసైటీని రూపొందించడం కొరకు ఈ క్రింది కార్యకలాపాలను చేపట్టింది.

1. శ్రీకాకుళంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం.
2. పేద, నిరాశ్రయులకు కిరాణా పంపిణీ.
3. నిరాశ్రయులకు ఆహార పంపిణీ.
4. బదుర్లపేట లో ప్లాంటేషన్ కార్యక్రమం.
5. వృద్ధాప్య గృహములో సీనియర్ సిటిజన్లకు పండ్ల పంపిణీ.
6. ఎస్.కె.ఎ.న్ అనాథ గృహంలో పిల్లలతో సంబరాలు

*ఎస్ లక్ష్మణరావు, విశాఖపట్నం*



## కారుణ్య, శ్రీదేవి ట్రస్ట్ ల నిత్యావసరాల పంపిణీ

ఎన్నో సేవా కార్యక్రమాలు లో భాగంగా కారుణ్య ఫౌండేషన్ ట్రస్ట్ శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ముందస్తుగా ఎండాడ SC కాలని లో గల అంబేద్కర్ యువజన సంఘం కమ్యూనిటీ హాల్ లో 30 కుటుంబాలు దివ్యంగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. దీనికి దాతలు సామాజిక సంఘం డాక్టర్ జంగం జోషి, బీమిలి క్రిస్టియన్ సంఘం మైనారిటీ లీడర్ SDVP ప్రభాకర్ గారూ, మాతృభూమి సేవాసంఘం అబ్దుల్ కలాం అవార్డు లు రాష్ట్ర కన్వీనీయర్ అవార్డు గ్రహీత మమ్ముల తిరుమల రావు గారు, ఆర్ ఎమ్ పి జోనల్ సెక్రటరీ C. గోపాలరావు గారు, ఉత్తరాంధ్ర డాక్టర్ ల సంఘం జోనల్ ప్రెసిడెంట్ శ్రీ జంగం జోషి గార్ల ఆధ్వర్యంలో సంయుక్తంగా ఈ కార్యక్రమం జరిగింది. SC Colony మహిళా ప్రెసిడెంట్ శ్రీమతి కె సరస్వతి గారు, K. భాస్కర్ రావు గారు, కమ్యూనిటీ హాల్ ప్రెసిడెంట్ కృష్ణ గారు యూత్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, దళిత సంఘాల నాయకులు గొడుగు రాజుగారు పాల్గొన్నారు.



# సౌభ్రాతృత్వ పుట —తెలంగాణ

## రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ గా వకుళాభరణం

శిష్టకరణాలంటే ప్రత్యేకఅభిమానం ఉన్నవ్యక్తి, 15-9-2017 న విశాఖపట్నంలో శిల్పారామంలో జరిగిన 4000మంది హాజరయిన శిష్టకరణాల మహా సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రేయోభిలాషి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శ్రీ వైయస్ రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బిసి కమిషన్ సభ్యులుగా ఉన్నపుడు శిష్టకరణాల వెనుకబడిన తనాన్ని గుర్తించి వారికి న్యాయంచేస్తూ బీసీ-డి లో చేర్పించడానికి తనదైన సహకారాన్ని అందజేసిన డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు గారు ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర బిసి కమీషన్ చైర్మన్ గా నియమితులవడం ఎంతో గర్వకారణం మరియు ఆనందదాయకం.

రచయిత, ఉద్యమకారుడు, బీసీ కమిషన్‌లో సుదీర్ఘ అనుభవం ఉన్న వ్యక్తి వకుళాభరణం. ఉమ్మడి రాష్ట్రంలో 2004-09 వరకు రెండుసార్లు, స్వరాష్ట్రంలో తొలి బీసీ కమిషన్ సభ్యుడిగా 2016-19 మధ్యకాలంలో పనిచేశారు. విద్యార్థి సమస్యలపై పోరాటం మొదలు పెట్టి న ఆయన ఒక రచయితగా, వ్యాసకర్తగా, ఉద్యమకారుడిగా, రాజకీయ విశ్లేషకుడిగా, బీసీ కమిషన్ సభ్యుడిగాఎదిగారు. బీసీ ఉద్యమకారుడిగా, టీఆర్ఎస్ సీనియర్ నేతగా అందరికీ సుపరిచితులే. ఓయూ నుంచి ఎంఏ (తెలుగు) పూర్తి చేసి



'దశాబ్ది కవిత్వం (1991-2000) పరిశీలన' అనే అంశంపై పీహెచ్‌డీ చేశారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ వాసి కావడం.. అందులోనూ కరీంనగర్ కొత్తజిల్లాకు తొలిసారిగా ఉన్నతమైన పదవి దక్కడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది

బీసీ కమిషన్ ఏర్పాటులో ఓ వైపు సామాజిక సమతూకాన్ని పాటిస్తూ.. మరోవైపు ఉద్యమ నేపథ్యానికి తగిన గుర్తింపు కల్పించారు. బీసీ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన డాక్టర్ వకుళాభరణం అత్యంత వెనుకబడిన (ఎంబీసీ) 'దాసరి' కులానికి చెందినవారు. వకుళాభరణం నియామకంతో ఎంబీసీలకు ఉన్నతపదవి లభించినట్టు అయింది.

శ్రీ వకుళాభరణం కృష్ణమోహన్ రావు గారికి లేఖ తరపున హృదయపూర్వక అభినందనలు తెలియజేసుకుంటున్నాము.

## ఎస్ డబ్ల్యుఎ సందేశం



మా శిష్టకరణ కులానికి దైవమిచ్చిన ఆభరణం బీసీ కులాల ఆశాజ్యోతి, సామాజిక వేత్త, బీసీ ఉద్యమాల కీర్తి కిరీటం శ్రీ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు గారు తెలంగాణ BC కమీషన్ చైర్మన్ గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించబడటం ఓ చారిత్రాత్మక ఘట్టం. మీ నియామకం బీసీలకు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన అపరూప వరం. మీరు ఈలాంటి మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ..మీకు మా శిష్ట కరణం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు,జాతీయ శిష్టకరణ ఓబీసీ సాధన కమిటీ కన్వీనర్ శ్రీ డీ వీ కృష్ణారావు గారి తరపున, తెలంగాణ రాష్ట్ర శిష్టకరణ సంఘ సభ్యులందరి తరపున మా హృదయపూర్వక శుభాకాంక్షలు ....

మీ

మోటూరి నారాయణ రావు

అడిషనల్ ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర శిష్టకరణ సంక్షేమ సంఘం -హైదరాబాద్

## బిర్లా ప్లానిటోరియంలో అతిథిగా నగేష్ కుమార్

హైదరాబాద్ లోని ప్రముఖ బిర్లా సైన్స్ ప్లానెటోరియంలో "మార్స్ 1001 ప్లానెటోరియం షో" ప్రారంభోత్సవానికి శ్రీ ఏలూరి నగేష్ కుమార్ గారు అతిథిగా ఆహ్వానించబడ్డారు, డైరెక్టర్ - నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (NRSC), డైరెక్టర్ - సాలార్ జంగ్ మ్యూజియం, డైరెక్టర్ - బిర్లా ప్లానెటోరియం & ఇతరులతో నగేష్ గారు వేదికను పంచుకున్నారు.

కార్యక్రమంలో, బిర్లా ప్లానిటోరియం డైరెక్టర్ మన గ్రాడ్యుయేట్లకు ఉపాధి అవకాశం కలిగిస్తానని హామీ ఇచ్చారు. కావున ఉపాధి ఆకాంక్షించే మన యువత శ్రీ నగేష్ కుమార్ గారిని సంప్రదించాలని శిష్టకరణం లేఖ సూచించింది.




## బీసీ కమిషన్ ఛైర్మన్ కు శిష్టకరణాల ఘనసత్కారం

బీసీ కులాల ఆశాజ్యోతి, సామాజిక వేత్త, బీసీ ఉద్యమాల కీర్తి కిరీటం శ్రీ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు గారిని శిష్ట కరణం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ శిష్టకరణ ఓబీసీ సాధన కమిటీ కన్వీనర్ శ్రీ డీ వీ కృష్ణారావు గారి నాయకత్వంలో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించటం జరిగింది. తెలంగాణ రాష్ట్ర శిష్టకరణ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బి. విజయ్ కుమార్ గారు, అడిషనల్ ప్రధాన కార్యదర్శి మోటూరి నారాయణ రావు, కోశాధికారి ఉరిటి పార్వతీశ్వర రావు గారు,సంఘ ముఖ్య సలహాదారులు పార్థసారధిగారు,, యం. శంకర్ పట్నాయక్ గారు, టి. ప్రతాప్ రాజ్ గారు కలిసి డాక్టర్ కృష్ణమోహన్ గారిని దుస్సాలువాతో సత్కరించి పుష్పమాలాంకృతులను గావించటం జరిగింది. శిష్టకరణ కులానికి దైవమిచ్చిన ఆభరణం తెలంగాణ BC కమీషన్ చైర్మన్ గా డాక్టర్ కృష్ణమోహన్ గారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించబడటం ఓ చారిత్రాత్మక ఘట్టం. మీ నియామకం బీసీలకు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన అపరూప వరం. మీరు ఈలాంటి మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.. మీకు మా తరపున, తెలంగాణ రాష్ట్ర శిష్టకరణ సంఘ సభ్యులందరి తరపున మా హృదయపూర్వక శుభాకాంక్షలు.



# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## శిష్టకరణాల అభివృద్ధికి కృషి చేస్తా

నరసన్నపేట జిల్లాలోగల శిష్టకరణ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్, సభ్యులను మంత్రి ధర్మాన కృష్ణదాస్ ఘనంగా సత్కరించారు. కాగా వారంతా కలిసి రాష్ట్ర ఉపముఖ్యమంత్రిని శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. స్థానికంగా ఓ కళ్యాణ మండపంలో అదివారం మధ్యాహ్నం శిషక్రరణ కార్పొరేషన్ సభ్యులు నిర్విహించిన ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిధిగా మంత్రి హాజరయ్యారు. ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ, శిషక్రరణ కులంలో నిరుపేదలకు అన్ని విదాలా ప్రభుత్వం తరపున ఆధుకోవడమేకాకుండా, ఓబిసి జాబితాలో వారిని కలిపేందుకు తమ వంతుకృషి చేయడం జరుగుతుందని తెలిపారు. శిషరణ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ సదాశివుని, పలాస కౌన్సిలర్ డబ్బీరు భవానీశంకర్, స్థానిక వార్డు సభ్యులు రఘు పాత్రుని శ్రీధర్, పారూల్లి సర్పం. డబ్బీర్ కిరణ్‌చంద్. అప్పారావు, కోటబొమ్మాళి వైకాపా వార్డుమెంబర్ డబ్బీ ప్రదీప్‌కుమార్, ఉరిటి కిరణ్‌బాబు జిల్లా శిషక్రరణ సంఘం అధ్యక్షులు బలివాడ మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి డబ్బీరు శ్రీనివాసరావు తది తరులను మంత్రి దుశ్వాలువలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లా డుతూ, శిష్టరణాలను బిసిల జాబితాలో చేర్పించిన దివంగత నేత వైఎస్ఆర్ అన్ని విదాలా రుణపడి ఉంటామన్నారు. అలాగే తమ కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ప్రస్తుత ముఖ్యమం త్రి జగన్మోహన్‌రెడ్డి మరింత గుర్తింపునిచ్చారని, వారిని తమకులం అన్ని జాడు పడ కంటా ని అన్నారు. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖరరెడ్డి మాట వచ్చేసరికి మంత్రి కృష్ణదాస్ కొంత భావోద్వేగానికి గురై కంటతడిపెట్టుకోవడం చూసిన వారు మిన్నకుండిపోయారు. ఏ ప్రభుత్వం చేయనివిధంగా జగన్ ప్రభుత్వం రెండున్నరేళ్లలో ఎంతో అభివృద్ధి చేసి చూపించారని తెలిపారు. ఈ సమావేశంలో కిరణ్, యు.వి రమణమూర్తి, పారెస్ట్ అధికారి శోమశేఖర్, విశ్రాంత మేజిస్ట్రేట్ ఎస్. ప్రభాకరరావు,డి. రఘు, ఎంవిజె మోహనరావు, సింహాదలం, ఎ. వసంతకుమార్, యు. కృషమమోహన్, డి. రమణ, చంటితోపాటు జిల్లానలుమూలల నుండి వచ్చిన శిష్టరణ సంఘం ప్రతినిధిలు, పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు.



## బిసి కమిషన్ తో సమావేశం

ఏ ఏ రాష్ట్రాలలో మరియు కేంద్ర పాలిత ప్రాంతాలలో గల ఒ. బి. సి. లో చేరని మన శిష్ట కరణ కులాన్ని ఒ. బి. సి. లో చేర్చటానికి మన ప్రియతమ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌరవనీయులు శ్రీ వై ఎస్ జగన్మోహన్ రెడ్డి గారికి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి రికమెండ్ చేయవలసినదిగా అభ్యర్దిస్తూ రాష్ట్ర బి. సి. కమిషన్ ఛైర్పర్సన్ గౌరవ నీయులైన జస్టిస్ శ్రీ శంకర నారాయణ గారిని పెద్దలు గౌరవనీయులు శ్రీ జంగా కృష్ణమూర్తి గారిని శ్రీ పక్కి దివాకర్ మెంబర్ గారిని శ్రీ ఆవాల ముసలయ్య మెంబర్ గారిని విజయవాడ లో గల బి. సి. కమిషన్ లో స్వయంగా కలిసి శ్రీమతి కంఠిమహంతి అనూష పట్నాయక్ గారు చైర్మన్ ఎ. పి. శిష్ట కరణ కార్పొరేషన్. ఎ. పి శిష్ట కరణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ యస్. యన్. కె. మహంతి గారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఆరికతోట చంద్రమౌళి శ్రీ జయితి శశిధర్ పట్నాయక్ గారు విజయవాడ స్థానిక శిష్ట కరణ సంఘం నాయకులు మొ. వారు కలవడం జరిగింది.

రాష్ట్ర శిష్ట కరణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పోరేషన్ ఛైర్ పర్సన్ శ్రీమతి కంఠిమహంతి అనూష పట్నాయక్ గారు బి. సి. కమిషన్ చైర్మన్ గౌరవ. శ్రీ జస్టిస్ శంకర నారాయణ గారితో శిష్ట కరణ కులాన్ని ఒ. బి. సి. లో చేర్చవలసిన ఆవశ్యకత ను వివరించిరి. రాష్ట్ర అధ్యక్షులు శ్రీ యస్. యన్. కె. మహంతి గారు బి. సి. కమిషన్ చైర్మన్ గారిని మరియు మెంబర్స్ అందరినీ సవినయంగా ప్రాతినిధ్యం చేస్తూ అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్న శిష్ట కరణ కులాన్ని ఒ. బి. సి. లో చేర్చి కులాన్ని ఆదుకోవలసిందిగా విజ్ఞప్తి చేసిరి.

శిష్ట కరణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పోరేషన్ ఛైర్ పర్సన్ శ్రీమతి కంఠిమహంతి అనూష పట్నాయక్ గారు శిష్ట కరణాలను ఒ. బి. సి. లో చేర్చటానికి ఎంత కష్టమైనా గౌరవ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మెప్పించి. ఒ. బి. సి. సాధించడంతో పాటు కులాన్ని ప్రభుత్వ సహకారం తో అన్ని విధాలా ఆదుకుంటామని తెలిపారు.

రాష్ట్ర గౌరవ బి. సి. కమిషన్ చైర్మన్ గారు సానుకూలంగా స్పందించి తప్పనిసరిగా తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.



## ప్రాంతీయ నాయకులని కలిసిన శ్రీ ఉమా మహేశ్వర రావు

1-8-2021నాడు వివిధ శిష్టకరణ సంఘాలను సందర్శించే కార్యక్రమంలో భాగంగా శ్రీ పోలుమహంతి ఉమా మహేశ్వరరావు గారు, అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘం మాడుగుల విచ్చేసి స్థానిక శిష్టకరణ సంఘం సెక్రటరీ శ్రీ మూర్తిగారిని కలిసి సంఘం విషయాలు చర్చించారు. మాడుగుల గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ ఆలయం అధ్యక్షులు శ్రీ అప్పలరాజు గారిని మర్యాద పూర్వకంగా కలిశారు. మాడుగుల గ్రామదేవత శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ ఆలయాన్ని దర్శించుకున్నారు. చోడవరం శిష్టకరణ సంఘం నాయకులను కలుసుకుని శ్రీ బద్రిమహంతి వెంకటరావుగారింట్లో అల్పాహారం స్వీకరించి విశాఖ జిల్లా సంఘం అధ్యక్షులు శ్రీ సత్యప్రసాద్ గారితో జిల్లా సంఘం విషయాలు చర్చించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ 1980 సం.లోనే మండల్ కమిషన్ శిష్టకరణాలను బిసి జాబితాలో చేర్చమని సిఫారసు చేసిందని, కానీ ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం ఓబిసిలో చేర్చలేదని దీనివలన ఎంతో మంది ప్రతిభావంతులైన శిష్టకరణ విద్యార్థులు నష్టపోయారని ఇప్పటికైనా గుర్తించాలని మోదీ గారిని కలిసి ఓబిసిలో చేర్చాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగిందని. త్వరలో ఓబిసి వస్తుందని తెలిపారు.తదుపరిపదవీవిరమణ చేసిన ఉపాధ్యాయులు శ్రీ ప్రతాపరావు సూర్యభగవాన్ దంపతులను సత్కరించారు.



## స్మృతి పథంలో

సరిగా ఆరేళ్ళ క్రితం 2016 సం .లో న్యూఢిల్లీలోని కేంద్ర ఓబిసికమిషన్ కార్యాలయంలో ఛైర్మన్ మరియు సభ్యులను కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శిష్టకరణాల దయనీయ స్థితిగతులను వివరించి వారిని కేంద్ర ఓబీసి జాబితాలో చేర్చవలసినదిగా వినతిపత్రం అందజేసిన అఖిలభారత శిష్టకరణసంఘం ప్రధానకార్యదర్శి శ్రీ ఏ వి జగన్నాధరావు పట్నాయక్ గారి నేతృత్వంలోని శిష్టకరణనాయకుల బృందం. ఈ బృందంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణసంఘం నాయకులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావుగారు, శ్రీ జయబాబుగారు, శ్రీమతి కూరాడ పావని గారు, కృష్ణాజిల్లా శిష్టకరణసంఘం నాయకులు శ్రీ బలివాడశివకుమార్ పట్నాయక్ గారు, శ్రీ గుమ్మా ఉమాశంకర్ గారు, శ్రీకాకుళం జిల్లా శిష్టకరణసంఘం నాయకులు శ్రీ బలివాడ మల్లేశ్వరరావుగారు, శ్రీ డబ్బీరు శ్రీనివాసు గారు తదితర అతిరథమహారథులు.

అలాగే, అప్పట్లో ఈ బృందం న్యూఢిల్లీలో గౌరవ కేంద్ర మంత్రివర్యులు శ్రీ ముత్తవరపు వెంకయ్యనాయుడుగారిని కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శిష్టకరణాల దయనీయ స్థితిగతులను వివరించి వారిని కేంద్ర ఓబీసి జాబితాలో చేర్చవలసినదిగా వినతిపత్రం అందజేసారు.

వీరి ప్రయత్నాలు త్వరలో సఫలం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం..

*సదాశివుని లక్ష్మణరావు*

# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## శ్రీకాకుళం పట్టణ సంఘ కార్యక్రమం

విద్యా,ఉద్యోగ, ఉపాధి,రాజకీయంగా వెనుకబడిన శిష్టకరణాల వెనుకబాటుతనం ను చాటిచెప్పడం ద్వారా ఓబీసీ సాధనకు కృషి చేద్దామని శిష్టకరణ సంఘం నాయకులు తీర్మానించారు. 12-8-2021 నాడు శ్రీకాకుళంలో జరిగిన కార్యక్రమంలో సంఘనాయకులు మాట్లాడుతూ రాష్ట్ర బీసీలో శిష్టకరణాల వెనుకబాటు కు గుర్తింపు లభించి పుష్కర కాలమైనా కేంద్ర ఓబీసీ జాబితాలో శిష్టకరణాల సామాజిక వెనుకబాటుతనం ను గుర్తించకపోడంతో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందలేకపోతున్నామని వక్తలు ఆవేదన వ్యక్తంచేశారు. అదేవిధంగా ఓబీసీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వంకె అధికారాలు కేటాయింపు శుభపరిణామం గా వారు అభిప్రాయపడ్డారు.

కార్యక్రమంలో భాగంగా ఏపీ పోలీసు కంప్లైంట్ అథారిటీ ఉత్తరాంధ్ర రీజియన్ సభ్యునిగా పదవి లభించిన రెడ్ క్రాస్ ఛైర్మన్ పి. జగన్మోహన్ రావు ను, పబ్లిక్ రిలేషన్స్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గా పదోన్నతి పొందిన లోచెర్ల రమేష్ ను, ఓబీసీ సాధనకోసం అలుపెరగని పోరాటం చేస్తూ సఫలీకృత దశలో కీలక పాత్ర పోషిస్తున్న శిష్టకరణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పొలుమహంతి ఉమామహేశ్వరరావు ను, రెడ్ క్రాస్ సొసైటీ లో కార్యదర్శి గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సంఘం జిల్లా అధ్యక్షులు బలివాడ మల్లేశ్వరరావు కు, ఆల్ ఇండియా బి.సి. ఫెడరేషన్ జిల్లా శాఖ అధ్యక్షునిగా ఏకగ్రీకంగా ఎన్నిక కాబడిన సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డబ్బీరు శ్రీనివాసరావు(వాసు)లను అభినందిస్తూ శ్రీకాకుళం పట్టణ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ అభినందన కార్యక్రమానికి ఆలిండియా శిష్టకరణ సంఘం కార్యదర్శి డాక్టర్ బి.శ్రీనివాస్ పట్నాయక్, జిల్లా సంఘం ట్రెజరర్ యూ.కిరణ్ బాబు పట్టణ సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్.వి.ఎన్. శర్మ, ఉపాధ్యక్షులు పెదపెంకి శ్రీరామ్ కుమార్,ఎస్వీడి మురళి, ఉరిటి చిట్టి దాస్, డబ్బీరు వెంకటరావు, బెహరా షణ్ముఖరావు, పక్కి సీతారామ్మూర్తి, డివిఎన్ పట్నాయక్, పీ ఆర్ ఓ రఘుపాత్రుని రామ్మూర్తి, సంతోష్ కుమార్, పొలుమహంతి శ్రీకాంత్, పెదపెంకి నాగేశ్వరరావు, రవీంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.




## OBC కొరకు విజయనగరం సంఘం విజ్ఞాపనపత్రము

విజ్ఞాపనపత్రము లో ఉన్న విషయాంశము:

గౌరవనీయులు శ్రీ పక్కి దివాకర్ గారు ఆంధ్రప్రదేశ్ బి సి కమిషన్ సభ్యులువారికి విజయనగరం శిష్టకరణ సంక్షేమ సంఘం సభ్యులు శిష్టకరణ కులమును OBC లో చేర్పుటకై వ్రాసుకున్న విజ్ఞాపనపత్రము.

దివంగతనేత గౌరవనీయులు శ్రీ వై యస్ రాజశేఖరెడ్డి గారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వున్నప్పుడు శిష్టకరణ కులమును బి.సి. "డి" గా చేసి కరుణ చూపినారు. వారి దయ వలన


VIZIANAGARAM DISTRICT
SISTAKARANA ASSOCIATION

HON.BLE PRESIDENT: Ch. Trinadha Prasad 9247272699, 08922-229201

| President | General Secretary | Treasurer | Org. Secretary |
|---|---|---|---|
| M.P.Tirupathi Rao | M.P.Gowreeswararao | B.Sreerama Murthy | B.Sudhakar Patnaik |
| Cell: 9491322210, 9182765985 | Cell: 9154785155, 8978423113 | Cell: 9640915286, 9441306182 | Cell: 9491570800, 9059488081 |

VICE PRESIDENT:
R. Anand Patnaik Cell: 9440435312
P. Apparao Cell: 9441381329
K. Vasudev Patnaik Cell: 9849203604
G.V.Srinivasarao Cell: 9440029473, 8897541551.
M. Sreerama Murthy Cell: 9491573270

JOINT SEC:
B.G.R. Patro Cell: 9494977521
L.Sreenivassarao Cell: 9492784211
P. Babji Cell: 7396592191, 8639171876.
J.V.Ravi Kumar Cell: 9490622075
P.Umamaheswararao Cell: 9440771326

విజయనగరం జిల్లా శిష్టకరణ సంక్షేమసంఘం విజ్ఞాపనపత్రము

గౌరవనీయులు శ్రీ పక్కి దివాకర్ గారు ఆంధ్రప్రదేశ్ బి సి కమిషన్ సభ్యులువారికి విజయనగరం శిష్టకరణ సంక్షేమ సంఘం సభ్యులు శిష్టకరణ కులమును OBC లో చేర్పుటకై వ్రాసుకున్నవిజ్ఞాపనపత్రము.

దివంగతనేత గౌరవనీయులు శ్రీ వై యస్ రాజశేఖరెడ్డి గారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వున్నప్పుడు శిష్టకరణ కులమును బి.సి. "డి" గా చేసి కరుణ చూపినారు. వారి దయ వలన ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శిష్టకరణ కులమువారు విద్యా, ఉద్యోగ అవకాశములు పొందుతున్నారు. అందులకై మేము ఎల్లప్పుడూ వారికి, వారి ప్రతినిధులైన మీకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాం.

శిష్టకరణ కులస్తులు మైన మేము విజయనగరము జిల్లా నందు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నందు అన్ని రంగముల లోన వెనుకబడి ఉన్నాము. వై.యస్.ఆర్.కాంగ్రేస్ పార్టీకి పూర్తి విధేయత కలిగిన శిష్టకరణ కులమును ఓ బి సి జాబితా నందు చేర్పించుటకు కృషి చేయవలిసినదిగా మిమ్ములను వినయపుర్వకముగా కోరుకోనుచున్నాము .

ఇట్లు

విజయనగరం జిల్లా శిష్టకరణ సంక్షేమసంఘం

ఆర్. ఆనంద్ పట్నాయిక్ అద్యక్షులు; Ch.త్రినాద్ ప్రసాద్ గౌ. అద్యక్షులు; M.P.గౌరీశ్వరరావు ప్రదానకార్యదర్శి; B.శ్రీరామమూర్తి కోశాధికారి

B. సుధాకర్ పట్నాయిక్ కార్యనిర్వాహకకార్యదర్శి & రాష్ట్ర ఉపాధ్యకులు, A.తిరుపతిరావు ఆలిండియా ఉపాధ్యకులు,

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శిష్టకరణ కులమువారు విద్యా, ఉద్యోగ అవకాశములు పొందుతున్నారు. అందులకై మేము ఎల్లప్పుడూ వారికి, వారి ప్రతినిధులైన మీకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాం.

శిష్టకరణ కులస్తులు మైన మేము విజయనగరము జిల్లా నందు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నందు అన్ని రంగముల లోన వెనుకబడి ఉన్నాము. వై.యస్.ఆర్.కాంగ్రేస్ పార్టీకి పూర్తి విధేయత కలిగిన శిష్టకరణ కులమును ఓ బిసి జాబితా నందు చేర్పించుటకు కృషి చేయవలిసినదిగా మిమ్ములను వినయపుర్వకముగా కోరుకోనుచున్నాము .

ఇట్లు

విజయనగరం జిల్లా శిష్టకరణ సంక్షేమసంఘం

ఆర్. ఆనంద్ పట్నాయిక్, అద్యక్షులు

Ch. త్రినాద్ ప్రసాద్, గౌ. అద్యక్షులు

M. P. గౌరీశ్వరరావు, ప్రదానకార్యదర్శి

B. శ్రీరామమూర్తి, కోశాధికారి

B. సుధాకర్ పట్నాయిక్, కార్యనిర్వాహకకార్యదర్శి & రాష్ట్ర ఉపాధ్యక్షులు

A. తిరుపతిరావు, ఆలిండియా ఉపాధ్యక్షులు,

## మదనాపురంలో ఘనంగా స్వతంత్ర్య దినోత్సవవేడుకలు

శ్రీకాకుళంజిల్లా మదనాపురం గ్రామపంచాయతీ పరిధిలో యస్ టి జరాళి గ్రామంలో గల మండల ప్రాథమికపాఠశాల లోను, మరియు మదనాపురం గ్రామంలోని మండలప్రాథమిక పాఠశాలలోనూ 15-8-2021 నాడు 75 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గ్రామసర్పంచ్ శ్రీ పొన్నాడ మోహన్ , ఉపసర్పంచ్ మన శిష్టకరణ ప్రముఖ రాజకీయనాయకులు శ్రీ పోలుమహంతి ప్రభాకర్ పట్నాయక్, స్కూల్ ఛైర్మేన్ శ్రీ కొండలసింహచలం, గ్రామపెద్దలు మరియు ఉపసర్పంచ్ గారి సోదరులు మన ప్రియతమ నాయకులు రాష్ట్ర శిష్టకరణ సంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమా మహేశ్వరరావు గారు, పంచాయితి సెక్రటరి శ్రీ శ్రీనివాసరావుగారు, మాజీ యంపిటిసి శ్రీ సరియాపల్లి రాముగారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. విద్యార్థులకు స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్రలను గుర్తుచేసి స్ఫూర్తిని నింపారు. వారికి బహుమతులందజేశారు. తల్లిదండ్రులకు, గ్రామానికి మంచిపేరుతీసుకురావాలని హితవు పలికారు..




## కార్యవర్గాన్ని ప్రకటించిన యెండాడ సంఘం

75 స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా, నూతనంగా ఏర్పడిన శిష్ట కరణ సేవా సంఘం కార్యవర్గ సభ్యుల పేర్లను ప్రకటన చేశారు.

**ఎగ్జిక్యూటివ్ బాడీ**

శ్రీ. డి.వి. రమణ గారు, ప్రెసిడెంట్

శ్రీ కె శంకర రావు గారు, ఆర్గనైజింగ్ సెక్రటరీ

శ్రీ బి కె శేఖర్ గారు (శేఖర్ మాస్టర్), ట్రెజరర్

శ్రీ ఎన్ రవి కుమార్ పట్నాయక్ గారు, వైస్ ప్రెసిడెంట్

శ్రీ జి శ్రీనివాసరావు గారు, జాయింట్ సెక్రెటరీ

**ఎగ్జిక్యూటివ్ మెంబర్స్**

శ్రీ పి ఎన్ వి సారధి గారు

శ్రీ వి వి పట్నాయక్ గారు

శ్రీ పి వి రమణ గారు

శ్రీ UN పట్నాయక్ గారు

శ్రీ బి జగన్నాధ రావు గారు



నూతనంగా ఏర్పడిన శిష్ట కరణ సేవా సంఘం కమిటీ సభ్యులందరికీ మధురవాడ ఫ్యామిలీ సభ్యులు అభినందనలు తెలియపరిచారు.

**సంఘ వివరాలు:**

శిష్టకరణ సేవా సంఘం (ఎస్ కె - సేవ), రిజిస్ట్రేషన్ నెంబర్ : 272/2021, డోర్ నెంబరు: 1-30/9, శ్రీ వరహగిరి నగర్ కాలనీ, యెండాడా, విశాఖపట్నం. పిన్ కోడ్: 530041.

# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్

## శ్రీ తల్లోజు ఆచారి గారు ముఖ్యఅతిథిగా విజయనగరంలో మహాసభ

బిసి జాయింట్ యాక్షన్ కమిటి ఆధ్వర్యంలో నేడు 31-8-2021 నాడు విజయనగరంలో జరిగిన మహాసభ సాయంత్రం నాలుగుగంటలు ఆలస్యంగా 7గం.లకు ప్రారంభమైనది. దీనికి ముఖ్యఅతిథిగా గౌరవ యన్ సి బి సి సభ్యులు శ్రీ తల్లోజు ఆచారి గారు హాజరయినారు.వివిధ బిసిసంఘాలనాయకులు , సభ్యులు పెద్ద ఎత్తున హాజరయిన ఈ సభకు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణసాధనసమితి కన్వీనరు మురహరిరావు సింహగిరిపట్నాయక్ గారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రసంఘం అధ్యక్షులు పోలుమహంతి ఉమామహేశ్వరరావుగారు, మహిళానాయకురాలు కూరాడపావనిగారు, శ్రీకాకుళం పట్టణసంఘం నాయకులు డబ్బీరు శ్రీనివాస్ గారు, విజయనగరం జిల్లానుండి శిష్టకరణం సంఘం నాయకులు ,స్థానిక శిష్టకరణ సభ్యులు తదితరులు హాజరయినారు.మన సంఘాలతరపున ముఖ్యఅతిథి శ్రీ తల్లోజు ఆచారిగారిని ఘనంగా సన్మానించారు.మన నాయకులు శిష్టకరణాలను ఓబిసిలో చేర్చడానికి సిఫార్సు చేయవలసినదిగా వినతిపత్రంను శ్రీ తల్లోజు ఆచారిగారికి అందజేశారు.దానిపై వారు సానుకూలంగా స్పందించారు








## ఓబీసీసాధనప్రయత్నాలలో కృష్ణాజిల్లా శిష్టకరణసంఘం

విజయవాడలో ఈరోజు 11-8-2021 నాడు అధికారిక కార్యక్రమాల సందర్భంగా విచ్చేసిన గౌరవ నేషనల్ బీసీ కమిషన్ , వైస్ చైర్మన్ శ్రీ లోకేష్ కుమార్ ప్రజాపతి గారు, దక్షిణాదిరాష్ట్రాల ప్రతినిధి మరియు గౌరవ యన్ సి బి సి సభ్యులు శ్రీ తల్లోజు ఆచారి గారు మరియు భారతీయ జనతా పార్టీ సంఘటన మంత్రి శ్రీ మధుకర్ జివారి గార్ల తో వెన్నంటి ఉండి విజయవాడ కనకదుర్గమ్మవారి దర్శనం జరిపించి తదుపరి విజయవాడ హోటల్ ఐలాపురం లో వివిధ బీసీ నాయకులతో విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేయడంలో చురుకుగా పాలుపంచుకున్న మన కృష్ణాజిల్లాశిష్టకరణసంఘం ప్రధానకార్యదర్శి మరియు ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం ప్రథమ ఉపాధ్యక్షులు అయిన శ్రీ బలివాడ శివకుమార్ పట్నాయక్ గారు. వీరి కి ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం తరపున హృదయపూర్వక అభినందనలుతెలియజేసుకుంటున్నాము.

మీ కృష్ణాజిల్లాశిష్టకరణసంఘం నాయకులు, సభ్యులబృందం చురుకుగా ఓబీసీ సాధనలో పాల్గొంటున్నందుకు మా కృతజ్ఞతలు మరియు అభినందనలు.. రాష్ట్రమంత్రివర్యులతో, సంబంధిత అధికారులతో అహర్నిశమూ సంబంధాలు కలిగిఉండి మీరంతా ఓబిసి సాధించగలందులకు మా ఆకాంక్ష మరియు అభిలాష. తప్పక విజయం సాధిస్తారని కోరుకుంటున్నాము.



# సౌభ్రాతృత్వ పుట —రాజాం

## ఆనందయ్య మందు విశేష స్పందన

రాజాం శిష్ట కరణ వెల్ఫేర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆనందయ్య కరోనా మందు పంపిణీకి విశేష స్పందన లభించింది. రాజాం ప్రాంతంలో నివసించే కుటుంబ సభ్యులతో పాటు రేగిడి, వంగర, సంతకవిటి, జి. సిగడాం, బలిజిపేట మండలాలనుంచి మన కుటుంబీకులు వచ్చి కరోనా మందును తీసుకెళ్లారు. యువజన సభ్యుల సహకారంతో నిర్వహించే ఈ కార్యక్రమంలో సంఘ శాశ్విత కన్వీనర్ శ్రీ పక్కి అప్పలదాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ గౌర అధ్యక్షులు వాండ్రంగి నాగభూషణరావు, అధ్యక్షులు వి. శశిభూషన్, కార్యదర్శి లోచర్ల గణపతి, కోశాధికారి పక్కి రమేష్ పట్నాయక్, యువజన విభాగం అధ్యక్షులు వి. నాగేంద్ర రావు,, మహిళా విభాగ అధ్యక్షరాలు శ్రీమతి పక్కి హేమలత, యువజన విభాగ సభ్యులు ఉరిటీ రజని కాంత్, బలివాడ నాగేశ్వరరావున, స్కౌట్ అండ్ గైడ్స్ లీడర్లు గ్రంధి రవి, వాకచర్ల రాజ, AP శ్రీను తదితరులు పాల్గొన్నారు.

*పంపినవారు—బెహెరా సంతోషకుమార్*



## తెలుగు వెలుగు, బాలకథానిలయం ప్రశంసాపత్రాలు

డెబ్బదైదేండ్ల స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలలో భాగంగా కొత్తవలస ఎంపియుపి పాఠశాలలో పలు కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రధానోపాధ్యాయులు కుదమ తిరుమలరావు సమన్వయంతో "స్వాతంత్ర్య జెండా- బాలల మదినిండా" అను బాలల మినీ సంకలనాన్ని విడుదల చేసారు. ఉపాధ్యాయులు కె.తిరుమలరావు, బి.వెంకటలక్ష్మి, డి.పద్మశ్రీ, వి.దాలయ్య, బి.నాగేశ్వరరావు, ఎన్.టి.సురేష్ కుమార్, టి.గిరిజా కుమారి, ఎం.విజయలక్ష్మిల పర్యవేక్షణలో వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, కవితలపోటీలు జరిగాయి.

తెలుగు వెలుగు సాహిత్య వేదిక అధ్యక్షులు పి.రవి శేఖర సత్యనారాయణ మూర్తి, బాలకథానిలయం అధ్యక్షులు బి. ఉమామహేశ్వరరావు లు వీరి ప్రతిభను ప్రోత్సహిస్తూ ప్రశంసాపత్రాలు పంపారు. పి ఆర్ ఎస్ ఎస్ ఎన్ మూర్తి, బి. ఉమామహేశ్వరరావు లకు ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

స్థానిక సచివాలయం కార్యదర్శి చీడి శ్రీనివాసరావు, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ ఉంగటి తవిటి నాయుడు, సభ్యులు శిమ్మ జగన్నాథం, గుండ అసిరినాయుడు, బగ్గు హరనాథరావు, మహిళా మండలి సభ్యులు ఇందుమతి, పావని, బాలబడి వాలంటీర్ నరసమ్మల చేతులమీదుగా ప్రశంసాపత్రాల బహూకరణ జరిగింది.

ప్రశంసాపత్రాలు స్వీకరించిన బాలబాలికలంతా రెట్టింపు ఉత్సాహంతో మరింతగా కృషి చేసి, గుణాత్మకమైన ప్రతిభ పాటవాలను సముపార్జించు కుంటామని అన్నారు.



## తిరుమలరావుకి కేంద్ర ప్రభుత్వ ప్రశంసాపత్రం

రాజాం నగర పంచాయతీ పరిధిలో గల కొత్తవలస యుపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుదమ తిరుమలరావు జాతీయ గీతం ఆలపించగా , కేంద్ర ప్రభుత్వ ప్రశంసాపత్రం లభించింది.

భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జరిపిన ఈ ప్రక్రియలో తిరుమలరావు, జాతీయ గీతం నిబంధనలకు అనుగుణంగా పాడటంతో ఈ పత్రాన్ని సాధించారు.

ఆజాదీకి అమృతోత్సవ్ పేరుతో వజ్రోత్సవాలలో భాగంగా భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖవారు రూపొందించిన అంతర్జాల ప్రక్రియలో తిరుమలరావు పాల్గొన్నారు.

జనగణమన అధినాయక జయహే భారత భాగ్య విధాత అంటూ వారు రూపొందించిన బాణీకి సరిపోవునట్లు, నిర్ణీత సమయంలోనే పాడడంతో, ఆయన ఆన్ లైన్ ద్వారా ప్రశంసాపత్రం అందుకున్నారు.

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత తిరుమలరావు, ఈ ప్రశంసాపత్రం పొందుట పట్ల రాజాం రచయితల వేదిక కన్వీనర్ గార రంగనాథం తదితరులు హర్షం వ్యక్తం చేసారు.



## సహస్ర సాహితీ సప్తాహన తిరుమలరావుకు పిలుపు

తెలుగు భాష, సాహితీ సేవా సంస్థ 'సేవ' ఆధ్వర్యంలో నిర్వహించనున్న తెలుగు భాషా వారోత్సవాలలో కవితను వినిపించాలంటూ రాజాం రచయితల వేదిక సభ్యులు కుదమ తిరుమలరావుకు పిలుపు వచ్చింది.

శాసనసభ మాజీ డెప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్, సేవ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల సుబ్బానాయుడులు వందగంటల కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరణ చేసినట్లు తిరుమలరావు తెలిపారు. భారత ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడుచే ఈనెల 23న కార్యక్రమం ప్రారంభించనున్నట్లు, అదేరోజు'దశదిశలా నిర్భయంగా...' అనే శీర్షిక తో తన కవితను వినిపించనున్నట్లు తిరుమలరావు తెలిపారు.

ప్రముఖ కవి ఆకుల మల్లేశ్వరరావు అతిథిగా పాల్గొననున్న తమ వేదికకు మల్లికార్జున పండితారాధ్యుడు సాహితీ వేదికగా నామకరణం చేయగా, ప్రముఖ కవి పెద్ది భరత్ సమన్వయాన తన


సినారె సాహిత్య సర్వస్వం
మానేరు రచయితల సంఘం
రాజన్న సిరిసిల్ల జిల్లా రచయితల సంక్షేమ సంఘం
మారసం
రాఖీ కవితోత్సవం-2021
ప్రశంసా పత్రం
శ్రీ. శ్రీమతి, డా. కుదమ తిరుమలరావు, గారు
మారసం నిర్వహించిన రాఖీ (రక్షా బంధన్) కవితోత్సవం అంతర్జాల కవితోత్సవంలో పాల్గొని విజయవంతం చేసిన సందర్భంగా అభినందిస్తూ అందించిన కవితోత్సవ ప్రశంసా పత్రం.
22 ఆగస్టు, 2021, ఆదివారం, మానేరు తీరం, సిరిసిల్ల
మానేరు మాకళ్ళకు ముత్యాల పేరు - డా. సినారె
జ్ఞానపీఠ్ పురస్కార గ్రహీత డా. సి. నారాయణ రెడ్డి గారవ ముఖ్య సలహాదారులు
డా. పత్తిపాక మోహన్ వ్యవస్థాపకులు
డా. నలిమెల భాస్కర్ అధ్యక్షులు
గరిపల్లి అశోక్ కార్య నిర్వాహక అధ్యక్షుడు
ఎలగొండ రవి ప్రధాన కార్యదర్శి
జిందం అశోక్ నిర్వాహక కార్యదర్శి

కవితాపఠన అవకాశమీయుట పట్ల తిరుమలరావు కృతజ్ఞతలు తెలిపారు.

అంతర్జాల సహస్రకవుల వారోత్సవాలలో తిరుమలరావుకు ఆహ్వానం పట్ల రాజాం రచయితల వేదిక కన్వీనర్ గార రంగనాథం తదితరులు హర్షం వ్యక్తం చేసారు.

## సౌభ్రాతృత్వ పుట —ఒడిశా

### ఈ మాసం ధ్రువ తార

శ్రీమతి దీప్తి పట్నాయక్ గారు అంబేద్కర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్, విశాఖపట్నం నుండి ఎంబీఏ పూర్తి చేశారు. బోధనను వృత్తిగా అన్వేషించడానికి ముందు ఆమె డెలాయిట్‌లో పనిచేశారు. ఆమె సరస్వత్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ మరియు విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ & మేనేజ్‌మెంట్‌లో 8 సంవత్సరాలు ఫైనాన్స్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహించారు. ఆమెకు ఉన్న టీచింగ్ ఆసక్తిలో ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, ఫైనాన్షియల్ మార్కెట్లు, సెక్యూరిటీ అనాలిసిస్ మరియు పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ & డెరివేటివ్ ఉన్నాయి. ఆమె వివిధ సెమినార్లు మరియు సమావేశాలలో పాల్గొన్నారు. ఆమె సంస్థ స్థాయిలో అనేక కార్యక్రమాలను సమన్వయం చేసింది. ఆమె ప్రస్తుతం ఫైనాన్స్‌లో పీహెచ్‌డీ చేస్తోంది. భువనేశ్వర్ IIMT లో ఫ్యాకల్టీగా ఉన్న ఆమె ఇంటర్‌సైన్స్ మేనేజ్‌మెంట్ రివ్యూ మరియు ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ అనే 2 జర్నల్స్‌కు మేనేజర్ ఎడిటర్‌గా ఉన్నారు.



SISTAKARAN ASSOCIATION, Bhubaneswar Odisha

STAR OF THE MONTH

## సౌభ్రాతృత్వ పుట —ఛత్తీస్గఢ్

### కపిలాస్వరానందగిరిస్వామి చే మత్స్యనారాయణస్వామి దేవాలయ ప్రారంభోత్సవం

శ్రీ కపిలాస్వరానందగిరిస్వామి, బగులముకి పీఠం, రాయపూర్ అధ్వర్యంలో ఎంత వైభవమగ మత్స్య నారాయణస్వామి వారి దేవాలయ ప్రారంభోత్సవ మహోస్థవం.

21.08.21 వ తేదీన పశ్చిమగోదావరి జిల్లా పేరుపాలెం సముద్ర తీరప్రాంతం లో మత్స్య నారాయణ స్వామి వారి దేవస్థానము లో దశావతారాలు మరియు అష్ట లక్ష్మి దేవి ల విగ్రహాలు, ధ్వజస్థంబం ప్రతిష్ట కార్యక్రమ దృశ్యాలు.







## సౌభ్రాతృత్వ పుట —పశ్చిమ బెంగాల్

### బాలాజీ మందిర ప్రాంగణం లో వర లక్ష్మీ పూజ వ్రతం (కుంకుం పూజ)

ఖరగ్‌పూర్, శిష్టకరణ అసోసియేషన్, ఇది ఖరగ్‌పూర్‌లో ఒక శతాబ్దం నాటి అసోసియేషన్, వివిధ కళ మరియు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా తన సమాజ ప్రజలకు ప్రశంసనీయమైన సేవ చేస్తోంది.

సామాజిక సేవ చేయడంతో పాటు వ్యాసం, డ్రాయింగ్ మరియు వంట పోటీలు కూడా నిర్వహిస్తారు.

ఈ మధ్య పాత సెటిల్‌మెంట్ ఖరగ్‌పూర్ బాలాజీ మందిర ప్రాంగణం లో వర లక్ష్మీ పూజ వ్రతం (కుంకుం పూజ) నిర్వహించబడింది.

ఈ కార్యక్రమంలో చాలా శిష్టకరణ మంది కమ్యూనిటీ ప్రజలు, ముఖ్యంగా మహిళలు, పాల్గొనగా, ఇటీవలి కాలంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలలో ఒకటిగా నిలిచింది.




### సామూహిక వడుగు కార్యక్రమ వేడుకలు

శిష్టకరణ అసోసియేషన్, ఖరగపూర్ వారి ద్వారా సామూహిక వడుగు కార్యక్రమ వేడుకలు, ఖరగ్‌పూర్ పాత సెటిల్‌మెంట్ బాలాజీ మందిర్‌లో నిర్వహించారు.

బంధుమిత్రుల సమక్షాన రాఖీ పౌర్ణమి రోజున జాంధాల పౌర్ణమి సందర్భముగా ఖరగ్‌పూర్, మాలాంచా, బాలాజీ టెంపుల్ కాంప్లెక్స్‌లో సంప్రదాయాలు మరియు ఆచారాల ప్రకారం సుమారు 10 మంది అబ్బాయిల ఉచిత వడుగు వేడుకలను అసోసియేషన్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజలందరూ వారినీ ఆశీర్వదించారు.



## సౌభ్రాతృత్వ పుట —ఎ.ఐ.పి.ఎస్.కె.ఎ

# AIPSKA యొక్క కార్యకలాపాల పయనం ... సంక్షిప్తంగా

AIPSKA దాని అనుభవజ్ఞులైన అంతర్ దృష్టి గల నాయకుల నాయకత్వం అభివృద్ధి చెందింది. చాలా సులువుగా ఇది కేవలం 10 నెలల్లో 'ప్రపంచం నలుమూలల నుండి సమాజంలోని ప్రజలను ఏకం చేయడమైలురాయిని చేరుకుంది! ఇది నిజంగా అభినందనీయం. చాలామందికి, ఈ మానవ కారకం గుర్తించబడలేదు. మనలో చాలా మంది ఈవెంట్ లేదా వాట్సాప్ గ్రూప్‌లో ఉన్న వ్యక్తుల సంఖ్యను మాత్రమే లెక్కిస్తారు, కాని వాస్తవానికి ఎంత మంది వ్యక్తులు ఒకరితో ఒకరు కనెక్ట్ అవుతారనేది గమనించబడదు! వాట్సాప్ సమూహాలలో బహిరంగ స్వాగతం, ఒకరినొకరు మరియు వారి ప్రతిభను తెలుసుకోవడం, చాలా మంది జీవితాలను సంతోషంగా కనెక్ట్ చేసింది. కోవిడ్ 19 మహమ్మారి సమయంలో మా సృజనాత్మక వ్యక్తుల తమ ఖాళీ సమయాన్ని AIPSKA సృజనాత్మకంగా నేర్చుకుంది, వారి సృజనాత్మక ప్రతిభను అన్వేషించడానికి వేదికలను సృష్టించింది. అలాగే, సాంస్కృతిక విలువలు, సంప్రదాయాలు, భాష పై పట్టు, పండుగలు, జ్ఞానం మరియు పదును బలోపేతం చేయడంలో వారి దృష్టిలో స్పష్టతని మేము గమనించాము. చివరగా, ఇప్పుడు మాకు భారీ విస్తరించిన మరియు విస్తరించిన కుటుంబం ఉంది మరియు ఇంకా చాలా మంది కుటుంబంలో చేరాలని కోరుకుంటున్నారు.

AIPSKA తన వివిధ కార్యకలాపాల ద్వారా తన కార్యకలాపాలను ధర్మబద్ధంగా విస్తరించింది. వారు నిర్దిష్ట ఆసక్తులు, జూమ్ సమావేశాల ద్వారా వివిధ వర్చువల్ ఈవెంట్‌లకు సంబంధించిన విభిన్న వాట్సాప్ గ్రూపులను సృష్టించారు!

ఆల్ ఇండియా ప్రవాసాంధ్ర SKA- మొత్తం శిష్ట కరణం కమ్యూనిటీ యొక్క చాలా సాధారణ పోస్ట్‌లు, వార్తలు మరియు షేర్ల కోసం ఒక WhatsApp గ్రూప్.

వర్చువల్ ఈవెంట్‌లు- ఆసక్తులు & వినోదం యొక్క వివిధ అంశాలపై పాల్గొనడానికి ఇది వర్చువల్ జూమ్ సమావేశాల ద్వారా ఈవెంట్ ప్లాట్‌ఫారమ్‌లను సృష్టించింది. ఇది 10 నెలల కంటే తక్కువ సమయంలో చాలా మంది కమ్యూనిటీ సభ్యులను ప్రోత్సహించి మరియు కనెక్ట్ చేసి 8 కి పైగా ప్రోగ్రామ్‌ల రికార్డును సృష్టించింది. వినూత్న నైపుణ్యాలు అన్వేషించబడ్డాయి. సంగీతం, నృత్యం, క్విజ్, పండుగ వేడుకలు, ఆచారాల గురించి తెలుసుకోవడం & మరెన్నో.

AIPSKA కళాతోరణం- ప్రతిభను వెలికితీసేందుకు ఒక WhatsApp గ్రూప్. సభ్యులు తమ మ్యూజిక్ వీడియోలు, మ్యూజిక్ యొక్క యూట్యూబ్ లింక్‌లు, వారి మ్యూజిక్ రికార్డింగ్‌లకు స్మూల్ & స్టార్ మేకర్‌లో ప్రతిరోజు హాయిగా పంచుకుంటారు. వివిధ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా పాల్గొనే కమ్యూనిటీలోని గాయకుల భారీ సంఖ్యలను జాబితా చేసే పత్రాన్ని రూపొందించడంలో కూడా ఈ గ్రూప్ సహాయపడింది.

శిష్ట వెలుగు- ది వాయిస్ ఆఫ్ శిష్ట కరణం- AIPSKA యొక్క న్యూస్‌లెటర్. మా సంఘం వార్తలు ఇందులో కవర్ చేయబడతాయి. ఇప్పటివరకు 3 ఎడిషన్‌లు జనవరి 2021, జులై 2021 & ఆగస్టు 2021 లో విడుదలయ్యాయి.

AIPSKA సాహిత్య వేదిక- మన కమ్యూనిటీలోని ప్రతిభావంతులైన రచయితలు మరియు కవులను అన్వేషించడానికి ఒక WhatsApp గ్రూప్. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ రచనా నైపుణ్యాలను అన్వేషించడానికి, భాషా ప్రాముఖ్యతను వ్యాప్తి చేయడానికి ఈ ప్లాట్‌ఫారమ్ అద్భుతమైన వేదికను సృష్టించింది. ఇది రోజువారీ సృజనాత్మకంగా సమూహంలో పాల్గొనడం ద్వారా స్థానిక భాషపై వారి ఆదేశాన్ని మెరుగుపరుస్తుంది.

AIPSKA విజ్ఞాన వేదిక- నాలెడ్జ్ షేర్లు, బ్రెయిన్ గేమ్స్, క్విజ్‌లు & పజిల్స్ కోసం ఒక వాట్సాప్ గ్రూప్. అద్భుతమైన జట్టు చాలా మంది పిల్లలను మరియు ఆసక్తి ఉన్న వ్యక్తులను వారి మెదడులను గట్టి పోటీతో పదును పెట్టడానికి ఏర్పడింది. ప్రస్తుత తరం పిల్లలు సాధారణంగా వారి స్వంత పాఠశాల కార్యకలాపాలు లేదా వ్యక్తిగతంగా నిర్దిష్ట కార్యకలాపాలలో బిజీగా ఉన్నప్పుడు, ఇది పిల్లలు సమాజంలో కలిసిపోవడానికి & పోటీపడటానికి ఒక గదిని ఇచ్చింది.

వ్యక్తిగతంగా, AIPSKA నాయకుల నిరంతర ప్రోత్సాహానికి నేను ఎల్లప్పుడూ కృతజ్ఞతలు తెలుపుతున్నాను. సుదీర్ఘ విరామం తర్వాత AIPSKA ద్వారా నా 'తొలిసారి' అన్నీ సృష్టించబడ్డాయి, అది పాడటం లేదా నృత్యం చేయడం లేదా జూమ్ ఈవెంట్ హోస్ట్ చేయడం లేదా ఈవెంట్ నివేదికలు రాయడం , పోస్ట్‌లు సృష్టించడం. 😊 ఎడిటింగ్ లేదా టీమ్ వర్క్. నేను ఎల్లప్పుడూ AIPSKA తో మరింత నేర్చుకోవాలని మరియు అన్వేషించాలని కోరుకుంటున్నాను!

ప్రపంచవ్యాప్తంగా ఉన్న చాలా మంది సభ్యులు తమ కార్యకలాపాలలో పాల్గొనాలని, వారి అత్యుత్తమ సామర్థ్యాలను అన్వేషించాలని మరియు వారి వెంచర్లలో తమ మద్దతును కూడా విస్తరించాలని నేను కోరుకుంటున్నాను!

*శుభాకాంక్షలు,*

*వందన ఆదివిష్ణువు*

## సాహిత్య వేదిక

AIPSKA సాహిత్య వేదిక- మన కమ్యూనిటీలోని ప్రతిభావంతులైన రచయితలు మరియు కవులను అన్వేషించడానికి ఒక గ్రూప్. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ రచనా నైపుణ్యాలను అన్వేషించడానికి, భాషా ప్రాముఖ్యతను వ్యాప్తి చేయడానికి ఈ ప్లాట్‌ఫారమ్ అద్భుతమైన వేదికను సృష్టించింది. ఇది రోజువారీ సృజనాత్మకంగా సమూహంలో పాల్గొనడం ద్వారా స్థానిక భాషపై వారి ఆదేశాన్ని మెరుగుపరుస్తుంది.

స్వతంత్ర దినోత్సవం సందర్భముగా శ్రీ వాడడ ఉమామహేశ్వరరావు గారు, శ్రీ హరిమోహం పాత్రో గారు కవితలు ఆహ్వానించారు. 24 మంది కవులకు స్వతంత్ర దినోత్సవం రోజు ప్రశంసా పత్రాలు వాట్సాప్ గ్రూప్ ద్వారా అందచేశారు వారికి ధన్యవాదములు. మరియు

వ్యాకృర్థం-వరమా? శాపమా? అనే శీర్షిక మీద కవితలు ఆహ్వానించారు. పంపినవారికి ప్రశంసపత్రాలు అందచేయడం జరుగును.

### సాహిత్యవేదిక పై అభినందన కవిత

అంగరంగ
వైభవంగా
ఆప్యాయంగా
అనురాగంగా
ఢిల్లీకేంద్రంగా
సత్యనారాయణుని
సాక్ష్యంగా
చంద్రుడు
తోడుండంగా
బలివాడవారు
ఆనందంగా
కరకవలసగారు

ఆప్యాయంగా
శ్రవణ్ గారి
హోలీరంగేళీ
రంగరంగంగా
గరంగరంగా
సరదాగా ఆడంగా
అందరూ చూడంగా
కేళీవిలాసాలతో
అపురూపంగా
హద్దులు మీరకుండంగా
ఆవేశాలు పొందకుండంగా
సరదాగా పదిలంగా

వాడాడ వారుపది
మంచి మాటలాడంగా
జనులందరూ
మెచ్చంగా
ప్రవాసాంధ్రుల
పదకేళీ ప్రాభవం
పదికాలాలపాటు
ఉండాలి చల్లంగా
సదాశివుని వారి
మాటగా చెప్పంగా..

*- సదాశివుని లక్ష్మణ రావు*

## విజ్ఞాన వేదిక

AIPSKA రూపొందించిన అత్యుత్తమ వాట్సాప్ వేదిక 'విజ్ఞాన వేదిక'. ఇంత ఆసక్తికరంగా రూపొందించి మరియు ప్రతిరోజు ఉత్సాహంగా నిర్వహిస్తున్న సమూహ సభ్యులకు హ్యాట్సాఫ్! హృదయపూర్వక, నిరంతర ప్రయత్నాలు ప్రశ్నలు, పజిల్స్, అద్భుతాలు, రోజు విజేతలను ప్రకటించడం భారీ అంకితభావం చూపుతుంది.

గొప్ప అనుభవం ఉన్న వేదిక!

— అన్ని వయసుల వారిని కవర్ చేస్తుంది
— జ్ఞానాన్ని పొందండి & జ్ఞానాన్ని ఇవ్వండి
— బ్రెయిన్ స్టోర్మింగ్ పజిల్స్ & ఆసక్తికరమైన క్విజ్‌లు
— విశాలమైన విషయాలు, చరిత్ర, సైన్స్, భూగోళశాస్త్రం,

ఆకాశమే హద్దు.......!

చాలా మంది పిల్లలు మరియు కుటుంబ సభ్యులు ఈ ప్రత్యేక సమూహంలో భాగం కావాలని హృదయపూర్వక స్వాగతం తెలుపుతూ మొత్తం సమాజం కోసం సృష్టించబడింది! కాబట్టి రండి, మీ సాక్స్ తీసి రేసులో గెలవండి! మా భాగస్వామ్యం AIPSKA కి అనేక మూలాలను మరియు సమాజం కోసం అన్వేషించడానికి ఒక ప్రేరణగా ఉంటుంది!

## కళాతోరణం - వేదిక

AIPSKA కళాతోరణం అనేది చాలా కాలం క్రితం సృష్టించ బడిన, ప్రతిభను బయటకు తీసుకువచ్చే ఒక వాట్సాప్ గ్రూప్. సభ్యులు సులభంగా గ్రూప్‌లో చేరారు మరియు వారి మ్యూజిక్ వీడియోలు, మ్యూజిక్ యొక్క యూట్యూబ్ లింక్‌లు, వారి మ్యూజిక్ రికార్డింగ్‌లను స్మూల్ & స్టార్ మేకర్‌లో రోజు షేర్ చేయడం ఆనందభరితం. ఈ గ్రూప్ వివిధ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా పాల్గొంటున్న కమ్యూనిటీలోని గాయకుల భారీ సంఖ్యలను జాబితా చేయడానికి సంక్షిప్త పత్రాన్ని రూపొందించడంలో సహాయపడింది మరియు జాబితా దాని మొదటి న్యూస్‌లెటర్ శిష్ట వెలుగులో కూడా ప్రచురించబడింది. ఇటీవల ఈ గ్రూప్ కోసం ఒక కొత్త గ్రూప్ ఐకాన్, ఒక లోగో రూపొందించబడింది మరియు 'కళాతోరణం వేదిక' గా పేరు మార్చబడింది.

# సౌభ్రాతృత్వ పుట — శిష్టకరణం యువత

## సాహితీ పరంపర బహుమతి ప్రధానోత్సవం

శిష్టకరణం యువత వెల్ఫేర్ సొసైటీ, ఆంధ్ర ప్రదేశ్. పేరున ఏర్పాటై సంవత్సరం అయినందున వార్షికోత్సవం లో భాగంగా, ఆగస్ట్ 15 స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర నలుమూలల లో ఉన్న విద్యార్థిని, విద్యార్థులకు మహిళలకు ఆన్లైన్ లోనే వివిధ సాంస్కృతిక, సాహిత్య పోటీలు నిర్వహించాయి.

దాదాపు 750 మంది విద్యార్థులు మరియు మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని, తాము వేసిన డ్రాయింగ్ లను, క్రాఫ్ట్ వర్క్ ను మెహందీ డిజైన్, సాంప్రదాయ వస్త్ర అలంకరణ, వంటా-వార్పు, ఫ్యాన్సీ డ్రస్, పాటలు మరియు నృత్యాలు మొదలైన పోటీలలో పాల్గొని తమ ఎంట్రీలను వాట్సప్ ద్వారా శిష్టకరణం యువత కమిటీకి అందజేశారు. దీనికి సాహితీ సాహిత్య పరంపర అని నామకరణం చేసి ఒక వారం రోజులు పాటు నిర్వహించారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతగా శ్రీ మానాపురం మహాలక్ష్మి గారు శ్రీ బలివాడ హరిబాబు గారు, శ్రీ శేఖర మంత్రి మోహన్ పట్నాయక్ గారు, శ్రీ బగ్గం సుధాకర్ గారు, శ్రీ సన్ మూర్తి గారు న్యాయనిర్ణేతలుగా ఉండి ఎటువంటి ప్రలోభాలు లేకుండా చక్కని జడ్జిమెంట్లు ఇచ్చారు.

అదేవిధంగా ఆగస్టు 20వ తేదీన జరిగిన వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ప్రతి శిష్టకరణం కుటుంబం తన ఇంట్లో నిర్వహించిన పూజ మండపాన్ని ఫోటో తీసి శిష్టకరణం బృందం కమిటీకి వాట్సాప్ చేశారు. అన్ని జిల్లాల నుండి మహిళలు ఉత్సాహంగా పాల్గొని పండుగ వాతావరణాన్ని కలిగించారు. అందులో ముగ్గురికి చీర మరియు గాజులు బహుమతిగా అందజేయడం జరిగింది.

అదేవిధంగా బహుమతి ప్రధానోత్సవం రోజు అనగా ఆగస్టు 22వ తేదీ అదృష్టవశాత్తు రాఖీ పండుగ. ఆరోజు రాఖీ పండుగ లో రాఖీలు కట్టుకున్న.. అన్నా చెల్లెలు, అక్కాతమ్ముళ్ల కు బహుమతి ప్రధానోత్సవం చేశారు.

ఈ సాహితీ పరంపర బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం ఆగస్టు 22వ తేదీ ఆదివారం సాయంత్రం నాలుగు గంటల నుండి7 గంటలవరకు ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ నగర డిప్యూటీ మేయర్ శ్రీ జియాని శ్రీధర్ గారు మరియు బెహరా విద్యాసంస్థల అధిపతి శ్రీ బెహరా విజయ చైతన్య గారు విచ్చేసి పిల్లలకు, మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రఘుపాత్రుని నాగరాజు పట్నాయక్ గారి శిక్షణలో అంతర్జాతీయ జానపద నాట్య లను ప్రపంచ నలుమూలల ప్రదర్శనలిచ్చిన హర్షిత టీనా మరియు ధరణి అనే చిన్నారులు బృందం అద్భుతమైన తమ నటనా కౌశలంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు.

ఈ కార్యక్రమం అనంతరం కుమారి హర్షిత టీనా కు మరియు ధరణికి డిప్యూటీ మేయర్ మరియు బెహరా విజయ చైతన్య గారి చేతుల మీదుగా సన్మానం చేసి ఆ శిష్టకరణం చిన్నారులకు బహుమతి అందజేశారు. గౌరవనీయులు బెహరా విజయ చైతన్య గారికి శిష్టకరణం యువత బృందం ఘనంగా సన్మానించింది.

ఈ కార్యక్రమంలో శిష్టకరణం యువత గౌరవ అధ్యక్షులు శ్రీ శ్రీ సదాశివుని రమా శంకర్ గారు, న్యాయసలహాదారు మానాపురం తిలక్ పట్నాయక్ గారు, శ్రీ సన్ మూర్తి గారు శ్రీ బలివాడ హరిబాబు గారు, శ్రీమతి కూరాడ పావని గారు, శ్రీమతి కుప్పిలి కీర్తి పట్నాయక్ గారు, శ్రీ రఘు పాత్రుని నాగరాజు పట్నాయక్ గారు, శ్రీ ఉరిటి సిద్ధార్థ పట్నాయక్, శ్రీ శేఖరమంత్రి సురేష్, శ్రీ బెహరా కాళీ ప్రసాద్, శ్రీ మానాపురం సురేంద్ర, విజయవాడ వాస్తవ్యులు శ్రీమతి కె సరిత పట్నాయక్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

ఈ కార్య క్రమాన్ని ఇంత వేడుకగా నిర్వహించిన శిష్టకరణం యువతను పలువురు అభినందించారు.






## శిష్టకరణాల ప్రతిభను కొనియాడిన డిప్యూటీ మేయర్



ప్రతిభకు కేరాఫ్ అడ్రస్ పట్నాయక్ లని మహా విశాఖ నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ పేర్కొన్నారు. విజిఎఫ్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన శిష్టకరణం యువత రాష్ట్ర స్థాయి పోటీలు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిరగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పూర్వం గ్రామాల ప్రగతికి కరణాలు అందించిన సేవలు ఎన్నడూ మరువలేమన్నారు. దేశవ్యాప్తంగా ప్రముఖుల వెనుక పట్నాయక్ ఉంటూ, ప్రణాళికలను రచిస్తున్నారని, వీరి ఆలోచనలు ఎన్నో ప్రగతి కార్యక్రమాలకు కారకాలు అవుతున్నాయని అన్నారు. శిష్టకరణాల జాతిని ఓబీసీ లోకి చేర్చేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. సభాధ్యక్షులు సదాశివుని పట్నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో శిష్టకరణాల పరిస్థితులను వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యువతను ఒక వేదిక మీది తెచ్చే విధంగా ప్రతిభావంతులను ప్రోత్సహించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన శిష్టకరణం యువత రాష్ట్ర వ్యవస్థాపకులు మానాపురం సురేష్ ను ముఖ్య అతిథిగా అభినందించారు.

## టీనా, ధరణీ లకు సత్కారం



విజిఎఫ్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన శిష్టకరణం యువత రాష్ట్ర స్థాయి పోటీలు బహుమతి ప్రధానోత్సవం సందర్భంగా విశాఖపట్నం నుంచి అంతర్జాతీయ నాట్య ప్రదర్శన లో పాల్గొంటున్న రఘుపాత్రుని హర్షిత టీనా, రఘుపాత్రుని ధరణీ ప్రియా పట్నాయక్ లను శ్రీధర్ సత్కరించారు.

## అవిలాల శ్రీధర్ గారికి లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు

అవిలాల శ్రీధర్ గారు చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి వల్లూరి ఫౌండేషన్ వారు హైదరాబాదులోని త్యాగరాయ గాన సభ నందు ఆయనకు స్వామి వివేకానంద లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు ప్రదానం చేశారు. మల్కాజ్గిరి మేజిస్ట్రేట్ మధుసూదన్ గారు, వల్లూరి ఫౌండేషన్ అధ్యక్షులు వి ఆర్ శ్రీనివాసులు గారు, మరియు జబర్దస్త్ ఆర్టిస్ట్ అప్పారావు గారి చేతుల మీద ఈ అవార్డు అందుకున్నారు.



# సౌభ్రాతృత్వ పుట —కలం స్నేహితులు

## అలరించిన ఆగస్టు కార్యక్రమాలు

ఆగస్టు నెల లో కలం స్నేహితులు —కళావేదిక వినూత్న కార్యక్రమాకు అందించారు..కలం స్నేహితులు గౌరవ సభ్యులు శ్రీ మానాపురం చంద్ర శేఖర్ గారు తన అవార్డ్ కవిత ను పోస్ట్ చేసారు.

ఆంధ్ర సాహిత్య అకాడెమీ' 2011లో నిర్వహించిన ' మూడు రాష్ట్రాల'.. " తెలుగు - హిందీ యువ రచయితల సదస్సు కోసం ప్రత్యేకంగా "గాయల్ బచపన్" శీర్షికతో హిందీ లోకి అనువదించిన కవిత "గాయపడ్డ బాల్యం")

మూల కవిత : మానాపురం రాజా చంద్రశేఖర్

హిందీ అనువాదం : ఆర్. శాంతసుందరి (ప్రసిద్ధ అనువాదకురాలు, కొడవటిగంటి కుటుంబ రావు గారి అమ్మాయి)

శ్రీ ఢిల్లీ శంకర్ పట్నాయక్ పక్కి గారి రక్షాబంధన్ కవిత కు వాగ్దేవి కళాపీఠం వారి ప్రశంసపత్రం ఇచ్చినందుకు ఇరువురి కి లేఖ తరుపున అభినందనలు.

రసవత్తరంగా కలం స్నేహితుల మాతృభాషా కవితోత్సవము.

మాతృభాషాదినోత్సవ సందర్భముగా 29 ఆగస్టు రోజు ,ఒకే రోజు కవితలు ,దత్తపది (తెలుగు,వెలుగు,పిడుగు,గిడుగు) కవితలు రచనల తో 40 శిష్టకరణ కవులు తమ తమ కవితల తో ఆహ్లాదకరంగా అలరించారు

కలం స్నేహితుల కు మాతృభాషా దినోత్సవ శుభాకాంక్షలు.

ఈ విశేషమైన రోజు ..మన కరణ సాహితీ ప్రియులకు ఒక శుభదినం.ఈ సందర్భముగా తెలుగు భాష ఔన్నత్యాన్ని చాటుతూ కవితల కార్యక్రమమునకు రచనలు పంపించిన వారికి పేరు పేరున ధన్యవాదాలు,అభినందనలు - *సంకలనం- జె వి చంద్రబాబు*

పదండి ముందుకు
పదండి వ్రాసుకు
పోదాం పోదాంపైపైకి
కళా కదంభం, కవిసమ్మేళనం
పద్యమంజరి పాటల పల్లకి
టీనేజ్ హంగామా,
చిత్రకవితలతో
చిత్రాలేఖనము,
దత్తపదులతో,
న్యస్తాక్షరితో నడిచేద్దాం
సాహిత్య శిఖరానసగర్వంగాను
కలంఖ్యాతిని నిలబెడదాం
నానీలు హైకూలుతోకలసి
నవనవలాడే నవ్యకథలతో
కలంస్నేహితులకళావేదికను
అగ్రస్థాయిలో నిలబెడదాం
అందరమొకటిగా పయనిద్దాం
చేయి చేయి కలిపి సాగుదాం
తెలుగు బాషాబిమానుల వేదిక
తెలుగు వెలుగులు ప్రకాశించగ
మనపాత్ర కొంతైన ఎంతైన గాని
కవితల పల్లకిలో
ఊరేగే కరణమా!
మన ఆయువు
అక్షరమే కదా!
మన పూర్వపు
వృత్తి దర్మం
విడపోని బంధం
అక్షర అనుబంధం
సరస్వతి కుటుంబం
పవిత్ర శిష్టకరణం

*- బలివాడ సత్యారావు*
*అడ్మిన్ బృందం*



రసవత్తరంగా కలం స్నేహితుల మాతృభాషా దినోత్సవం

గాజువాక, ఆగష్టు 30, ప్రభాతవార్త

మాతృభాషా దినోత్సవం సందర్భంగా కలం స్నేహితులు కళావేదిక తెలుగు భాష మీద కవితలు, రచనలుతో రసవత్తరంగా సాగింది. కవితలతో పాటు దత్తపది కార్యక్రమంలో తెలుగు, వెలుగు, పిడుగు అంటూ 45మంది కవులు తమ కవితలను విరిపించగా, 40మంది కవులు తమ కవితలు తెలుగు మాతృభాషా దినోత్సవం పై తెలుగు కవితలు అల్లారు. ఈ సందర్భంగా బలివాడ సత్యారావు మాట్లాడుతూ మన సమాజం మహోన్నత మైనది ఈ సమాజంలో ఎందరో మేధావులు గణితం తెలుగు భాష ఒక రంగం కాదు అన్ని రంగాలో మన వారు జ్ఞాన సంపన్నులై వెలుగొందుమన్నారు మన కలం స్నేహితులు కళావేదిక అతి కొద్ది మంది మాత్రమే పరిచయ భాగ్యానికి నోచుకోని వారి విలువలను ఎంతో కొంత తెలిసుకొనుమన్నామన్నారు. కార్యక్రమంలో కరకవలస గౌరీప్రసాద్, సదాశివుని లక్ష్మణ్‌రావు, కుప్పిలి భీమేశ్వరరావు, బలివాడ హరిబాబు, శేఖర్‌మంత్రి ప్రభాకర్‌రావు, జున్నుమహంతి, వెంకట చంద్రబాబు పాల్గొన్నారు.




## చిత్ర కవితలు

ఆగస్ట్ నెల లో చిత్రకవిత ప్రతి బుధవారం ఒక ప్రత్యేక చిత్రము తో తమ్ ప్రత్యేకత చాటుకుంది... తామరాకు మిందువులతో మొదలై,సహజీవనము భూతదయ,సూర్యుని తో శ్రామికజీవన సౌందర్యం తో ఏరువాక లో మాతృమూర్తి కష్టం చిత్రాలకి లో సుమారు 35—40 శిష్టకరణ కవులు ఎంతో ఆహ్లాదకరంగా కవితలు అల్లారు..చిత్రకవిత నిర్వకలు అడ్మిన్ గౌరిప్రసాద్ కరకవలస గారు పేరు, పేరు న ధన్యవాదాలు తెలిపారు.









## బెలగాం రచనలను ప్రచురించిన ఈనాడు

జాతీయ తెలుగు దినపత్రిక ఈనాడు శ్రీ బెలగాం భీమేశ్వరరావు గారి రెండు ప్రత్యేక సాహిత్య రచనలను ప్రచురించింది, ఒకటి ఒక పద్యం, మరొకటి ఒక చిన్న కథ.



స్వాతంత్ర్య పరిమళం!

కథ

అనగనగా ఒక అడవి. దాన్ని మృగరాజు కఠిన నిబంధనలతో పాలిస్తుంది. ఒక రోజు మృగరాజు దగ్గరకు అడవి జంతువులన్నీ వెళ్లాయి. 'ఎన్నాళ్ల నుంచో మా గుండెల్లో ఓ కోరిక గూడు కట్టుకుని ఉంది. ఆ కోరిక మీరు తీర్చాలి' అని మృగరాజును అడిగాయి. సింహం నివ్వెర పోయింది. అంతలోనే తేరుకుని 'తప్పక తీరుస్తాను. రాజుగా అది నా బాధ్యత' అంది మృగరాజు. మనసులో మాత్రం ఇవి ఏ గొంతెమ్మ కోరిక కోరతాయో అని కాస్త సందేహించింది.

అక్కడ జంతువుల్లో ఉన్న ఏనుగు 'మృగరాజా! మా కోరిక నెరవేర్చలేనిది కాదు. మీరనుకుంటే అదేమంత కష్టమైంది కూడా కాదు. పదిరోజులు మీరీ అడవిలో ఉండొద్దు. మీ పరివారమైన పులులు, తోడేళ్లు, నక్కలను కూడా మీతో తీసుకు వెళ్లాలి. ఆ పది రోజులు స్వేచ్ఛగా మాకు నచ్చిన రీతిలో బతకాలని మాకు ఉంది. స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అనుభవించాలని మా కోరిక' అని విన్నవించుకున్నాయి.

మృగరాజు పరివారం గతుక్కుమంది. సింహాన్ని ఆపడానికి చూశాయి. మృగరాజు వాటికి అవకాశం ఇవ్వకుండా ఎదురుగా ఉన్న జంతువులతో 'స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు పదునైన కత్తిలాంటివి. సద్వినియోగం చేసుకుంటే పర్వాలేదు. అలా కాకపోతే బతుకులు గల్లంతవుతాయి. సరే, మీరు కోరారు కాబట్టి, ఆ కోరిక తీర్చుతాను' అని వెంటనే తన పరివారంతో అడవి పక్కనే ఉన్న లోయలోకి వెళ్లిపోయింది.

ఇక అడవిలోని జంతువులకు పండగే పండగ! ఆనందంతో ఉక్కిరిబిక్కిరయ్యాయి. ఆ రోజంతా సంబరం చేసుకుని అలసిపోయి చీకటి పడే వేళ కంటే కాస్త ముందుగానే నిద్రలోకి జారుకున్నాయి. పూర్తిగా ఇంకా తెల్లారలేదు. అడవిలో ఏదో అలికిడి వినిపించింది. జంతువులు తుళ్లిపడి లేచి చూశాయి. ఏనుగులు సరస్సులోని నీటిని తొండాలతో తెచ్చి నీరందని చెట్లకు పోస్తుంటే, ఎలుగుబంట్లు ఆ వాటి చుట్టూ బోదెలు కడుతున్నాయి. మిగతా జంతువులు అది చూసి ముచ్చట పడ్డాయి. వాటికి కూడా అడవి బాగుకు ఏదో చేయాలన్న ఆలోచన కలిగింది. వెంటనే చేతనైన పనులు చేయడంలో నిమగ్నమయ్యాయి. కోతులు అడవిలో పేరుకు పోయిన చెత్తను తీసి అడవి పందులు తీసిన గోతుల్లో పాతిపెట్టాయి. ఉడుతలేమో చెట్లు లేని ప్రాంతాల్లో గింజలు తెచ్చి నాటాయి. లేళ్ల సాయంతో కుందేళ్లు పొదలను అందంగా తీర్చిదిద్దాయి. వేటగాళ్ల దారుల్లో ముళ్లపందులు.. ముళ్లకంపలను తెచ్చి పరిచాయి. ఆటపాటలతో జంతువులన్నీ కలిసి అడవిని చక్కదిద్దాయి. అంతలోనే పదిరోజుల గడువు పూర్తైంది.



# వివాహ వేదిక



## Vivaha Vedika
## వివాహ వేదిక

వివహ వేదిక లేఖ తరపు నుండి ఒక వినూత్న ప్రయత్నం. పెళ్లి సంబంధాలు ఒక సున్నితమైన విషయం గనుక మేము కొంత జాగ్రత్తతో వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నాము. మేము కేవలం కొద్దిమంది భావి వధూవరులతో ప్రారంభిస్తున్నాము. ఏవైనా దోషాలు, మినహాయింపులు లేదా తప్పు సమాచారం ఉంటె మమ్మల్ని మన్నించండి. సమయం వెళుతున్న కొద్దీ ఈ ప్రయత్నాన్ని మరింత మెరుగుపడతాం.

## భావి వధూవరులు



| | |
|---|---|
| పేరు | అనిల్ కుమార్. |
| ఇంటిపేరు | రేగులవలస |
| తండ్రి పేరు | ఆర్.శివ ప్రసాద్ రావు |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 19-Aug-1986 |
| నక్షత్రం | అశ్విని |
| ఎత్తు | 0 |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | GOVT. సేవ ఇండియన్ |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | GRADUATE |
| ప్రాధాన్యత | డిగ్రీ, సహకార |

| | |
|---|---|
| పేరు | చంద్రశేఖర్ |
| ఇంటిపేరు | గోలుకొండ |
| తండ్రి పేరు | జి.వెంకటేశ్వర రావు |
| గోత్రం | కాస్యప |
| పుట్టిన తేది | 13-Jun-1993 |
| నక్షత్రం | పూర్వాభద్ర |
| ఎత్తు | 5' 4" |
| రంగు | మంచి తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి కొరియర్ |
| పనిచేసే స్థలం | రాజమండ్రి |
| విద్యార్హత | ITI |
| ప్రాధాన్యత | స్వదేశం లేదా చదువుకున్నారు |

| | |
|---|---|
| పేరు | రవికుమార్ |
| ఇంటిపేరు | కృష్ణపాత్రుని |
| తండ్రి పేరు | కె.జగన్మోహన రావు |
| గోత్రం | నాగేశ్వర |
| పుట్టిన తేది | 11-Sep-1987 |
| నక్షత్రం | ధనిష్ఠ |
| ఎత్తు | 5' 6" |
| రంగు | తెలుపు |
| వృత్తి | దీన్ని TCS. |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | MCA |
| ప్రాధాన్యత | B- టెక్ పైన; |

| | |
|---|---|
| పేరు | రవి ప్రసాద్ |
| ఇంటిపేరు | సదాశివుని |
| తండ్రి పేరు | మణిభూషణ్ పట్నాయక్ |
| గోత్రం | శ్రీవత్స |
| పుట్టిన తేది | 11-Feb-1991 |
| నక్షత్రం | చిత్త |
| ఎత్తు | 5' 3" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | వ్యాపార యోగా గురువు |
| పనిచేసే స్థలం | శ్రీకాకుళం |
| విద్యార్హత | GRADUATE |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | రోహిత్ పత్రో |
| ఇంటిపేరు | బలివాడ |
| తండ్రి పేరు | బి.రవి పాత్రో |
| గోత్రం | స్యాండిల్య |
| పుట్టిన తేది | 2-Nov-1986 |
| నక్షత్రం | ఉత్తరాభద్ర |
| ఎత్తు | 5' 6" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి వెరిజోన్ USA. |
| పనిచేసే స్థలం | USA. |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | అది ఉద్యోగం, BTECH పైన |

| | |
|---|---|
| పేరు | సంభాషణ |
| ఇంటిపేరు | సివ్వం |
| తండ్రి పేరు | ఎస్.ఎస్.నరసింహులు |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 20-Sep-1983 |
| నక్షత్రం | స్వాతి |
| ఎత్తు | 5' 6" |
| రంగు | తెలుపు |
| వృత్తి | PVT. ఉద్యోగి |
| పనిచేసే స్థలం | చెన్నై |
| విద్యార్హత | IIT - ఖరగ్ పూర్ |
| ప్రాధాన్యత | రెండవ వివాహం, డిగ్రీ |

| | |
|---|---|
| పేరు | రామ కృష్ణ |
| ఇంటిపేరు | అరికతోట |
| తండ్రి పేరు | మన్మధ రావు |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 25-Sep-1988 |
| నక్షత్రం | శతభిష |
| ఎత్తు | 0 |
| రంగు | |
| వృత్తి | MEO ఆఫీసు |
| పనిచేసే స్థలం | వెల్లిమర్ల, (విజయనగరం |
| విద్యార్హత | |
| ప్రాధాన్యత | |



| | |
|---|---|
| పేరు | మధురి |
| ఇంటిపేరు | పక్కీ |
| తండ్రి పేరు | పి.శ్రీనివాస్ రావు |
| గోత్రం | |
| పుట్టిన తేది | 9-May-1995 |
| నక్షత్రం | మాఘ |
| ఎత్తు | 5' |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి ICICI. |
| పనిచేసే స్థలం | రాజమండ్రి |
| విద్యార్హత | M.SC |
| ప్రాధాన్యత | ఇంజనీర్ / PGDM; |

## మరిన్ని ప్రొఫైల్స్ ఆన్ లైన్ లో

ఈ పేజీలో కొన్ని ప్రొఫైల్స్ మాత్రమే ఇవ్వడం జరిగింది, కేవలం మీకు ఒక అవగాహన ఇవ్వడానికే. ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి:

https://skiv.online/VivahaVedika/

SISTAKARANAM IKYAVEDIKA
ONE DIGITAL PLATFORM FOR ALL SISTAKARANAMS

*వివరాలకు సంప్రదించండి: నరేష్ దశిమంత్రి - 96405 67625*

# ప్రతిభాస్థలి

## శ్రీమతి కుప్పిలి నళిని



శ్రీమతి కుప్పిలి నళిని మంగపతిరావు గారు ఇటీవలి సంవత్సరాలలో సృష్టించిన హస్తకళాఖండాలను 'లేఖ' పాఠకులకు పంచుకోవడం మాకెంతో ఆనందంగా ఉంది. ఆమె వయస్సు 67 సంవత్సరాలు మరియు విజయవాడ లో పెరిగారు. హైదరాబాద్ లో ఉండే ఆమె సృజనాత్మక నైపుణ్యాల ద్వారా తన సామర్థ్యాలను విశద పరచడం గమనార్హం. ఆమె వివిధ హస్తకళలలో క్విల్డ్ బొమ్మలు, టోపీలు, సాఫ్ట్ టాయ్స్, పుష్పగుచ్ఛాలు, జనపనార వస్తువులు, తంజావూరు వర్ణచిత్రాలు, తైలవర్ణ చిత్రాల పై దృష్టి సారించారు. మరొక వైపు, ఆమెకు ఒక విద్యార్థిగా, క్రీడలు, సామాజిక సేవ మరియు సాంస్కృతిక కార్యకలాపాలపై ఆసక్తి ఉంది. కాలేజీ రోజుల్లో, ఆమె స్పోర్ట్స్ ఛాంపియన్ కూడా. ఆమె ఏడాది క్రితం స్వర్గస్తులైన శ్రీ కుప్పిలి మంగపతి.రావు (సెక్రటరీ ఆర్టీఐగా విశ్రాంత ఐఎఎస్ ఆఫీసర్) గారి భార్య. విజ్ఞాన్ తేజ్ మరియు మైత్రి విజ్ఞాన్ ఆమె కుమారుడు, కోడలు. ఇద్దరు మనుమలు ఉన్నారు. స్వర్గస్తమైన ఒక కుమార్తె కూడా ఉంది. ఫేస్ బుక్ లో ఆమెను చూడవచ్చు:

https://www.facebook.com/100001520070089/videos/3439380512789251/



బొమ్మలు



పుష్పగుచ్ఛాలు



తంజావూరు వర్ణచిత్రాలు



సాఫ్ట్ టాయ్స్



టోపీలు

# భువన కరణం

## షణ్ముఖ ప్రియకు 6వ స్థానం – ఇండియన్ ఐడల్ లో

**ఆమె నిజంగా ఓడిందా లేదా ఆమె నిజంగా గెలిచిందా ?**

వైజాగ్ నుండి మన రాక్ స్టార్ గాయని , షణ్ముఖ ప్రియ సోనీ మ్యూజిక్ కాంటెస్ట్- ఇండియన్ ఐడల్ సీజన్ 12 లో 15 ఆగస్టు 2021 న జరిగిన గ్రాండ్ ఫినాలేలో 6 వ స్థానంలో నిలిచింది. కనీసం 2వ లేదా 3వ స్థానాల్లో ఆమె నిలుస్తుందనే ఆశలు ఉన్నాయి. కానీ కొందరు వాదించవచ్చు, అంతా ఓటింగ్ పై ఆధారపడి ఉందని లేదా సోనీకి దక్షిణ భారతదేశంలో అంతగా ఆదరణ లేదని. తన శైలి లేదా వస్త్రధారణ పరంగా ఆమె ప్రదర్శన గురించి సోషల్ మీడియాలో వివాదాలు వ్యాపించాయి. ఆమె ఆత్మవిశ్వాసం అతిగా అనిపించవచ్చు మరియు ఆమె గాన శైలి బహుశా ప్రజలకు మరీ ఫ్యూచరిస్టిక్ అయి ఉండవచ్చు. మరోవైపు, చాలా మంది ప్రముఖుల నుండి భారీ ప్రశంసలను కూడా చూశాము.

ఈ యువతీయువకుల్లో కొందరు నమ్మశక్యం కాని ప్రదర్శనలు ఇచ్చారు. కానీ, నా అభిప్రాయం లో, 18 ఏళ్ల వయస్సులోనే, ఒక పాట యొక్క కూర్పును పునఃసృష్టించి దాన్ని అందించడం, దానిని మరో స్థాయికి తీసుకువెళ్లడమే. ఆమె పాటల్లో ఒకటి, కార్నాటిక్ శాస్త్రీయ సంగీతంతో ప్రారంభమై, తరువాత వెస్ట్రన్ రాక్/జాజ్ కు, కిశోర్ కుమార్ యొక్క యోడెలింగ్ కు, ఎన్ ఆర్ రెహ్మాన్ యొక్క ఒరిజినల్ స్కోరుకు, సునిధి చౌహాన్ బహుముఖ ప్రజ్ఞకు, అక్కడ నుండి భాంగ్రా దాండియాలతో, శంకర్ మహదేవన్ ఊపిరి ఆడని ప్రదర్శనతో ముగిసింది. సృష్టి, వ్యక్తీకరణ లేదా భావోద్వేగం పరంగా ఆమె ప్రతి పాటకు తనకుతానే ఉన్నత ప్రమాణాలను ఏర్పరుచుకుంటుంది. ఆమె పరిపూర్ణ అభ్యాసం, అంకితభావం మరియు పరిపక్వత బాగా ప్రతిబింబిస్తుంది. ఆమె ఎ ఆర్ రెహ్మాన్, జావేద్ అక్తర్, అన్ను మాలిక్, కరణ్ జోహార్, కుమార్ షాను ల నుంచి భారీ ప్రసంశలు, మెచ్చుకోలు వ్యాఖ్యలు అందుకుంది!

ఇండియన్ ఐడల్ సంగీతం కోసం మాత్రమే కాకుండా ఒక ప్రత్యేక యువ వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే వేదిక అయ్యింది...

ఆమె ఆత్మవిశ్వాసం, బాడీ లాంగ్వేజ్, ప్రత్యేకమైన స్టైలింగ్ ధమాకెదార్. కొత్త పరివర్తనలను సృష్టించడం, వాటిని ప్రఖ్యాత సంగీతకారుల ముందు ప్రదర్శించడం చాలా ధైర్యంతో కూడిన పని. సోషల్ మీడియా ట్రోలింగ్ ఆమె ఏకరీతి మూస పద్ధతి శైలి గురించి అయినప్పటికీ, ఆమె ఇతరుల ఆమోదం కోసం దానిని మార్చదలచుకోలేదు. ప్రజలను ప్రసన్నం చేసుకోవడానికి ఆమె చాలా మార్పుగురించి ఆలోచించి ఉండవచ్చని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను, కానీ అది ఆమె విశ్వాసం గురించి చెపుతుంది మరియు ఆమెకు ఏమి తెలుసో అది నమ్మడానికి, విశ్వాసంతో దాని వెనుక నిలబడటానికి సంకల్పం గురించి చెపుతుంది. నాకు ఆమె ప్రతిభ బలంగా ఆకట్టుకుంది, కానీ ఆమె పరిపక్వత, విశ్వాసం మరియు ఆమె నమ్మకాలలో ఏకత్వం కూడా అంతే ఆకట్టుకుంది. ఏమి చేయాలనుకున్నా ఆమె ప్రేమ మరియు గౌరవంతో వ్యక్తపరుస్తుంది మరియు చాలా వినయంగా కూడా ఉంటుంది. పేరొందిన ప్రముఖులతో పోల్చాలంటే, బహుశా మన ప్రియమైన మాజీ కెప్టెన్ మహీ (ధోని) గురించి మనమందరం ఆరాధించే విషయాలతో సరిపోల్చవచ్చు.





తన తల్లి, తండ్రులతో

గెలవడం లేదా ఓడిపోవడం నిజంగా ముఖ్యం కాదు అనే విషయాన్ని ఆమె ఒక ఉదాహరణగా నిలుచింది. ఇండియన్ ఐడల్ లో ఆమె ప్రయాణం మరియు అభిమానుల నుండి పొందిన ప్రేమ మనందరికీ ఒక మధురానుభవం. "ప్రయాణంపై దృష్టి పెట్టండి, గమ్యం పై కాదు. ఆనందం ఒక కార్యకలాపాన్ని పూర్తి చేయడంలో కాదు, దానిలో నిమగ్నం అవడంలో ఉంది." అని గ్రెగ్ ఆండర్సన్ అన్నారు. షణ్ముఖ ప్రియ ఆ సందేశానికి నిజమైన నిదర్శనం అని నేను భావిస్తున్నాను. అతి పిన్న వయస్సులో ఇంత మనోబలమున్న అమ్మాయిగా ప్రపంచవ్యాప్తంగా కోట్ల మంది ప్రేక్షకులకు ఆమె నిజంగా స్ఫూర్తిదాయకం.

ఆమె ఉద్దేశం చాల స్పష్టం, వేదికను అలరించడం, శక్తిమేర ప్రదర్శించడం, మరియు పూర్తిగా ఆనందించడం. ఆమె తన పోటీదారులతో పోల్చుకోవడం లేదా ఫలితాల గురించి ఆందోళన చెందుతున్నట్టు కనపడలేదు. ఆమె అద్భుతమైన మైలురాళ్లను చేరుకోవడానికి వీలు కల్పించే గొప్ప వైఖరి ఇదే. సంగీతంలోనే కాదు, ప్రజలను ఉత్సాహపరచడానికి సరైన ప్రేరణను పొందే సామర్థ్యాన్ని కూడా కలిగి ఉంది. ఇతరుల నుండి నేర్చుకొనే తపన మరియు ఆమెలో ఉన్న ధృడసంకల్పాలే రాబోయే సంవత్సరాల్లో ఒక వ్యక్తిగా మరియు ఒక ప్రదర్శనకారిణిగా ఆమెను తీర్చిదిద్దుతాయి.

ఎల్లప్పుడూ అండగా ఉండే ఆమె తల్లికి అభినందనలు. కుటుంబమే పెద్ద దన్ను! ఈమె ఆంధ్రప్రదేశ్ లోని వైజాగ్ కు చెందిన హిందూ తెలుగు కుటుంబానికి చెందినది. ఆమె తండ్రి శ్రీ శ్రీనివాస్ కుమార్ సంగీతవిద్వాంసులు మరియు తల్లి సంగీత ఉపాధ్యాయురాలు. తీర్పులకు మరియు విమర్శలకు అతీతంగా ఆమె తన వ్యక్తిత్వాన్ని పెంచుకొనే స్వేచ్ఛ ఇవ్వబడింది. ఆమె పాడేటప్పుడు ఆమె తన స్వరాన్ని, ముఖ కవళికలను, హావభావాలను ధైర్యంగా ప్రదర్శించే విధానం, ద్వారా సమాజం ఏమనుకుంటున్నారో అని ప్రభావితమవకుండా ఉండే స్వేచ్ఛామనస్తత్వం . ఆమె తల్లిదండ్రులు వృత్తిపరమైన గురువులు మాత్రమే కాకుండా, బిడ్డ పూర్తి సామర్థ్యాన్ని అన్వేషించడానికి మద్దతు మరియు ప్రోత్సాహాన్ని ఇవ్వడం, అదే విధంగా మంచి దృక్పథం మరియు వినయాన్ని కలిగి ఉండటం ద్వారా భారతీయ తలితండ్రులకు ఒక భారీ ఉదాహరణగా నిలుస్తారని నేను భావిస్తాను.

నిజమైన గొప్పతనం ఎల్లప్పుడూ ఒకే పనిని పునరావృతం చేయడం ద్వారా లేదా ఆమోదించబడి, ఆశించిన దాని అచ్చుకు సరిపోయే ప్రయత్నం చేయడం ద్వారా రాదు. నా ఉద్దేశంలో, నిజమైన గొప్పతనం ప్రతిభావంతులైన వారిని వారి కలలను కలిగి ఉండటానికి అనుమతించి, ఆపై వారికి రెక్కలు విప్పుకుని, ఎగరడానికి స్వేచ్ఛనివ్వాలి. ఆమె ప్రతిభ మరియు వ్యక్తిత్వం రెండూ ఈ తరానికంటే ముందున్నాయని నేను భావిస్తున్నాను. ఆశా భోంస్లే గారు తన కెరీర్‌ను ప్రారంభించినప్పుడు అలానే ఉండేవారని అనవచ్చు, మనం మొదట్లో ఏఆర్ రెహ్మాన్ సంగీతాన్ని మెచ్చుకోలేకపోయాము. కానీ ఆశా భోంస్లే లేదా ఏఆర్ రెహ్మాన్ తమ శైలిని మార్చుకోలేదు. వారు తమ ఆత్మవిశ్వాసంతో దశాబ్దాలుగా సృష్టించిన మేజిక్‌ను మనమందరం ఆనందిస్తాము. షణ్ముఖ ప్రియ తదుపరి ఐకాన్ అయ్యే అవకాశం ఉందా? ఆమె సునీధి చౌహాన్ లాగా మారే అవకాశం ఉందా? ప్రపంచంలోని చాలా మంది యువతులు తమను తాము విశ్వసించడానికి, తమను తాము వ్యక్తం చేయడానికి మరియు వారి కలలను అనుసరించడానికి ఆమె మహిళా సాధికారతకు చిహ్నంగా మారే అవకాశం ఉందా? షణ్ముఖ ప్రియ ఏ మార్గంలో వెళుతుందో కాలమే తెలియజేస్తుంది కానీ, ఆమె లక్షలాది మంది ఇతర వ్యక్తుల కలలతో ఏదో ఒకరోజు ఐకాన్ అవ్వడం లేదా ఆమెను లెజెండ్స్‌తో పోల్చడం ద్వారా నా కలలతో ఆమెపై భారం మోపడం నాకు ఇష్టం లేదు. అది చాలా ఒత్తిడి మరియు వర్ధమాన కళాకారుని ఎదుగుదలకు ఆటంకం కలిగించే విషయం.

ఈ ప్రస్తుతానికి, షణ్ముఖ ప్రియ తన కలలను అనుసరిస్తుందని మరియు ఆమె ఎలా ఉండాలనుకుంటుందో అది కావాలని నేను కోరుకుంటున్నాను. ఈ ప్రక్రియలో రాబోయే అనేక సంవత్సరాల పాటు ఆమె మాయాజాలాన్ని ఆస్వాదించగలమని నాలో స్వార్థం ఉన్నా, ఆమె దృష్టి స్పష్టత మరియు బృహత్ స్వప్నాలు సాకారం కావాలని ఆశిస్తున్నాను.

*రచన: వందన ఆదివిష్ణు*

*30 ఆగస్టు 2021*








# భువన కరణం

## శ్రీ కొండవలస లక్ష్మణరావు – ఆయన జన్మదినం సందర్భంగా ఒక నివాళి

కొండవలసగా ప్రసిద్ధి చెందిన శ్రీ కొండవలస లక్ష్మణరావు (10 ఆగష్టు 1946 – 2 నవంబర్ 2015) తెలుగు సినిమా మరియు తెలుగు నాటకరంగంలో పనిచేసిన భారతీయ నటుడు మరియు హాస్యనటుడు.

కొండవలస లక్ష్మణరావు 1946 ఆగస్టు 10న శ్రీకాకుళంలో జన్మించారు. అతను విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ లో ఉద్యోగిగా చేసారు.

సినిమాల్లో కనిపించడానికి ముందు కొండవలస రంగస్థల నటుడిగా, 1000కు పైగా రంగస్థల ప్రదర్శనలు ఇచ్చారు. దర్శకుడు వంశీ తన చిత్రం అవును వాళ్లిద్దరూ ఇష్ట పడ్డారులో అతనికి అవకాశం ఇచ్చారు. ఆ చిత్రం చిత్రం నుండి అతని ప్రసిద్ధ డైలాగ్ "ఐత్ ఓకే" తో ఆయన ప్రజాదరణను పెంచింది. 65 కు పైగా తెలుగు సినిమాలలో నటించారు.

కొండవలస 200కు పైగా సినిమాల్లో నటించారు.

రెండుసార్లు నంది అవార్డు గ్రహీతగా నిలిచారు.

అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ లో చికిత్స పొందుతుతూ కొండవలస 2 నవంబర్ 2015 న మరణించారు.

*=జె .వి. చంద్రబాబు*














## జగ్గుమంత్రి సాయి కార్తీక్ పట్నాయక్

2018 నుంచి విశాఖపట్నంలో నివసిస్తున్న మాస్టర్ జగ్గుమంత్రి సాయి కార్తీక్ పట్నాయక్ (2010లో పుట్టి చైనాలో పెరిగారు) సొంతంగా యాప్ సృష్టించినందుకు అభినందిద్దాం. వివరాలు దిగువ ఇవ్వబడ్డాయి.

యాప్ పేరు: కార్ హబ్ (Car Hub)

యాప్ వనరు: ఇది గూగుల్ ప్లే స్టోర్ లో లభ్యం అవుతుంది. దీనిని ఉచితంగా డౌన్ లోడ్ చేసుకోవచ్చు. లింక్ దిగువ ఇవ్వబడింది.

ఈ యాప్ గురించి: ఈ యాప్ ప్రాథమికంగా ఏదైనా సాధారణ మరియు సగటు కారు యజమానులకు అన్ని సంభావ్య పరిష్కారాలను ఇస్తుంది. ఇది అన్ని రెన్యువల్ ల కొరకు తేదీల డేటాను ఉంచుతుంది మరియు సకాలంలో మనకు గుర్తు చేస్తుంది. అందుబాటులో ఉన్న టూల్స్ తో, ఏవైనా సమస్యలు మీ అంతట మీరు పూర్తి చేయడానికి పరిష్కారాన్ని చూపించడానికి ప్రయత్నిస్తుంది. ఒకవేళ సమస్య డ్రైవర్/యజమాని ప్రివ్యూలో లేనట్లయితే, అది మెకానిక్ యొక్క అవసరాన్ని మీకు తెలియజేస్తుంది మరియు సెర్చ ఆప్షన్ లను ఇస్తుంది. మీకు దగ్గరలో ఉన్న మెకానిక్ ల వివరాలను తెలియజేస్తుంది.

https://play.google.com/store/apps/details?id=com.gmail.saikarthik.carhub

ఆయన శ్రీ జగ్గుమంత్రి సునీల్ కుమార్ పట్నాయక్ మరియు శ్రీమతి జగ్గుమంత్రి (కుప్పిలి) ఉమాబాల గార్ల కుమారుడు మరియు దివంగత జగ్గుమంత్రి కోటేశ్వర రావు పట్నాయక్ (పితృస్వామ్య) మరియు దివంగత మేజర్ కెవి వి గిరి (మాతృ) గార్ల మనవడు.

హృదయపూర్వక అభినందనలు. భవిష్యత్తులో ఇటువంటి మరిన్ని ప్రజాదరణ పొందిన యాప్ లను సృష్టించాలని కోరుకుంటున్నాము.





అభ్యర్థన: గూగుల్ ప్లే స్టోర్ నుండి అత్యుత్తమమైన యాప్ ను డౌన్ లోడ్ చేసి, మీ 5 స్టార్ రేటింగ్ ను రికార్డ్ చేయమని అభ్యర్థన.

# మన సాంప్రదాయ సంపద

## మా విజయాలకు కారణం మా ప్రభాకర్ కాదా ??

అది 1973 ప్రాంతం. రోజూ నిడుబ్రోలు రైల్వేస్టేషన్ ప్లాట్ ఫారంపై కలిసేవాళ్ళం. (వాళ్ళ ఫాదర్ అప్పుడు తెనాలి RDOగా పనిచేస్తుండేవారు, నివాసం పొన్నూరులో)

ప్లాట్ఫాం బెంచీపై కూర్చొనేవాళ్ళం. మా ప్రభాకర్ అప్పుడు పాటలుపాడి వినిపిస్తుండేవాడు. నేను పాడలేకపోయినా పాటలంటే బాగా ఉత్సాహం.

ప్రముఖ రంగస్థల దిగ్గజం, ఆంధ్రా యూనివర్సిటీలో థియేటర్ ఆర్ట్స్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ దివంగత కే.వెంకటేశ్వరరావు గారు నాకు నాటకాల గురువు. ఆయన ఇంటిపేరు మీద "కుప్పిలి కళాంజలి" బ్యానర్ కింద మేము నాటక పరిషత్ పోటీలలో పాల్గొంటుండే వారిమి.

ఆ టైంలో మేము కే.వెంకటేశ్వరరావు గారి అల్లుడు, ప్రముఖ రంగస్థల, సినీ రచయిత (దివంగత) గణేష్ పాత్రో గారు రచించిన "ఆగండి! కొంచెం ఆలోచించండి!!" నాటికను ప్రాక్టీసు చేస్తున్నాం. నేనప్పుడు ప్రభాకర్ ను అడిగాను "నాటికలో వేషం వెయ్యి"మని. "నేనెప్పుడూ స్టేజీ మీద వేషం వెయ్యలేద"న్నాడు. "ఫర్వాలేదు, నేను నేర్పుకుంటాను"అని చెప్పా. "అలాగైతే ఓకే" అన్నాడు. మేకప్ లేకుండానే ఆ నాటికలో విలన్ బుగతా వేషానికి సరిపోతాడని భావించా. అంతేకాదు, పాటలు పాడేవారితో నాటకాల్లో వేషం వేయించడం తేలిక అని నా భావన. వారికి తేలికగా మాడ్యులేషన్ పలుకుతుంది.

అవి ఎమర్జెన్సీ రోజులు. మా నాటిక ఎండింగ్ "కత్తి-సుత్తి" ఎత్తడంతో రివల్యూషనరీగా ఫినిషింగ్ చేశాము. మా ట్రూపులో ముగ్గురు గవర్నమెంట్ ఉద్యోగులు ఉండేవారు. ఎమర్జెన్సీలో అలాంటి నాటిక వేయడానికి వారు ఉద్యోగరీత్యా భయపడుతున్నారు. ప్రదర్శన వేయకుండా ఉండటానికి వారు రకరకాల లోపాలు చూపిస్తున్నారు. ప్రదర్శనకు రచయిత పర్మిషన్ తీసుకోకపోవడం ఒక ప్రధాన ఆటంకంగా చూపెట్టారు. ఒంగోలు దగ్గర మారెళ్ళగుంటపాలెంలో పరిషత్. మేము మరునటి రోజు సాయంత్రానికి ఒంగోలు చేరుకోవాలి.

నేను ప్రభాకర్ తో చెప్పాను. "రచయిత పాత్రో గారు మద్రాసులో ఉంటాడు, అడ్రస్ తెలియదు. ఏం చేద్దాం?" అని అడిగాను. ప్రభాకర్ చెప్పాడు మిగతా ఆర్టిస్టులతో. "పర్మిషన్ లెటర్ తెస్తే మీరు ప్రదర్శనలో పాల్గొనేట్లైతే, మీరు రేపు ఒంగోలు చేరేటప్పటికి, నేను మీకు పర్మిషన్ లెటరు చూపిస్తాను" అన్నాడు. అతను పర్మిషన్ లెటర్ తేలేడు అనే నమ్మకంతో వారు సరేనన్నారు. నాకు కూడా నమ్మకం కలుగలేదు. "ఫర్వాలేదు గురువు గారూ, నేను తీసుకొస్తాను, మీరు రేపు ఒంగోలు వచ్చేయండి" అని చెప్పి మద్రాస్ రైలెక్కేశాడు.

మిగిలిన ట్రూపుతో మేము మరునటి రోజు ఒంగోలు చేరుకున్నాము. మేము ట్రైన్లోనుంచి ప్లాట్ఫాం మీదకు దిగేసరికి మా ప్రభాకర్ నవ్వుతూ ఎదురుగా నిలబడ్డాడు. ఆశ్చర్యపోవడం మా అందరి వంతైంది. నిజంగానే పాత్రో గారినుంచి "శాశ్వత అనుమతి పత్రం" తీసుకొచ్చాడు. ఇక ధైర్యంగా మారెళ్ళగుంటపాలెం వెళ్లి మరునటి రోజు ప్రదర్శన ఇచ్చాం. మొదటిసారిగా పరిషత్ లలో ప్రైజులు కొట్టుకురావడం మాకు మారెళ్ళగుంటపాలెం పరిషత్ తోనే ప్రారంభమైంది. మహామహులైన టీంలను ఓడించడం మాకే ఆశ్చర్యం అనిపించింది. ఆ "విజయాలన్నింటికీ బాధ్యుడు మా ప్రభాకరే" అనేది నాదృఢమైన భావన.

ఇకపోతే ప్రభాకర్ పాత్రో గారిని కలవడం, ఆయన పర్మిషన్ తీసుకురావడం, ఇప్పటికీ ఆశ్చర్యంగానే ఉంటుంది నాకు. ఇది మరెవరూ సాధించుకురాలేని విషయం. తర్వాత ప్రభాకర్ చెప్పిన వివరాలు (అతని మాటల్లోనే) :

నేను తిన్నగా నాకు తెలిసిన ఆత్రేయ గారింటికి వెళ్ళాను. (ఆత్రేయ గారితో ప్రభాకర్ కు పరిచయం ఉన్న విషయం మాకు తెలీనే తెలీదు) "ఆ, ఏందిరా అబ్బాయి ఇక్కడకు వచ్చావ్?" అని అడిగాడు. "ఆ, ఏంలేదు, మేము గణేష్ పాత్రో గారి నాటిక పరిషత్లో ప్రదర్శించాలి. కానీ ఆ రచయిత పర్మిషన్ మా దగ్గర లేదు. ఆయన ఎక్కడ ఉంటాడో కూడా నాకు తెలియదు. మీరేదైనా సలహా ఇస్తారని ఇక్కడకు వచ్చాను" అని చెప్పా. దాంతో ఆయన సంతోషించి (నాటకాలు ప్రదర్శించే వారంటే ఆత్రేయ గారికి మంచి అభిమానం)

"నా దగ్గరకు రావడం నీవు చేసిన మంచి పనిరా అబ్బాయి" అని చెప్పి, వాళ్ళ ఇంట్లోని పిల్లలతో "ఆ పాత్రోని పిలుచుకురాండమ్మా " అని చెప్పాడు.

ఆ పిల్లలు వెంటనే ఆత్రేయ గారి ఇంటి వెనుక భాగంలో ఉంటున్న పాత్రో గారిని తీసుకొచ్చారు. పాత్రో గారు అక్కడే ఉంటున్న విషయం నాకు తెలీనే తెలియదు. నాకు వారిని చూడంగానే నోట మాటరాలేదు. అప్పుడు ఆత్రేయ గారే అన్నారు. "ఈ అబ్బాయి ప్రభాకర్ నాకు తెలిసినవాడే. వీళ్ళు నీ నాటిక పరిషత్లో వేస్తున్నారట. నీ పర్మిషన్ లెటర్ కోసం వచ్చాడు" అని పరిచయం చేశాడు. అప్పుడు నేను చెప్పాను "మేము మీరు రాసిన "ఆగండి! కొంచెం ఆలోచించండి" పోటీలకు రెడీ చేశాము సార్. మా డైరెక్టర్ మీ మామగారు వెంకటేశ్వరరావు గారి శిష్యుడే సార్. మాకు మీ పర్మిషన్ లెటర్ కావాలి సార్" అని చెప్పాను. ఆయన చాలా ఆనందంగా ఇంట్లోకి వెళ్ళి "రచయిత శాశ్వత అనుమతి పత్రం" అని రాసుకొచ్చి, "మీరు ఈ ఒక్క పరిషత్ కే కాదు, అన్ని పరిషత్ లకూ పర్మిషన్ ఇస్తున్నాను" అని లెటర్ ఇచ్చారట.

"ఇక ఆ ఆనందంలో భోజనం కూడా చేయకుండా రైలెక్కి వచ్చేశాను గురువు గారూ" అని సంతోషం వ్యక్తపరిచాడు.

నిజంగా, అదే మాకు టర్నింగ్ పాయింట్. ఇక ఆ తర్వాత జైత్రయాత్రే. ఎక్కడ ప్రదర్శించినా బహుమతుల పంటే. ఆ నాటికే మా సంస్థకూ, మాకూ నాటక పోటీలలో ఓ గుర్తింపు తెచ్చింది అంటే అతిశయోక్తి కాదు.

(మేము ఏ పరిషత్ కు వెళ్ళినా, మా ప్రభాకర్ ను చూసి మిగతా టీంలవారు,"ఓరి బాబోయ్! ఈయన నిజంగానే విలన్ గా కనిపిస్తున్నాడుగా" అని భయపడేవారు.)

ఇప్పుడు చెప్పండి, ఈ విజయాలకు కారణం మా ప్రభాకర్ కాదా ??

ఆ తర్వాత, విజయవాడ నుంచి ప్రచురితమైన "నది" మాసపత్రికకు ఎడిటర్ గా సమర్ధవంతంగా పనిచేశాడు. అగ్రిగోల్డ్ యాజమాన్యం చేసిన అవకతవకలవల్ల (వారే నది మాసపత్రిక కు మేనేజ్మెంట్ వారు) మాసపత్రిక కూడా మూతపడింది.

ఈ మధ్యనే కావలి కేంద్రంగా "ప్రజ" (ప్రభాకర్ జలదంకి) పేరుతో దినపత్రికకు ఎడిటర్ & ప్రొప్రయిటర్ బాధ్యతలు నిర్వహిస్తూ ఉన్నాడు.

నాకు పరిచయం కాకపూర్వం నెల్లూరు లో LAWYER పత్రికకు కూడా ఎడిటర్ గా చేశాడు.

(నాటక సినీ రచయిత Jaladanki Sudhakar మా ప్రభాకర్ కు తమ్ముడే. )

*- ఆకురాతి మురళీ కృష్ణ,*

*డైరెక్టర్ : కుప్పిలి కళాంజలి, పొన్నూరు*

## ఇడా, పింగళ మరియు సుషుమ్న



*గిరిధర్ గారు, సిద్ధ గురువులు శ్రీ ఐదరీ నారాయణ గారు మరియు శ్రీ లెక్ష్మీ టెంపుల్ భరెస్టన్ లు అనుగ్రహించిన ఆధ్యాత్మిక అన్వేషకుడు.*

సూక్ష్మ శరీరం నాడి వ్యవస్థను కలిగి ఉంది, అది శరీరం ద్వారా ప్రాణ శక్తిని తీసుకువెళుతుంది మరియు ప్రసరిస్తుంది.

మానవ శరీరం విశ్వంలో ఉన్న శక్తిని ఈ నాడీలలోకి స్వీకరించి శరీరాన్ని ప్రాపంచిక విధుల్లో నిలబెట్టుకోగలదు. తీవ్రమైన సాధన స్థితికి చేరుకున్న యోగులు మాత్రమే దీన్ని చేయగలరు. మానవ శరీరంలో 72000 నాడీలు ఉన్నాయి. వీటిని భౌతిక శరీరంలో ఉన్న నరాలని భ్రమ చెందకూడదు. నాడీలు సూక్ష్మ శరీరంలో ఉన్నాయి మరియు ప్రాణ శక్తిని కలిగి ప్రసరిస్తూ ఉంటాయి. ఇడా, పింగళ మరియు సుషుమ్న అనే మూడు ప్రధాన నాడీలు ఉన్నాయి.

ఇడా శరీరం యొక్క ఎడమ వైపున, ఎడమ ముక్కు రంధ్రం వెంట ప్రవహిస్తుంది, మరియు పింగళ శరీరం యొక్క కుడి వైపున ప్రవహిస్తుంది. ఇడా చల్లని శక్తి మరియు చంద్రుని వంటి ప్రకృతి అని అంటారు. పింగళ సూర్యుడిలాంటి ప్రకృతి అని అంటారు. సుషుమ్నా కేంద్ర నాడి. ఇది వెన్నెముక ముందు ప్రవహిస్తుంది. సాధారణంగా వెన్నెముక వెంట మూలము నుండి తల పైకి వెళ్తునట్లుగా ఊహించబడుతుంది.

శక్తితత్వంలో ప్రపంచానికి మూలం పరాశక్తి అని అంటారు. అంతటా వ్యాపించే శక్తి ద్వారా ప్రకృతికి మద్దతు ఉంటుంది. ఇదే శక్తి మానవ సూక్ష్మ శరీరంలో కుండలిని శక్తి వలె నిద్రాణమై ఉంటుంది. ఇది ఆది పరాశక్తి. సాధారణ శరీరంలో ఇది నిద్రాణ స్థితిలో ఉండి శరీరంలో ద్వారా స్వేచ్ఛగా ప్రవహించదు. సూక్ష్మ శరీరంలో ఉండే ముడులు వలన నిరోధించబడుతుంది. ప్రాణాయామం ద్వారా, యోగి, చంద్ర శక్తి మరియు సూర్య శక్తిని సంతులనం చేస్తూ ఈ ముడులను తెరుచుకుంటాడు. ప్రాణాన్ని సుషుమ్నలోకి తీసుకెళ్లడం ద్వారా అతను కుండలిని శక్తిని మేల్కొల్పుతాడు. అప్పుడు కుండలినీ శక్తి సుషుమ్నా ద్వారా ప్రవహిస్తు తల పై భాగంలో విశ్వశక్తితో కలిసిపోతుంది. ఈ దశ, సంవత్సరాల సాధన తర్వాత మాత్రమే సాధించబడుతుంది, మరియు గత జీవిత సాధనల కారణంగా సిద్ధిస్తుంది. కుండలిని సురక్షితంగా మేల్కొల్పడానికి సద్గురు అవసరం ఏంతో ఉంది . కుండలిని శరీరంలో ప్రవహించినప్పుడు, ఇది చాలా ఆనందకరమైన అనుభూతిని ఇస్తుంది.

ఈ పద్ధతులు యోగ చూడామణి, జాబాల దర్శన వంటి ఉపనిషత్తులలో వివరించబడ్డాయి. కౌలా, శ్రీ విద్యా వంటి గురుపరంపరలు కుండలిని శక్తిని మేల్కొలిపి సుషుమ్న ద్వారా ప్రవహించడానికి సాధనాదృష్టి సారించి ఉన్నాయి. సుషుమ్నలో వజ్రిణి చిత్రిణి మరియు బ్రహ్మ నాడీలు ఉన్నాయి. ఇవి ఒకదానిలో మరొకటి ఇమిడి ఉంటాయి. బ్రహ్మ నాడి అంతటా శక్తి ప్రవహించేలా చేయడానికి గురువుల దయ, క్రమశిక్షణ మరియు సంవత్సరాల అభ్యాసం అవసరం.

సూక్ష్మ శరీర యొక్క వ్యవస్థ, నిర్మాణము తదుపరి శీర్షికలలో చర్చించబడుతుంది.

# ఐక్యవేదిక విశేషాలు

## లేఖ తయారీ లో 7 'C'లు

లేఖ కు ఉన్న ప్రజాదరణతో, లేఖ ప్రచురణకు ఏమి జరుగుతుందో మా పాఠకులకు అంతర్దృష్టిని ఇవ్వాలని ఈ వ్యాసం ఉద్దేశం. ఇది, నిస్సందేహంగా, మొత్తం జట్టు యొక్క నిరంతర ప్రయత్నాల ఫలితం అయినా, దీని వెనుక అనుసరించబడే ఒక ప్రక్రియ ఉంది, ఈ ప్రక్రియ 7 సిలతో కూడినదిగా సంక్షిప్తీకరించవచ్చు.

**CATCH (క్యాచ్) - విషయ (కంటెంట్) సేకరణ.**

లేఖ వివిధ రకాల కంటెంట్ ను కలిగి ఉంటుంది, ఈ కంటెంట్ ను "పట్టుకోవడం" ప్రక్రియ లో మొదటి దశ. టీమ్ సభ్యులందరూ ఈ చర్యకు దోహదపడుతుండగా, నిర్దిష్ట వ్యక్తులు నిర్దిష్ట కంటెంట్ కు అంకితం చేయబడి ఉన్నారు - పశ్చిమ బెంగాల్ కొరకు గంగాధర్, ఛత్తీస్ గఢ్ కొరకు మహేశ్వర్ మరియు శ్రీనివాస, ఎపి మరియు తెలంగాణ కొరకు మూర్తి, ఒడిశా కొరకు రవి మొదలైనవారు. ఇంటర్వ్యూలను ప్రధానంగా నరసింహారావు మరియు అనంత ప్రసాద్. ప్రతిభా స్థలి మరియు భువన కరణం ఎవరైనా చెయ్యవచు, కానీ వీటికి వందనదే ఎక్కువ సహకారం. ఇతర కంటెంట్ అంతా జట్టులోని ఎవరై ద్వారానైనా సాధారణంగా వాట్సప్ నుండి సేకరించబడుతుంది. ఈ విషయంలో లక్ష్మణరావు గారిదే అందరినీ మించిన వాటా. ముఖ్యంగా మన సమాజంలో వార్తలు, ఇతర సంఘటనలు అతని ఇన్ పుట్స్.

ఈ దశలో ఒక కీలక భాగం, ఈ "ముడి" కంటెంట్ ను టీమ్ సభ్యులందరూ యాక్సెస్ చేసుకునే ఆన్ లైన్ MS-వర్డ్ డాక్యుమెంట్ కు తరలించడం. చీఫ్ ఎడిటర్ చంద్రబాబు ఇది చేపడతారు.

### లేఖ బృందం

**ముఖ్య సంపాదకులు**



చంద్రబాబు జేవీ
80748 00939,
jvcbabu@gmail.com

**ప్రచురణ కర్త**



నరహరినాథ్ శేఖరమంత్రి
98814 03533
naraharinath@hotmail.com

**సహ సంపాదకులు**



వందన ఆదివిష్ణు
80560 18566



చంద్రమౌళి డబ్బీరు
70139 42649



అవిలాల శ్రీధర్
70757 35811



రవి కరకవలస
96522 33372

**గౌరవ సంపాదకులు**



సదాశివుని లక్ష్మణ రావు
92477 83307

**ఉప సంపాదకులు**



అనంత ప్రసాద్ డొంకాడ
99634 36716

**ప్రాంతీయం**



నరేష్ దశిమంత్రి
ప్రజా సంబంధాలు
96405 67625



నరసింహారావు మంత్రి
ముఖాముఖీ సమన్వయకర్త
87127 15448



సత్యనారాయణ మూర్తి పి.
ఆంధ్ర ప్రదేశ్/తెలంగాణ
95058 13468



బాల గంగాధర్ మంత్రి
ప. బెంగాల్
90467 86101



మహేశ్వర్ నాగుమంత్రి
ఛత్తీస్ గఢ్
98930 31580



శ్రీనివాస లుంబూరు
ఛత్తీస్ గఢ్
78694 79400

**CREATE (క్రియేట్) - ఒక భాషలో మొదటి డ్రాఫ్ట్**

తరువాయి దశ ముడి కంటెంట్ను ప్రచురణకు పనికివచ్చే విధంగా సవరించడం. ముఖ్యముగా చంద్రబాబు చేసే ఈ పనికి, కంటెంట్ రకాన్ని బట్టి, వందన, శ్రీధర్, అనంత ప్రసాద్ మరియు నరసింహారావు కూడా దోహదపడుతారు. ఈ విధంగా, అదే ఆన్ లైన్ డాక్యుమెంట్ లో ఒక డ్రాఫ్ట్ ఒక భాషలో "సృష్టించబడుతుంది".

**CONVERT (కన్వర్ట్) - ఇతర భాషకు అనువాదం**

లేఖ యొక్క ప్రత్యేకత ఇంగ్లీష్ మరియు తెలుగు రెండింటిలోనూ రావడం. కంటెంట్ ను అనువదించడం అనేది ఒక ముఖ్యమైన ప్రక్రియ దశ. తెలుగు కు ప్రధాన అనువాదకర్త శ్రీధర్, ఇంగ్లీష్ కు చంద్రమౌళి. చంద్రమౌళి అతి త్వరగా పని ముగించడంలో దిట్ట. అలాగే, అందరు గుర్తించే లేఖ యొక్క తెలుగు భాషా నాణ్యతకు శ్రీధరే మూలం. వీరే కాక అనంత ప్రసాద్, నరసింహారావు, రవి, చంద్రబాబు, నరహరినాథ్ కూడా ఈ అంశంలో తమ వంతు కృషి చేస్తారు.

పైన పేర్కొన్న అన్ని దశల యొక్క అవుట్ పుట్ లు ఇది వరకు చెప్పిన ఆన్ లైన్ డాక్యుమెంట్ లోనే ఉంటాయి. దీనిని "రిపోజిటరీ డాక్యుమెంట్"గా పేర్కొంటాము.

**COMPOSE (కంపోజ్) - పేజీల రూప కల్పన కంటెంట్ పేర్చుట.**

తరువాత , రెండు భాషల్లో నూ సిద్ధంగా ఉన్న కంటెంట్ MS-పబ్లిషర్ లో విభిన్న పేజీలుగా "కంపోజ్" చేయబడుతుంది, సాధారణంగా నరహరినాథ్ ద్వారా. కొన్ని పేజీలు పూర్తయినప్పుడు, అవి ఎడిటోరియల్ టీమ్ తో ఒక వెర్షన్ గా పంచుకోబడతాయి. తుది సంచిక సిద్ధం కావడానికి ముందు సుమారు అర డజను వెర్షన్లు ఉండవచ్చు.

**CHECK (చెక్) - పేజీల యొక్క ప్రూఫ్ రీడింగ్**

కంపోజింగ్ దశలో విడుదల చేయబడ్డ ప్రతి వెర్షన్ సభ్యుల ద్వారా దోషాలు, మినహాయింపుల వెలికితీత కొరకు ఉద్దేశబడినదే. లేఖ దాని కంటెంట్ నాణ్యతకు ఖ్యాతిని పొందిందంటే అది ప్రధానంగా ఈ దశ కారణంవలనే. ఇతర సంఘ వార్తాపత్రికలతో పోలిస్తే, విభిన్న సమాచార వనరులు మరియు అనువాదం యొక్క అవసరం వల్ల, లేఖ ప్రచురణ ఒక భిన్నమైన ప్రతిపాదన. వందన, రవి, నరసింహారావు మరియు చంద్రబాబు వంటి వారి కృషితో "తనిఖీ" లేదా ప్రూఫ్ రీడింగ్ జరుగుతుంది. వారు నాణ్యతకు ఛాందసులు. లేఖ తయారీలో ఇది ఒక తప్పనిసరి దశ.

**CAST (క్యాస్ట్) - PDF గా రూపాంతరం**

తుది వెర్షన్ తయారైన తరువాత, రెండు బాషల MS-పబ్లిషర్ డాక్యుమెంట్ లు PDF ఫార్మెట్ కు "మూస" చేయబడతాయి. తగిన టూల్స్ ఉపయోగించడం ద్వారా, తుది ప్రాడక్ట్ పెద్దగా లేదని జాగ్రత్త వహిస్తూ, పాఠకుల పరికరాల మెమరీ మరియు స్టోరేజీని ఉక్కిరిబిక్కిరి చేయకుండా ఉండడానికి ప్రయత్నిస్తాం.

**CIRCULATE (సర్క్యులేట్) - విభిన్న గ్రూపుల్లో విడుదల**

లేఖ యొక్క మొత్తం తయారీ ప్రక్రియ నెల మొదటి ఆదివారం విడుదలతో ముగుస్తుంది. ఇది మా పబ్లిక్ రిలేషన్స్ ఇన్ ఛార్జ్ నరేష్ లేదా మా పబ్లిషర్ నరహరినాథ్ ద్వారా వివిధ వాట్సప్ గ్రూపుల్లో న్యూస్ లెటర్ యొక్క పిడిఎఫ్ వెర్షన్ ని "సర్క్యులేట్" చేయడం ద్వారా జరుగుతుంది. ఈ దశలో భాగంగా ఇది మన వెబ్ సైట్ లో కూడా అప్ లోడ్ చేయబడుతుంది.

వాస్తవానికి, కేవలం ఒక ప్రక్రియను కలిగి ఉండటం ఎన్నడూ సరిపోదు. ఇది అసలు పని చేయుండని కారణం, స్పష్టమైన విజన్ మరియు కార్యాచరణ ప్రణాళిక, క్రమం తప్పని మీటింగ్ లు మరియు పారదర్శక సమన్వయం. కమ్యూనిటీ వ్యక్తులు మరియు టీమ్ లు తమ తమ నిర్దిష్ట ఆసక్తి ఉన్న అంశాలపై పూర్తి స్వేచ్ఛతో తమ సమయం, నిబద్ధత, తమదనే భావం వెచ్చించి తోడ్పడేందుకు ఈ వేదిక సృష్టించబడింది.

# ఐక్యవేదిక విశేషాలు

## కార్యకలాపాల వార్తలు

ఆగస్టు చివరి వారంలో, ఐక్యవేదిక యొక్క వారాంతపు శనివారం సమావేశంలో శ్రీ అక్షయ్ బెహెరా "సప్లై చైన్ మేనేజ్ మెంట్" పై ఒక ప్రసంగాన్ని ఇచ్చారు. హాజరైన సభ్యులు మార్గదర్శకత్వం కోరుతూ మరియు వారి స్వంత అభిప్రాయాలను ప్రస్తుతిస్తూ అతనితో సంభాషించారు.

అంతకు ముందు జరిగిన మరో సమావేశంలో వివాహ పరిచయాల పై చర్చ జరిగింది. మన వెబ్ సైట్ లోని వివాహ వేదిక పోర్టల్ ను సభ్యులకు ప్రదర్శించడం జరిగింది. ఆ తర్వాత జరిగిన చర్చలో, సహాయం కోరుకునే ఎవరికైనా సీనియర్ సలహాదారుగా ఉండటానికి శ్రీ ఆర్.కె.రావు గారు అంగీకరించారు.









సోషల్ మీడియా మరియు వెబ్ సైట్ విషయంలో, వికాస్ మరియు రాజేష్ ఫేస్ బుక్ లో రెగ్యులర్ అప్ డేట్ లను పోస్ట్ చేయడం కొనసాగించారు. కిరణ్ శ్రీనివాస్ మరియు ప్రదీప్ చంద్ర అనే మరో ఇద్దరు సభ్యులు చురుకుగా పాల్గొనడం ప్రారంభించటంతో రాబోయే రోజులులో మన వెబ్ సైట్ కు గణనీయమైన మెరుగుదలలను చూసే అవకాశం ఉంది.

ఊపందుకుంటున్న మరో ఐక్యవేదిక కార్యక్రమాంశం "సమాజ వ్యాపార వేదిక". నరసింహారావు నేతృత్వంలో నిర్వహించబడే ఈ కార్యక్రమ బృందంలో 3 మంది కొత్త సభ్యులు చేరారు. మన వ్యాపార సమాజాన్ని ఉత్తేజపరిచే వినూత్న ఆలోచనలతో ఉన్న సందీప్ కొట్టాకి ఒకరు. అలాగే, ఒక సమావేశంలో వ్యాపారవేత్తలను ప్రోత్సహించే పసందైన స్లైడ్ షోను ప్రదర్శించిన చేతన్ కుమార్ మరియు దుర్గా చరణ్ లు.





## ఐక్యవేదిక సభ్యులను కలిసిన శిష్టకరణ దిగ్గజాలు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ ఒబిసి కన్వీనర్ శ్రీ మురహరిరావ్ సింహగిరి పట్నాయక్ హైదరాబాద్ పర్యటనలో ఐక్యవేదిక బృందంతో భేటీ అయ్యారు.



వల్లూరి ఫౌండేషన్ నుంచి స్వామి వివేకానంద లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డును అందుకునేందుకు హైదరాబాద్ విచ్చేసిన ఎపి మరియు తెలంగాణ కాయస్థ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ అవిలాల శ్రీధర్, ఐక్యవేదిక సభ్యులతో భేటీ అయ్యారు.



వ్యక్తిగత పని హైదరాబాద్ మీద వచ్చిన భిలాయి శిష్టకరణం అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ లుంబూరు శ్రీనివాస ఐక్యవేదిక సభ్యులను కలిసారు.

## అంతర్జాలంలో ఐక్యవేదిక

**వెబ్ సైట్**
https://skiv.online
https://sistakaranam.org

**వివాహ వేదిక పోర్టల్**
https://skiv.online/VivahaVedika

**ఫేస్ బుక్ పేజీ**
https://www.facebook.com/sistakaranam.community

**ఇన్ స్టాగ్రామ్ ప్రొఫైల్**
https://www.instagram.com/sistakaranamikyavedika/

**యూట్యూబ్ ఛానల్**
https://www.youtube.com/channel/UC7k8ebZmWxbBxj3m69x4OVQ

## లేఖ పిలుస్తోంది

మన శిష్టకరణ సభ్యులందరి మధ్య అనుసంధానాన్ని పునర్నిర్మించడం, మన సమిష్టిభావనను పెంపొందించడమే ఈ వార్తాలేఖ వెనక ఉన్న ముఖ్యోద్దేశం. మీ అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి, విజయాలను పంచు కోవటానికి మరి వార్తలను పంచు కోవడానికి ఈ లేఖ వేదికగా పనిచేస్తుంది.

ఈ లేఖ PDF ఫార్మెట్ లో వస్తుంది. మీ తరుపున మీకు తెలిసిన మన కమ్యూనిటీ సభ్యులతో అది పంచుకోవాలని మా అభ్యర్ధన.

మీలో ప్రతి ఒక్కరూ కూడా లేఖకు సహకారం అందించడాన్ని స్వాగతిస్తున్నాం. మీరు ఏదైనా పంచుకోవాలని అనుకున్నా, లేదా ప్రతి సంచికకు కంట్రిబ్యూషన్ చేయాలని కోరుకున్నా, మమ్మల్ని సంప్రదించండి.